మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 218 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 8-11-2026 పేజీలు 15 వేల 5/-

సంక్రాంతి తర్వాత ప్రజాబలం

గ్రామాల్లో పర్యటిస్తా... అన్ని జిల్లాలు తిరుగుతా

ప్రజల్లోకి వెళ్లి సమస్యలు నేరుగా తెలుసుకుంటా

ఎల్‌నినో కరువును కలిసికట్టుగా ఎదుర్కొందాం

యాసంగిలో రైతులు ఆరుతడి పంటలే వేయాలి

కాళేశ్వరం నుంచి చుక్కనీరు ఇవ్వలేని దుస్థితి

కేసీఆర్ కుటుంబం కమీషన్ల కక్కుర్తే కారణం

రూ.10 వేల కోట్లతో కొడంగల్‌లో పనులు

గడ్డం పెంచుకుంటే కేటీఆర్ రేవంత్ కాలేడు

తండ్రి అయినా కొడుకును మందలించాల్సింది

కాళేశ్వరంలో దొరికిపోయి మోదీకి మోకరిల్లారు

లగచర్ల రైతు మేళాలో రేవంత్‌రెడ్డి ప్రసంగం



కొడంగల్, నవంబరు 7 : మీడియా టుడే

సంక్రాంతి పండగ తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం ప్రజాబలం అని కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా జిల్లాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటామని చెప్పారు. కరువు పరిస్థితులు ఏర్పడితే ప్రతి ఎమ్మెల్యే, మంత్రి, ప్రజాప్రతినిధి ప్రజల మధ్య ఉండాలన్నారు. ముఖ్యమంత్రిగా తాను కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం లగచర్ల-హకీంపేట హబ్‌లో మూడు రోజుల పాటు కొనసాగనున్న మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అందరం కలిసికట్టుగా ఎల్‌నినోను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లు తాగునీటి అవసరాలకే సరి పోతాయని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత మండిపోతాయని, నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. రైతులు ఆరుతడి పంటలు వేయాలని, వేరే పంటలు వేస్తే పెట్టుబడులు కూడా చేతికందే పరిస్థితి లేదని చెప్పారు. అధిక దిగుబడినిచ్చే పంటలను ఎంచుకుని ఆధునిక సాగు పద్ధతులు పాటించాలన్నారు. తాండూరు కందిపప్పుకు ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చిందని, తాండూరు, కొడంగల్, పరిగి ప్రాంతాల జొన్నలు, సజ్జలు, కందులు, జొన్న రొట్టెలకు ప్రత్యేకత ఉందని, రైతులు అనుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. ఎల్‌నినోపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొంటే ఒక్క తెలంగాణలోనే వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "బావబామ్మర్దులు ఊర్ల మీద పడి అబద్ధాలు, అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. వారి మాటలు నమ్మితే మట్టిపోసి అంబలి కాచుకున్నట్లే" అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాలనలో కమీషన్లకు కక్కుర్తి పడడం వల్లే కరువు సమయంలో కాళేశ్వరం నుంచి చుక్కనీరు ఇవ్వలేని దుర్భర పరిస్థితి ఏర్పడిందని సీఎం ఆరోపించారు. కేంద్రం జాతీయ ప్రాజెక్టు హోదా ఇస్తామన్నా లెక్కచేయకుండా కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్లను పక్కనబెట్టి, పేరు, ప్రాంతం, అంచనాలు మార్చి కాళేశ్వరం కట్టారన్నారు. "కాళేశ్వరం కట్టింది వాళ్లే.. కూలింది వాళ్ల హయాంలోనే" అన్నారు. మేడిగడ్డ వద్ద ఒక్క ఎకరా ఆయకట్టు కూడా లేదని, అన్నారం, సుందిళ్ల వద్దా లేదని, మరి ఈ బ్యారేజీలు గాడిదలు కాయడానికి కట్టారా అని ప్రశ్నించారు. మూడు బ్యారేజీల్లో గేట్లు దించి, మూడు పంప్‌హౌస్‌లు ఏకకాలంలో పనిచేస్తేనే శ్రీపాద ఎల్లంపల్లి నిండుతుందని, మేడిగడ్డలో 16 టీఎంసీలు ఉంటేనే కన్నెపల్లి నుంచి ఎత్తిపోయగలమని వివరించారు. మేడిగడ్డ వద్ద ఎత్తిపోయక పోవడం వల్లే నీళ్లు ఏపీకి పోతున్నాయన్న బీఆర్ఎస్ ఆరోపణలు అబద్ధమని, ఆ పార్టీ నేతలకు కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. ఆనాడు 'కాళేశ్వర్‌రావు'గా పొగిడించుకున్న హరీశ్‌రావు ఇప్పుడు మేడిగడ్డ పేరెత్తితే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన తుపాకులగూడెం-దేవాదుల, జలయజ్ఞంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మొదలుపెట్టిన రాజీవ్‌సాగర్ (ఇప్పటి సీతారామ) ప్రాజెక్టులే ఇప్పుడు లక్షల ఎకరాలకు నీరిస్తూ ఖమ్మం జిల్లా రైతులను ఆదుకుంటున్నాయని చెప్పారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణకు ఆదేశిస్తే, సీబీఐ విచారణ జాప్యం కోసం ఢిల్లీలో మోదీ ముందు మోకరిల్లింది మీరు కాదా అని బీఆర్ఎ?సను నిలదీశారు. పదేళ్లలో రాష్ట్ర బడ్జెట్ రూ. 20 లక్షల కోట్లకు పైగా ఉన్నా పాలమూరులో ఒక్క సాగునీటి ప్రాజెక్టూ పూర్తి చేయలేదని, ఎస్ఎల్‌బీసీ, డిండి, అచ్చంపేట ఎత్తిపోతలు పూర్తిచేసి ఉంటే నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని అన్నారు.

అతివేగం మిగిల్చిన విషాదం!

టిప్పర్‌ను ఓవర్‌టేక్ చేసే యత్నం..

అదుపు తప్పి దాన్నే ఢీకొన్న బైక్

ముగ్గురు యువకుల దుర్మరణం

మంచిర్యాల జిల్లా గుడిపేటలో ఘటన



హాజీపూర్, నవంబరు 7 : మీడియా టుడే

అతి వేగం మూడు నిరుపేద కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. మంచిర్యాల నుంచి లక్షెట్టిపేట వైపు ముగ్గురు యువకులు బైక్‌పై వెళ్తున్నారు. గుడిపేట ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ముందు వెళ్తున్న టిప్పర్‌ను ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో ఎదురుగా ఆర్టీసీ బస్సు రావడంతో, దాన్ని తప్పించబోయి అదుపు తప్పి టిప్పర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో మంచిర్యాల పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన సోహెల్ (21), జాఫర్‌నగర్‌కు చెందిన అఫ్రోజ్ (24) అక్కడికక్కడే మృతి చెందారు. నస్పూర్ పట్టణంలోని సీసీసీ కృష్ణ కాలనీకి చెందిన వేముల సిద్ధార్థ్ (21) తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అతడిని మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే, పరిస్థితి విషమించడంతో సిద్ధార్థ్ కూడా కన్నుమూశాడు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. సోహెల్ సోదరుడు బబ్లూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వరి ధాన్యం నిల్వకు ఆధునిక సైలోలు

తేమను నియంత్రించి, శుభ్రపరిచి నిల్వ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం



హైదరాబాద్, నవంబరు 7 : మీడియా టుడే

వరి ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో ఆరబెట్టి, నాణ్యతను కాపాడుతూ ఎక్కువ కాలం భద్రపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోలను ఏర్పాటుకు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. పంట కోత తర్వాత నిల్వ నష్టాలను తగ్గించడం, మార్కెట్‌లో మంచి ధర వచ్చేవరకు రైతులు ఆ ధాన్యాన్ని భద్రపరచుకునే వీలు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. సైలోల నిర్మాణం, నిర్వహణ, నిధుల సమీకరణపై శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షించారు.

బీఆర్ఎస్ పార్టీ నిరర్థక ఆస్తి

తొమ్మిది సర్వేలు చేసినా డిండికి నీళ్లు ఎక్కడి నుంచి తీసుకోవాలో చెప్పలేదు

ఏదుల నుంచి డిండికి నీళ్లు తెస్తామన్న సీఎం..

జిల్లాల మధ్య నీటి వివాదాలు సృష్టిస్తున్నారు: కల్వకుంట్ల కవిత

డిండి, నవంబరు 7: మీడియా టుడే

ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నిరర్థక ఆస్తి(నాన్ పర్‌ఫార్మింగ్ అసెట్)గా మిగిలిపోయిందని తెలంగాణ రక్షణ సమితి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తొమ్మిది సర్వేలు చేసిన బీఆర్ఎస్.. డిండి ఎత్తిపోతలకు ఎక్కడి నుంచి నీళ్లు తీసుకోవాలో చెప్పలేకపోయిందని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఏదుల నుంచి డిండికి నీళ్లు తెస్తామని చెప్పి.. జిల్లాల మధ్య నీటి వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. నల్లగొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టును శనివారం సందర్శించిన కవిత.. ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. డిండి ఎత్తిపోతలకు ఏదుల నుంచి నీరు తేవడం అంత సులువుకాదని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఎల్లూరు పంపుహౌస్ కోసం చేపట్టిన బ్లాస్టింగ్‌తో కల్వకుర్తి పంపుహౌస్‌లో ఒక పంపు దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టలేదని తెలిపారు. ప్రస్తుతం 0.6 టీఎంసీల కోసం మరో సోర్సు కోసం పంపుహౌస్ తవ్వితే కల్వకుర్తి, పాలమూరు పంపుహౌస్‌లకు ప్రమాదం తప్పదని హెచ్చరించారు. ఇన్ని అడ్డంకుల మధ్య ఏదుల నుంచి డిండికి లింకు చేస్తామనడం, రెండు జిల్లాల ప్రజల మధ్య నీటి వివాదాలు సృష్టించడమేనని అన్నారు. కాళేశ్వరం అదనపు టీఎంసీ నీటితో బస్వాపూర్ మీదుగా డిండి ఎత్తిపోతలకు నీళ్లు ఇవ్వడమే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. లేదంటే బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి శివన్నగూడెం, కిష్టరాయన్‌పల్లి మీదుగా డిండికి నీటిని తరలించవచ్చని ప్రతిపాదించారు. మూడో ప్రతిపాదనగా మల్లన్న సాగర్ నుంచి కొండపోచంపల్లికి అక్కడి నుంచి శామీర్‌పేట చెరువు, శివన్నగూడెంల నుంచి డిండి రిజర్వాయర్‌ను నింపవచ్చని సూచించారు. కృష్ణా జలాలను కాపాడుకునేందుకు గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయత్నించలేదని ఆరోపించారు. కాగా, ఎల్‌నినో నేపథ్యంలో ప్రతి ఎకరాకు రూ.25వేలు పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎ?సకు ప్రజలు బుద్ధి చెప్పాలని కవిత పిలుపునిచ్చారు.

రెండుచోట్ల 170 కిలోల గంజాయి స్వాధీనం

సూర్యాపేటలో కారులో 110 కిలోలు లభ్యం

ఘట్‌కేసర్ వద్ద మరో కారులో 60 కిలోలు సీజ్

సూర్యాపేట, నవంబరు 7 : మీడియా టుడే

రాష్ట్రంలో రెండుచోట్ల ఒడిసా నుంచి స్మగ్లింగ్ చేస్తున్న గంజాయి పట్టుబడింది. సూర్యాపేటలో శనివారం మరమ్మతుకు గురై రోడ్డు పక్కన నిలిపి ఉన్న కారులో 110 కిలోల గంజాయి లభ్యమైంది. ఒడిసా నుంచి గుర్తు తెలియని వ్యక్తులు గంజాయిని కొని ఇన్నోవాలో హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. సూర్యాపేట వచ్చేసరికి వాహనం ఆగిపోయింది. రోడ్డు పక్కన నిలిపి మరమ్మతు చేయించేందుకు ప్రయత్నాలు చేస్తుండగా స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల తనిఖీలో 110 కిలోల గంజాయి లభించింది. పోలీసులు వచ్చేలోగా నిందితులు పారిపోయారు. మరో ఘటనలో కారులో ఒడిసా నుంచి ముంబైకి గంజాయి తరలిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు స్మగ్లర్లు మహమ్మద్ అమీర్, మహమ్మద్ ఇమ్రానుద్దీన్‌లను ఎస్‌వోటీ, పోచారం ఐటీ కారిడార్ పోలీసులు ఘట్‌కేసర్ వద్ద పట్టుకున్నారు. కారులో వెనక సీట్ల కింద చిన్న ప్యాకెట్లలో అమర్చిన 60 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలో కిలో రూ.7 వేలకు చొప్పున 60 కిలోలు గంజాయి కొని హైదరాబాద్ మీదుగా ముంబైకి సరఫరా చేస్తున్నారు.

భగవద్గీతే దారిచూపింది

రాజకీయాల్లోకి రావటంపై నాతో నేనే యుద్ధం చేశా.. ఫలితాన్ని ఆశించకుండా పనిచేయాలన్న గీతాబోధతో ముందడుగు వేశా

దేశంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించటం పొరపాటే.. కానీ తప్పలేదు

సంజయ్‌గాంధీ ఒత్తిడితోనే ఆ నిర్ణయం : సోనియాగాంధీ



న్యూఢిల్లీ, నవంబరు 7: మీడియా టుడే

తాను రాజకీయాల్లోకి రావాలా.. వద్దా? అన్న సందిగ్ధంలో ఉన్నప్పుడు.. భగవద్గీతే తనకు దారి చూపిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తెలిపారు. రాజకీయాల్లోకి రావటంపై తనలోతాను పెద్ద యుద్ధమే చేశానని చెప్పారు. తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' గ్రంథం ఈ నెల 10వ తేదీన విడుదల కానున్న నేపథ్యంలో ఆమె ద గార్డియన్, ద హిందూ వార్తా సంస్థలకు శనివారం ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు ఇచ్చారు. తాను ఇందిరాగాంధీ కుటుంబంలో భాగమవటం, ఇందిర, రాజీవ్‌గాంధీల హత్యలు, దేశంలో అత్యవసర పరిస్థితితోపాటు గత 12ఏళ్ల ఎన్డీయే పాలనపై ఆమె తన జ్ఞాపకాలు, అనుభవాలు, అభిప్రాయాలను వెల్లడించారు. ద హిందూ గ్రూప్ డైరెక్టర్, సీనియర్ జర్నలిస్టు ఎన్ రామ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను రాజకీయాల్లోకి వచ్చిన పరిస్థితులను వివరించారు. 'నాకు రాజకీయాలంటే మొదటి నుంచీ ఇష్టంలేదు. ఇందిరాగాంధీ హత్య తర్వాత పార్టీ నేతలంతా తనను ప్రధాని పదవి చేపట్టాలని కోరుతున్నట్లు రాజీవ్ నాతో చెప్పారు. అప్పుడు నాకు చాలా భయమేసింది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ పదవి చేపట్టవద్దని వాదించాను. కానీ, ఆయన వినలేదు. నేను రాజకీయాల్లోకి వెళ్లకపోయినా తనను బతకనివ్వరని చెప్పారు. ఆ తర్వాత రాజీవ్ హత్యతో నేను తీవ్ర దుఃఖంలో మునిగిపోయాను. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీలో చీలికలు ఏర్పడి పరిస్థితి రోజురోజుకు దిగజారుతూ పోయింది. అప్పుడు పార్టీ నేతలు, కార్యకర్తలు చాలామంది నన్ను రాజకీయాల్లోకి రావాలని ఒత్తిడి తేవటం మొదలుపెట్టారు. దీంతో నేను తీవ్ర అంతర్మథనలో మునిగిపోయాను. రాజకీయాల్లోకి రావాలా వద్దా? అనే అంశంపై నాలో నేను పెద్ద యుద్ధమే చేశాను. నానమ్మ, నాన్న హత్యలతో భయంతో ఉన్న నా పిల్లలు రాహుల్, ప్రియాంకలు నన్ను రాజకీయాల్లోకి వెళ్లవద్దని గట్టిగా వాదించారు. ఆ సమయంలో నేను భగవద్గీతను ఆశ్రయించాను. ఫలితాలను ఆశించకుండా.. నీ కర్మను నీవు ఆచరించు అన్న గీతా బోధనతో నా సందేహాలు, ప్రశ్నలకు సమాధానం దొరికింది. దాంతో నేను బాధ్యతల వైపు ముందడుగు వేశాను. 1997-98 మధ్య ప్రొఫెసర్ వాచస్పతి ఉపాధ్యాయ నాకు గీతాసారాన్ని బోధించారు' అని సోనియాగాంధీ వివరించారు.

ఇరాన్‌పై వైట్‌హౌస్‌లో 'యుద్ధం'

ట్రంప్ అడ్వైజర్లు, మంత్రుల మధ్య విభేదాలు?

యుద్ధం చేద్దామంటున్న రక్షణ మంత్రి హెగ్సెత్

శాంతి చర్చలకే ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మొగ్గు

మరిన్ని ఆంక్షల కోసం ఆర్థికమంత్రి బెస్సెంట్ పట్టు

వాషింగ్టన్, నవంబరు 7: మీడియా టుడే

మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి, అధ్యక్షుడు ట్రంప్‌కు పరాభవం ఎదురవడం, అందుకు ఇరాన్‌పై యుద్ధం కూడా కారణమన్న అంచనాలతో.. వైట్‌హౌస్‌లో పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఇరాన్‌పై యుద్ధం కొనసాగించాలా? ముగించాలా? కొనసాగిస్తే ఏం చేయాలి? నిలిపివేయాలనుకుంటే ఎలా చేద్దాం? అన్న అంశాలపై ట్రంప్ సన్నిహితులు, సలహాదారుల్లోనే తీవ్రస్థాయిలో విభేదాలు నెలకొన్నాయి. పశ్చిమాసియాలోని అమెరికా మిత్రదేశాల నుంచి వివిధ రకాల సూచనలు, ఒత్తిళ్లు వస్తున్నాయి. దీనితో ఇరాన్ అంశంపై వైట్‌హౌజ్‌లో యుద్ధం కొనసాగుతున్న తరహా పరిస్థితి ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలోని కీలక అధికార వర్గాలు ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక ఈ అంశంపై కథనం ప్రచురించింది. అందులోని వివరాల మేరకు.. ఇరాన్‌పై యుద్ధం విషయంలో తొలి నుంచీ విముఖంగా ఉన్న ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. ఇప్పుడు కూడా వీలైనంత త్వరగా యుద్ధాన్ని ముగించి, చర్చలతో పరిష్కార మార్గం అన్వేషించాలని ట్రంప్‌పై ఒత్తిడి చేస్తున్నారు. నిజానికి మధ్యంతర ఎన్నికల ఫలితాలు వెలువడగానే.. యుద్ధం కొనసాగించడం వల్ల ఏమైనా ప్రయోజనం ఉందా? అని సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నించడం గమనార్హం. ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ కూడా దౌత్యపరమైన పరిష్కారానికే మొగ్గుచూపుతున్నారు. మరోవైపు రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, పశ్చిమాసియాలో అమెరికా బలగాలను పర్యవేక్షించే యూఎస్ సెంట్రల్ కమాండ్ చీఫ్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ మాత్రం.. వెంటనే ఇరాన్‌పై భారీస్థాయిలో దాడులు ప్రారంభించాలని భావిస్తున్నారు. మరోవైపు, అమెరికా విదేశాంగమంత్రి రూబియో, ఆర్థిక మంత్రి బెసెంట్ మాత్రం.. ఇరాన్‌పై మరింత తీవ్రస్థాయిలో ఆంక్షలు విధించాలంటున్నారు. కాగా, ఇరాన్ అణుకార్యక్రమానికి సంబంధించి ఏ సమాచారం ఇచ్చినా వారికి రూ.188 కోట్లు (20 మిలియన్ డాలర్లు) నజరానాగా ఇస్తామని అమెరికా ప్రకటించింది.



కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ప్రాజెక్టులను కాపాడాలి - సీఎం రేవంత్ రెడ్డి




బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 07:
కేంద్ర ప్రభుత్వ సంస్థలు, డ్యామ్ సేఫ్టీ నిపుణుల సూచనల ప్రకారమే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.దెబ్బతిన్న మూడు బ్యారేజీలను సురక్షితంగా తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చే ందుకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రులు, నీటిపారుదల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ప్రాజెక్టును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.మేడిగడ్డ వద్ద నీళ్లున్నప్పటికీ వాటిని లిఫ్ట్ చేయడం లేదనే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని మంత్రులకు సూచించారు. అక్కడ కనిపిస్తున్న నీటిని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సాంకేతికంగా లిఫ్ట్ చేయడం సాధ్యం కాదని నీటిపారుదల శాఖ ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.మేడిగడ్డ నుంచి లిఫ్ట్ చేసిన నీళ్లు ఎల్లంపల్లికి చేరాలంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను మూసివేయాల్సి ఉంటుందని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అయితే, నిర్మాణ లోపాలున్న అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను తెరిచే ఉంచాలని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు.దిగువ గోదావరి నీరు వృథాగా పోకుండా దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా నీటిని లిఫ్ట్ చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. దీంతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టుకు సాగునీరు, తాగునీటిని అందించామన్నారు.గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ద్వారా ఏడాదికి సగటున 9.57 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే.. ఈ మూడేండ్లలో సగటున 18.13 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసినట్లు చెప్పారు. గతంతో పోలిస్తే 89 శాతం అధికంగా గోదావరి జలాలను వాడుకున్నట్లు వివరించారు. అక్టోబర్? నాటికి దేవాదుల ద్వారా 16.71 టీఎంసీలు, సీతారామ ద్వారా 8.10 టీఎంసీలు లిఫ్ట్ చేసి 24.81 టీఎంసీల గోదావరి జలాలను సద్వినియోగం చేసుకున్నామని వివరించారు.ఈ సమావేశంలో మూడు బ్యారేజీల పునరుద్ధరణకు రూపొందించిన ప్రణాళికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ విస్తీర్ణం పెరిగిందని, వరి దిగుబడిలో దేశంలోనే రికార్డు సాధించామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగానే మేడిగడ్డ కుంగిపో యిందని, బ్యారేజీలు కుంగిపోవడానికి దారితీసిన కారణాలను వివరించారు. తుమ్మిడిట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే కరువు పరిస్థితుల్లోనూ ఇబ్బందులు ఉండేవి కావని, ప్రాణహిత నీటిని తక్కువ ఖర్చుతో ఎల్లంపల్లికి తీసుకువచ్చే అవకాశం ఉండేదని అన్నారు.మూడు బ్యారేజీల పునరుద్ధరణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సూచించారు. బ్యారేజీల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చీణూా మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్న తర్వాత మూడు బ్యారేజీల పరిస్థితిపై ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేయించినట్లు అధికారులు వివరించారు. జాతీయ స్థాయి నిపుణులు, కేంద్ర ప్రభుత్వ సాంకేతిక సంస్థల సహకారంతో అవసరమైన పరిశోధనలు పూర్తి చేసినట్లు తెలిపారు. పునరుద్ధరణకు సంబంధించిన ప్రాథమిక ప్రణాళికలకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని వివరించారు.మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులకు దాదాపు రూ.4,193 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. నిర్మాణ లోపాలకు సంబంధించిన మరమ్మతుల వ్యయాన్ని నిర్మాణ సంస్థలే భరించేలా, అదనపు పనుల వ్యయాన్ని ప్రభుత్వం భరించేలా ప్రతిపాదించినట్లు వివరించారు. పనుల్లో జాప్యం జరగకుండా అన్ని ప్రక్రియలను సమాంతరంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ పనులకు సంబంధించిన తుది అనుమ తులను ఈ నెలాఖరులోగా పొందేందుకు ప్రయత్నిం చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఏడాది చివరిలోగా పనులు ప్రారంభించాలన్నారు. బ్యారేజీల నీటి వినియోగ సామర్థ్యాన్ని పునరుద్ధరించే పనులతో పాటు రక్షణ పనులను రెండు దశలుగా విభజించుకోవాలని చెప్పారు.బ్యారేజీల భద్రతకు సంబంధించిన ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, నిర్మాణ సంస్థల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, టన్నెల్స్ అండ్ సేఫ్టీ కార్యదర్శి కల్నల్ పరీక్షిత్ మెహ్రో, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

'దీపావళి కానుక' పేరుతో సైబర్ కేటుగాళ్ల వల.. ప్రజలారా అప్రమత్తం!

హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సజ్జనార్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 07:
'పేటీఎం దీపావళి కానుకగా అందరికీ రూ.1,000 నగదు ఇస్తోంది.. వెంటనే క్లెయిమ్ చేసుకోండి' అంటూ సోషల్ మీడియాలో, ముఖ్యంగా వాట్సాప్‌లో వైరల్ అవుతున్న సందేశం పచ్చి మోసం. 'నేను ఫేక్ అనుకున్నా.. కానీ నిజంగానే రూ.1,000 వచ్చాయి.. మీరు ట్రై చేయండి' అంటూ నమ్మించే రీతిలో కేటుగాళ్లు పన్నిన ఉచ్చు ఇది. పండుగ పూట ప్రజల అమాయకత్వాన్ని, ఆశను ఆసరాగా చేసుకుని సైబర్ ముఠాలు కాటేసేందుకు సిద్ధమయ్యాయి.ఇలాంటి సందేశాలతో పాటు వచ్చే అనుమానాస్పద లింకులను ఖఎఖఱఅ.ఎబఓఓ వంటి నకిలీ వెబ్‌సైట్లు పొరపాటున కూడా క్లిక్ చేయవద్దు. ఈ లింకుల ద్వారా మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు దొంగిలించడమే కాకుండా.. మీ ప్రమేయం లేకుండానే బ్యాంకు ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉంది. జీఏ ప్రముఖ సంస్థ కూడా అపరిచిత లింకుల ద్వారా ఉచితంగా నగదు పంపిణీ చేయదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.(1): గుర్తుతెలియని, అనుమానాస్పద వెబ్‌సైట్ లింకులపై క్లిక్ చేయకండి. (2): నకిలీ ఆఫర్లను నిజమని నమ్మి ఇతర వాట్సాప్ గ్రూపులకు, బంధుమిత్రులకు ఫార్వర్డ్ చేసి ఇతరులనూ ముప్పులోకి నెట్టకండి.(3): ఎలాంటి




సందర్భంలోనూ బ్యాంకింగ్ వివరాలు, యూపీఐ పిన్, ఓటీపీలను ఎవరితోనూ పంచు కోవద్దు.(4): ఒకవేళ మోసపోతే వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కు ఫోన్ చేయండి లేదాcy bercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయండి.

ఏఎస్‌డీడీ జాబితాలోని ఓటర్లకు మరొక అవకాశం

నవంబర్ 21లోగా గణన పత్రాలు సమర్పించాలి

వెల్లడించిన అడిషనల్ కలెక్టర్ విక్టర్



మీడియా టుడే నవంబర్ 07:కామారెడ్డి (కలెక్టరేట్),
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏఎస్‌డీడీ (ూాణణ) జాబితాలోని ఓటర్లు తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు మరొక అవకాశం కల్పించినట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసిన సమయంలో గైర్హాజరైనవారు, ఇళ్లు మారినవారు, మరణించినవారు, ఒకటికి మించి చోట్ల పేర్లు నమోదైనవారు మరియు డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించిన వారి పేర్లను ప్రస్తుత ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చలేదని ఆయన స్పష్టం చేశారు.సంబంధిత ఓటర్లు వెంటనే ముసాయిదా జాబితాలో తమ పేర్లను పరిశీలించుకోవాలని సూచించారు. తుది ఓటర్ల జాబితాలో పేర్లు పొందేందుకు అర్హులైన ఓటర్లు తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు (ూీూా), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ూఱుఆా) లేదా ఎన్నికల నమోదు అధికారులను (ఱుఆా) సంప్రదించి, అవసరమైన గణన పత్రాలను అందజేయాలని కోరారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేలా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, 2026 నవంబర్ 21వ తేదీలోగా సదరు పత్రాలను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు సమర్పించాలని అడిషనల్ కలెక్టర్ విక్టర్ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు ఎంపిక"



కోదాడ నవంబర్ 07 (మీడియా టుడే)-:
తెలంగాణ సాంస్కృతిక కళలకు జీవం పోసి, రంగస్థల కళలను ప్రదర్శించిన విద్యార్థులు అభినందనీయులని, పల్లె జీవన విధానాన్ని కళ్ళకు కట్టినట్టు నృత్యం ద్వారా ప్రదర్శన చేయడం అద్భుత కళ అని కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి అన్నారు. యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సూర్యాపేట జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో కోదాడలోని కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ విద్యార్థులు నృత్య పోటీలలో ప్రధమ బహుమతి గెలుచుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు వినీత, అమూల్య, లావణ్య, లక్ష్మీ ప్రసన్న, సింధు లను సందర్భంగా కళాశాలలో అభినందించారు. కళాశాల మరో విద్యార్థిని కవిత్వ రచన పోటీలలో ఆర్.యోగేశ్వరి తృతీయ బహుమతిని గెలుచుకోవడం అభినందనీయమని అన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొనేందుకు ఎంపిక కావడం సంతోషమని, ఇదే ఉత్సాహంతో రాష్ట్రస్థాయిలో గెలుచుకొని జిల్లాకు పేరు తీసుకుని రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టీం లీడర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లను అభినందించారు. అభినందించిన వారిలో అధ్యాపకులు ఆర్. పిచ్చి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కె .శాంతయ్యలతో పాటుగా కళాశాల సిబ్బంది అభినందించారు. విద్యార్థులకు అన్ని రకాలుగా సహకరించిన ఎస్టీ బాలికల వసతి గృహ వార్డెన్ పద్మకు కృతజ్ఞతలు తెలిపారు.


వాణినికేతన్ హైస్కూల్లో ఘనంగా దీపావళి వేడుకలు



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 07
మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్లో ముందస్తు దీపావళి వేడు కలు ఘనంగా జరి గాయి. పాఠశాల ఆవరణలో శనివారం రంగురంగుల ముగ్గులు, దీపకాం తులతో శోభాయ మానంగా మారింది. విద్యార్థులు దీపాలు వెలిగించి ఒకరినొకరు అభినందించు కున్నారుఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, దీపావళి అనేది కేవలం పండుగ మాత్రమే కాదని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని అన్నారు. విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. టపాసులు కాల్చేటప్పుడు విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శబ్ద కాలుష్యం లేని పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి,ఉపాధ్యాయులు సుమంగళి, శోభ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కల్యాణి, రేణుక, స్వాతి, శాంత, పద్మ, రేణుక, సునీత, ఉషా, శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, రాజు తిరుపతి లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలి - జీఎం దుర్గం రామచందర్

మణుగూరు,నవంబర్07(మీడియా టుడే):



దీపావళి పండుగను పురస్కరించుకుని సింగరేణి మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కాంట్రాక్ట్ కార్మికులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, మణుగూరు ప్రాంత ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.దీపావళి పండుగ చెడుపై మంచి, చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త ఆశలు, ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి, సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.సింగరేణి సంస్థ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోందని, సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు, కార్మికుల అంకితభావం, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. సంస్థ ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల ఆరోగ్యం, విద్య, గృహవసతి, ఆర్థిక స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.మణుగూరు ఏరియా మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని జీఎం ఆకాంక్షించారు.

పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు నగదు అందజేసిన సర్పంచ్

గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్



. మర్కుక్ నవంబర్ 7మీడియా టుడే
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామాం కుంట గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ పాలకవర్గం సభ్యులతో కలిసి నూతన వస్త్రాలు నగదును అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు అభినందనీయమని, పండుగ వేళ కార్మికులకు కొత్త దుస్తులు నగదు అందజేయడం ద్వారా వారిలో ఆనందాన్ని నింపడంతోపాటు వారి సేవలకు గుర్తింపు ఇవ్వడం సంతోషకరమని వారిని గౌరవించుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవి విజయ రమేష్, వార్డు సభ్యులు బక్కల సంజీవ, గ్రామ శాఖ అధ్యక్షులు బైరగొనివిగౌడ్,గ్రామపంచాయతీ సెక్రెటరీ నవ్య నాయకులు పత్తి శంకర్ యాదవ్ పత్తి భాను యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు 'న్యాక్' ఉచిత నైపుణ్య శిక్షణ

- పూర్తికాగానే ఉపాధి అవకాశాలు




కుల్కచర్ల(మీడియా టుడే) నవంబర్ 07:
వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గ పరిధిలోని కుల్కచర్ల శ్రీ రామలింగేశ్వర జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఛీూజ) ఆధ్వర్యంలో, ప్రభుత్వ రంగ సంస్థల భాగస్వామ్యంతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత సాంకేతిక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ అన్వర్ బీస్ మహమూద్ వెల్లడించారు.స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యాలు ఉన్న యువతకే మార్కెట్‌లో అత్యధిక అవకాశాలు ఉన్నాయని, గ్రామీణ నిరుద్యోగులు ఈ శిక్షణ ద్వారా సొంత కాళ్లపై నిలబడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.శిక్షణ అర్హతలు ఉ వయోపరిమితివిద్యార్హత: కనీసం పదవ తరగతి (1ొష్ఠ) ఉత్తీర్ణులైన వారి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.వయస్సు: 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల స్త్రీ, పురుషులిద్దరూ ఈ శిక్షణకు అర్హులు.కోర్సు వ్యవధి ఉ ఉచిత సదుపాయాలుశిక్షణ కాలం: 3 నెలలు.సదుపాయాలు: శిక్షణ పొందే అభ్యర్థులందరికీ నాణ్యమైన హాస్టల్ వసతితో పాటు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తారు.స్టడీ మెటీరియల్: శిక్షణకు అవసరమైన పుస్తకాలు, ప్రాక్టికల్ మెటీరియల్, స్టేషనరీని ఉచితంగా అందజేస్తారు.ప్లేస్‌మెంట్స్: కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రముఖ ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలలో మంచి వేతనాలతో కూడిన ప్లేస్‌మెంట్స్ (ఉద్యోగ అవకాశాలు) కల్పించబడతాయి.శిక్షణ అందించే 15 రకాల కోర్సులుక్వాలిటీ టెక్నీషియన్ (Quality Technician) కస్ట్రక్షన్ ఎలక్ట్రీషియన్ (Construction Electrician) డొమెస్టిక్ సర్వీస్ టెక్నీషియన్ (Domestic Service Technician) అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ (Assistant Electrician) డ్రాఫ్ట్స్‌మన్ -- సివిల్ వర్క్స్ (Draughtsman -- Civil Works) ప్లంబర్ జనరల్ (Plumber General)జూనియర్ స్టోర్ కీపర్ (Junior Store Keeper) మల్టీ స్కిల్ టెక్నీషియన్ (Multi Skill Technician)వెల్డర్ (Welder) సోలార్ ూా ఇన్‌స్టాలర్ (Solar PV Installer)వీఱూ టెక్నీషియన్ (MEP Technician)షట్టరింగ్ కార్పెంటర్ (Shuttering Carpenter)ట్రెడిషనల్ పెయింటింగ్ (ుతీaditional Painting)మేకర్ ఆర్టిసన్ (Maker Artisaఅ)మొబైల్ ఫోన్ హార్డ్‌వేర్ రిపేర్ టెక్నీషియన్ (Mobile Phone Hardware Repair Technician)సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు ఉ చిరునామాకోర్సుల్లో చేరదలచిన ఆసక్తి గల అభ్యర్థులు క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు:అసిస్టెంట్ డైరెక్టర్ (హైదరాబాద్): 9177154210హనుమప్ప: 9032504507 శంకర్ ప్రసాద్: 8008937800కేంద్ర చిరునామా: నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఛీూజ), కొత్తగూడ, హైటెక్ సిటీ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. కామేశ్వరి, అసిస్టెంట్ డైరెక్టర్ అన్వర్ బీస్ మహమూద్, ప్రతినిధులు హనుమప్ప, శంకర్ ప్రసాద్, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఈ చక్కటి అవకాశాన్ని అందిపుచ్చుకొని నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు.

అరుదైన 20 పైసల నాణాలతో అద్భుత దీపావళి జ్యోతి

4 దశబ్దాలా నాటి నాణాలతో ఐదు అడుగుల కళాఖండం

రామకోటి రామరాజు వినూత్న సృజన - పాత నాణాల సాక్షిగా.. కొత్త కళావైభవం



గజ్వేల్:నవంబర్ 07(మీడియా టూ డే)
అరుదైన ఆలోచన అద్భుతమైన కళాసృష్టి, 4 దశబ్దాల క్రితం 1985లో చలామణిలో ఉన్న నాటి అరుదైన 20 పైసల నాణాలను సేకరించి ఏకంగా ఐదు అడుగుల భారీ దీపావళి జ్యోతిని రూపొందించి గజ్వేల్‌కు చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు తన ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రస్తుతం ఒక్క పాత నాణెం దొరకడమే కష్టమైన పరిస్థితుల్లో ఇన్ని నాణాలతో కళాఖండాన్ని రూపొందించడం విశేషంగా నిలిచింది. శనివారం నాడు ఈ అద్భుత జ్యోతిని గజ్వేల్‌లోని రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు.రామకోటి రామరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినూత్న ఆలోచనలతో కళారూపాలను రూపొందిస్తున్నామని దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపే పండుగ అని తెలిపారు.నరకాసుర సంహారం, శ్రీరాముడి విజయంతో ముడిపడిన దీపావళి పండుగ ఆధ్యాత్మిక విశిష్టతను చాటుతూ ఈ కళాఖండాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.

ఆపదలో ఉన్న గర్భిణీకి రక్తదానం

మానవత్వం చాటుకున్న రక్తదాత!

- సాగర్ బ్లడ్ బ్యాంక్ చొరవతో సకాలంలో రక్తం అందజేత.

- రక్తదాత కు కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు.



ఆళ్లపల్లి ,నవంబర్06(మీడియా టుడే):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామానికి చెందిన గర్భిణీ ఇంటెనికి అనిత అనారోగ్యంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా, రక్తహీనత కారణంగా రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. దీంతో రక్తం కోసం ఇబ్బంది పడుతున్న కుటుంబ సభ్యులకు గ్రామస్థుల ద్వారా సాగర్ బ్లడ్ బ్యాంక్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు మెంతిని సాగర్‌ను సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించారు.సాగర్ బ్లడ్ బ్యాంక్ రక్తదాత అజ్మీరా మనోహర్ నాయక్‌కు సమాచారం అందించగా, తన వ్యక్తిగత పనులను పక్కనపెట్టి వెంటనే ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. హ్యుందాయ్ స్పేర్ పార్ట్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న మనోహర్ నాయక్ ఇప్పటివరకు ఎనిమిదిసార్లు రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.సకాలంలో రక్తం అందడంతో గర్భిణీ కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాత అజ్మీరా మనోహర్ నాయక్‌తో పాటు సాగర్ బ్లడ్ బ్యాంక్ అధ్యక్షులు మెంతిని సాగర్‌కు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో ఉచితంగా రక్తదాన సేవలు అందిస్తున్న సాగర్ బ్లడ్ బ్యాంక్ సేవలను ప్రజలు గుర్తించాలని కోరారు.ఈ సందర్భంగా మనోహర్ నాయక్ మాట్లాడుతూ.. రక్తదానం చేయడానికి డబ్బు అవసరం లేదని, ఒక ప్రాణాన్ని కాపాడాలనే మంచి మనసు ఉంటే సరిపోతుందని అన్నారు. ప్రతి ఒక్కరి కుటుంబం నుంచి కనీసం ఒకరు రక్తదాతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అడ్డగుట్ట కాలనీ ఉద్యానవన అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు





శేరిలింగంపల్లి, నవంబర్ 07 (మీడియా టుడే ప్రతినిధి)

శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని వెస్టర్న్ హిల్స్ సొసైటీ అడ్డగుట్ట కాలనీలో ఉన్న చిన్న ఉద్యానవనంలో చేపడుతున్న అభివృద్ధి పనులను హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఉద్యానవన, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో పాటు కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉద్యానవనాన్ని కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల ప్రజల నుంచి అందుతున్న వినతులు, తన దృష్టికి వస్తున్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అత్యవసరంగా ఉన్న ప్రాంతాలకు, నిత్యం సమస్యలు ఎదుర్కొంటున్న కాలనీలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. చిన్న సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంతో పాటు సమస్యలు లేని ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన ప్రజా జీవనానికి అవసరమైన రహదారులు, డ్రైనేజీ, పార్కులు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతామని నార్నె శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన మేనేజర్ మానస, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ASDD ఓటర్లకు మరో అవకాశం.. అర్హులైన వారందరూ ఓటరు జాబితాలో చేరాలి

నవంబర్ 21లోగా ప్రక్రియ పూర్తి చేయాలి

- ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్.




సంగారెడ్డిజిల్లా, మీడియా టుడే బ్యూరో,నవంబర్ 7:

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియలో భాగంగా గైర్హాజరు, నివాస మార్పు, మరణం, నకిలీ ఓటరు (ఏ ఎస్ డీ డీ) కేటగిరీల కింద గుర్తించబడటం వల్ల ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు చోటు చేసుకోని అర్హులైన ఓటర్లకు తమ పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చుకునేందుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు . శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో ఆయన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. మెదక్ జిల్లా కలెక్టర్, సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ మెదక్ కలెక్టరేట్ నుంచి సమావేశానికి హాజరయ్యారు. సంగారెడ్డి జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ .. ఎన్యుమరే షన్ ఫారాలు అందక గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, డూప్లికేట్ (ఏఎస్ డి డి) ' కేటగిరీ కింద నమోదై, ముసాయిదా జాబితా లో పేర్లు లేని ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను స్వీకరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు . జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ద్వారా అటువంటి ఓటర్లను సంప్రదించి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని , వీలైనచోట భౌతికంగా అందించడంతో పాటు వాట్సాప్, ఈ-మెయిల్ ,ఎస్ ఏం ఎస్ లు ,తదితర మార్గాల ద్వారా ఫారాలను పంపిణీ చేయాలని తెలిపారు . ఓటర్లు తమ పాత ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్) నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా ఈసీఐనెట్ యాప్ ద్వారా కూడా ఫారాలను పొందవచ్చునన్నారు . ూఅఅవఱబతీవ-ూ ద్వారా-ూూణణ జాబితాలో ఉన్న అర్హులైన ఓటర్లు తమ వివరాలను పూర్తిచేసి సమర్పించాల్సిన Enumeration Form అని తెలిపారు. Annexure-B ద్వారా గతంలో ఱఅబఎవతీఖ్ఱశీఅ ఖీశీతీఎ సమర్పించలేకపోయినప్పటికీ, ప్రస్తుతం అదే చిరునామాలో నివసిస్తున్న ఓటర్లు తమ వివరాలను తెలియజేయాల్సి ఉంటుందని వివరించారు. ూఅఅవఱబతీవ-జ ద్వారా ఇతర ప్రాంతాలకు నివాసం మార్చుకున్న ఓటర్లు తమ ప్రస్తుత నివాస వివరాలను తెలియజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ మూడు అనుబంధ పత్రాల ఉద్దేశం, వాటిని ఎలా పూరించాలి, ఎవరికి సమర్పించాలి అనే అంశాలపై ఓటర్లకు స్పష్టంగా వివరించాలని సీఈఓ సూచించారు. ఇందుకోసం ఈ ఆర్ ఓ లు , ఏ ఈ ఆర్ ఓ లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి, కాలనీల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఓటరు జాబితాలో చోటు కల్పించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గతంలో ఉన్న చిరునామాలోనే నివసిస్తున్న ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు, గతంలో ఫారం సమర్పించలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ ప్రకటన సమర్పించాలి. వీటిని ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లేదా బీఎల్ఓకు నేరుగా, కుటుంబ సభ్యుల ద్వారా లేదా ఈసీఐనెట్‌లో ఈ-సైన్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చునన్నారు . ఈ ప్రక్రియను నవంబర్ 21, 2026లోగా పూర్తిచేయాలని ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ సూచించారు. ఏఎస్‌డీడీ కేటగిరీ కింద గుర్తించిన ఓటర్ల బూత్‌వారీ జాబితాలను పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాల నోటీసు బోర్డులపై మరోసారి ప్రదర్శించాలని . చదవడానికి వీలైన పీడీఎఫ్ రూపంలో ముఖ్య ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు .ఈ సందర్భముగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ... ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా చేపట్టిన వివరాల సేకరణలో జిల్లా లోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 2,98,278 మంది ఓటర్లు-ూూణ (ూఎంఎత్, ూష్ఠఅట్ఎఎ, ణఘుఎ) జాబితాలో ఉన్నట్లు తెలిపారు . జిల్లా లోని నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్‌లో 28,354 మంది, అందోల్‌లో 32,503 మంది, జహీరాబాద్‌లో 50,507 మంది ,సంగారెడ్డిలో 50,012 మంది , పటాన్‌చెరులో 1,36,902 మంది ఉన్నట్లు పేర్కొన్నారు . ఇందులో మృతిచెందిన వారు 40,962 మంది, ఆచూకీ లభించని లేదా అందుబాటులో లేని వారు 54,135 మంది, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు 1,59,376 మంది, ఇతరులు 7,275 మంది, ఇప్పటికే నమోదు చేసుకున్న వారు 36,530 మంది ఉన్నారని వివరించారు .

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

- సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ



భద్రాచలం ,నవంబర్06(మీడియా టుడే):

భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలు, గిరిజన కుటుంబాలు దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఆకాంక్షించారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో డివిజన్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాణాసంచా, టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అందరూ సురక్షితంగా, సంతోషంగా దీపావళి జరుపుకోవాలని ఆయన కోరారు.

కేపీహెచ్‌బీలో ప్రభుత్వ స్థలాల వేలం నిలిపివేయాలి

- ముమ్మారెడ్డి ప్రేమ కుమార్









కూకట్‌పల్లి, నవంబర్ 07 (మీడియా టుడే ప్రతినిధి):

కేపీహెచ్‌బీ కాలనీలో ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ స్థలాల వేలం ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ కమిటీ కన్వీనర్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిష్ మార్కెట్ పక్కన ఉన్న స్థలం, ట్రక్ పార్క్ స్థలంతో పాటు పార్కులు, ఆసుపత్రులు, పాఠశాలలు, పెట్రోల్ బంకుల వంటి ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను వేలం వేయడం సరికాదన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన ప్రభుత్వ భూములను కాపాడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. వేలం ప్రక్రియను రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.ప్రభుత్వం వెంటనే వేలం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో కాలనీవాసులు, కాలనీ సంక్షేమ సంఘాలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జనసేన నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన ర్యాలీలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, బోగాది వెంకటేశ్వర్ రావు, నాగేంద్ర, పండుగ సూర్య, అశోక్ మాదాసు, డి.వెంకట్, శ్రీనివాస్ గోవింద్, అంజి, పవన్, ప్రసన్న ఆంజనేయులు, సుదర్శన్, రాము, ప్రసాద్ నాయుడు, మురళి, ప్రసాద్, శివశంకర్, శేఖర్, గోపి, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

సున్నం చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన బండి రమేష్









కూకట్‌పల్లి, నవంబర్ 07 (మీడియా టుడే ప్రతినిధి):

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని సున్నం చెరువు అభివృద్ధి పనులను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. గాయత్రి నగర్ డివిజన్ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో చెరువు వద్ద జరుగుతున్న





అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో చెరువును కబ్జాదారులు సగానికి పైగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టగా, వాటిని తొలగించి చెరువు పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సున్నం చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి పనులు చేపడుతోందని తెలిపారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, భద్రతా ఏర్పాట్లతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు బండి రమేష్ పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా చెరువును ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆక్రమణలను తొలగించి వాటిని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, ఇకపై హైదరాబాద్‌లోని చెరువులను ఆక్రమించే పరిస్థితి లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా గాయత్రి నగర్ నుంచి 100 ఫీట్ల రోడ్డుకు అనుసంధానంగా కనెక్టివిటీ రోడ్డు ఏర్పాటు చేయాలన్న స్థానికుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి, స్థానిక రహదారిని అభివృద్ధి



చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, డివిజన్ అధ్యక్షులు వాజిద్ పాషా, క్రాంతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల సత్యం, కనకయ్య, నరసింహ, రంగమోహన్, బర్మతలి, ప్రకాష్ ముదిరాజ్, నజీర్, లడ్డు, అడ్వాని అనిల్, రమణ, రవి, పిడికిటి గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.




కార్యకర్తలపై దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు

రాజకీయ కక్షలతో కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేస్తే ఊరుకునేది లేదు

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది.

సూరారంలో కూరాకుల సంతోష్ కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శ.. ధైర్యం, భరోసా.



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, నవంబర్ 7.

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పార్టీల మధ్య రాజకీయ విభేదాలు ఉండటం ప్రజాస్వామ్యంలో సాధారణమని, అయితే ఆ రాజకీయ విభేదాలను వ్యక్తిగత కక్షలుగా మార్చుకుని కార్యకర్తలను, వారి కుటుంబ సభ్యులను బెదిరించడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్పష్టం చేశారు. రాజకీయ ప్రత్యర్థులను రాజకీయంగానే ఎదుర్కోవాలని, బెదిరింపులు, దౌర్జన్యాలతో భయపెట్టాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కార్యకర్తల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని తేల్చిచెప్పారు.సదాశివపేట మండలం సూరారం గ్రామంలో చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కూరాకుల సంతోష్ కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్వయంగా వెళ్లి సంఘీభావం తెలిపారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ తమ ఇంటికి వచ్చి దుర్భాషలాడుతూ, చంపేస్తానని బెదిరించారని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని, పార్టీ నాయకత్వం మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయిలో పనిచేస్తున్న కార్యకర్తలను రాజకీయ కారణాలతో లక్ష్యంగా చేసుకోవడం సరికాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలబడటం పార్టీ బాధ్యత అని స్పష్టం చేశారు. రాజకీయంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును అడ్డుకునే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఒక వ్యక్తిపై రాజకీయ కోపం ఉంటే దానిని అతనితోనే రాజకీయంగా ఎదుర్కోవాలని, అతని కుటుంబ సభ్యులను ఇందులోకి లాగి భయపెట్టడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండాలంటే అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంయమనం పాటించాలని సూచించారు. ప్రజలు తమకు నచ్చిన పార్టీకి మద్దతు ఇవ్వడం, ఆ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం వారి ప్రజాస్వామ్య హక్కు అని గుర్తుచేశారు.గ్రామస్థాయిలో రాజకీయ నాయకులు, కార్యకర్తల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ అవి వ్యక్తిగత విభేదాలకు దారితీయకూడదని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కోసం నాయకులు పనిచేయాల్సి ఉండగా, రాజకీయ ప్రత్యర్థులను బెదిరించడం, వారి కుటుంబాలను ఆందోళనకు గురిచేయడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉంటాయని, అధికారంలో ఉన్నామనే భావనతో ఇతర పార్టీల కార్యకర్తలపై ఒత్తిడి తీసుకురావడం తగదన్నారు. రాజకీయంగా ఎవరినైనా ఎదుర్కోవాలంటే ప్రజల మధ్యకు వెళ్లి తమ పనితీరుతో, విధానాలతో సమాధానం చెప్పుకోవాలే తప్ప బెదిరింపులకు పాల్పడకూడదని హితవు పలికారు.సూరారం గ్రామంలో కూరాకుల సంతోష్ కుమార్ కుటుంబం ఎదుర్కొన్న పరిస్థితులపై ఎమ్మెల్యే ఆరా తీశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆవేదనను తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలతో మనోధైర్యం కోల్పోవద్దని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే భయపడకుండా చట్టపరమైన మార్గాలను ఆశ్రయించాలని సూచించారు. బాధిత కుటుంబానికి పార్టీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యకర్తలు పార్టీకి వెన్నెముక లాంటివారని, వారి కష్టసుఖాల్లో నాయకులు భాగస్వాములుగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని, ఒంటరిగా ఉన్నామనే భావన బాధిత కుటుంబంలో కలగనివ్వబోమని భరోసా ఇచ్చారు.గ్రామాల్లో ఎన్నికల సమయంలో రాజకీయ పోటీ ఉండటం సహజమని, ఎన్నికలు ముగిసిన తర్వాత గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత సంబంధాలు, సామాజిక ఐక్యత దెబ్బతినకుండా చూసుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించకూడదని పేర్కొన్నారు.ప్రజలు ప్రశాంతంగా జీవించే వాతావరణాన్ని కల్పించడం ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకుల బాధ్యత అని అన్నారు. రాజకీయ దురుద్దేశాలతో ఎవరినైనా ఇబ్బందులకు గురిచేస్తే అలాంటి చర్యలను పార్టీ తరపున ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. సూరారం ఘటనలో బాధిత కుటుంబానికి నైతికంగా అండగా నిలిచేందుకు తాను స్వయంగా గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సమయంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయన వెంట ఉన్నారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, వారికి పార్టీ నాయకులు అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, గొల్లగూడెం సర్పంచ్ మునిగే నవీన్, కౌన్సిలర్ కలియముద్దీన్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు నిజామొద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, మాజీ సర్పంచ్ సలావుద్దీన్, శ్రీహరి, నాయకులు రమేష్, రాందాస్, రాజు గౌడ్, బిక్షపతి, యూసుఫ్, మనోహర్, నజీర్ పటేల్, సర్వేశ్వర్, మల్లేశం, బందెయ్య, ఇలియాస్, కమురుద్దీన్, అలీముద్దీన్, తుల్జయ తదితరులు పాల్గొన్నారు.రాజకీయాలు ప్రజాస్వామ్యబద్ధంగా సాగాలి.. వ్యక్తిగత బెదిరింపులు, దౌర్జన్యాలకు తావుండకూడదు. కార్యకర్తల గౌరవం, వారి కుటుంబాల భద్రత విషయంలో పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఇచ్చిన భరోసా ఈ పరామర్శ కార్యక్రమంలో ప్రధానంగా నిలిచింది.

సంగారెడ్డి పట్టణ అభివృద్ధే లక్ష్యం:మున్సిపాలిటీ చైర్మన్ కూన వనిత సంతోష్

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

రూ.55 లక్షలతో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

ప్రతి వార్డులో ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తాం -- మున్సిపాలిటీ చైర్మన్ కూన వనిత సంతోష్



పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డు సప్తగిరి కాలనీలో రూ.45 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను, అదేవిధంగా 35వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ప్రారంభించారు. మొత్తం రూ.55 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులతో ఆయా వార్డుల్లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి అనేది కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా అన్ని వార్డులకు సమానంగా అభివృద్ధి ఫలాలు అందాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.అభివృద్ధి పనులు చేపట్టడం ఎంత ముఖ్యమో వాటిని నాణ్యతతో పూర్తి చేయడం కూడా అంతే ముఖ్యమని చైర్మన్ పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజాధనంతో చేపడుతున్న పనులు దీర్ఘకాలం మన్నికగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రోడ్ల నిర్మాణంతో రాకపోకలకు ఇబ్బందులు తొలగడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులతో మురుగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. సంగారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీలత శ్రీశైలం, నర్సమ్మ ప్రసాద్, సంగీత మహేష్, సతీష్ రెడ్డి, వంశీ, శైలేష్ రెడ్డి, రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు సురేష్, కిరణ్, రమేష్, ఆయా వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో గృహప్రవేశం.. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 07 న్యూస్:



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల కేంద్రంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు.ముందుగా నందిగామలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులతో కలిసి నూతన గృహాల్లో గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆత్మీయ కానుకలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనం, అంగన్‌వాడీ భవనాలు, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల భవనం, ఎంపీడీవో కార్యాలయం, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను మంత్రి ప్రారంభించారు. అలాగే నూతన తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి, పాత ఎన్‌హెచ్-7 నుంచి నందిగామ మీదుగా నర్సప్పగూడ గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, పరిపాలనా సౌలభ్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు నమోదుకు మరో అవకాశం

ఈ నెల 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించవచ్చు

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి - ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 07 :




ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ -2026 ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ) నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు మరోసారి తమ ఫారాలను సమర్పించేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ నెల 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించవచ్చని తెలిపారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. **జాబితాలను ప్రదర్శించాలి**

గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన (ఊహ) ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాల రూపంలో ప్రదర్శించాలని ఆదేశించారు. జాబితాలో చేర్చకపోవడానికి గల కారణాలను కూడా స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు.అలాగే ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పోలింగ్ కేంద్రాల వారీగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఓటర్లు తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో తహసీల్దార్లు మహేష్, జయంత్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలకు ఖర్చు 150 కోట్లు. ?

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 07 :



రాష్ట్రంలో రైతులు విద్యుత్ సమస్యలతో, ప్రజలు తాగునీటి ఇబ్బందులతో సతమతమవుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల పేరుతో భారీగా ప్రజాధనం ఖర్చు చేయబోతున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పుట్టినరోజు వేడుకలకు ఏకంగా రూ.150 కోట్లు ఖర్చు చేయనున్నారనే ఆరోపణలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.నేడు ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పుట్టినరోజు వేడుకలు జరుపుకోనున్న నేపథ్యంలో నవంబర్ శనివారం, ఆదివారం, సోమవారం మూడు రోజుల పాటు భారీ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ మూడు రోజుల పాటు మంత్రులందరూ, ఉన్నతాధికారులందరూ కొడంగల్ నియోజకవర్గంలోనే ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు పత్రికలు, టీవీ ఛానళ్లు, సోషల్ మీడియా వేదికల్లో విస్తృత ప్రచారానికి ఏర్పాట్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జాతీయ పత్రికలు, టీవీ ఛానళ్లలో మూడు రోజుల పాటు ప్రకటనలు ఇవ్వనున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. ఈ ప్రచారానికి అయ్యే ఖర్చు ఎవరు భరిస్తారు? ప్రభుత్వ నిధులు వినియోగిస్తే దానికి అనుమతులు, బడ్జెట్ వివరాలు ఏమిటి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి .కొడంగల్‌లో జరిగే ముఖ్యమంత్రి సభలకు ప్రజలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులను సిద్ధం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ రవాణా వనరులను రాజకీయ లేదా వ్యక్తిగత వేడుకల కోసం వినియోగిస్తున్నారా? అలా అయితే ఆ ఖర్చును ఎవరు చెల్లిస్తారు? ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.పుట్టినరోజు కార్యక్రమాల సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలో సుమారు రూ.9,053 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేయనున్నారనే వివరాలు ప్రచారంలో ఉన్నాయి. ఇందులో రూ.5,060 కోట్లు రేడియల్ రోడ్ల నిర్మాణానికి కేటాయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మిగిలిన నిధులతో చిన్న రహదారులు, ఆరోగ్య కేంద్రాలు, పోలీస్ స్టేషన్ తదితర పనులతో పాటు సిఎస్ ఆర్ నిధుల ద్వారా చేపట్టే కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు చెబుతున్నారు అయితే ఈ పనులన్నింటికీ సంబంధించిన పరిపాలనా అనుమతులు, నిధుల కేటాయింపులు, టెండర్ల వివరాలు, రేడియల్ రోడ్ల అసలు ప్రయోజనం, వాటి వల్ల లబ్ధి పొందే ప్రాంతాలు, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. ముఖ్యంగా రేడియల్ రోడ్ల కోసం కేటాయించినట్లు చెబుతున్న రూ.5,060 కోట్లపై వస్తున్న ఆరోపణలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని విమర్శకులు డిమాండ్ చేస్తున్నారు.ఒకవైపు విద్యుత్, తాగునీరు, సాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు పుట్టినరోజు వేడుకల కోసం కోట్లాది రూపాయల ఖర్చు చేస్తున్నారనే ఆరోపణలు ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడమే పాలకుల తొలి బాధ్యత అని, వేడుకల ఖర్చులు ప్రభుత్వ నిధుల నుంచి చేస్తున్నట్లయితే ప్రతి రూపాయికి లెక్క చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.రూ.150 కోట్ల ఖర్చు ఆరోపణలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ఈ వేడుకలకు అయ్యే మొత్తం వ్యయం ఎంత? ప్రభుత్వ నిధుల నుంచి ఎంత ఖర్చు చేస్తున్నారు? పార్టీ లేదా వ్యక్తిగత వనరుల నుంచి ఎంత సమకూరుస్తున్నారు? ఆర్టీసీ బస్సుల వినియోగానికి ఎవరు చెల్లిస్తున్నారు? ప్రకటనల ఖర్చుల వివరాలేమిటి? కొడంగల్‌లో ప్రకటించిన పనులకు నిధుల కేటాయింపులు, అనుమతులు ఉన్నాయా? అనే ప్రశ్నలకు ప్రభుత్వం పారదర్శకంగా సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ఫుట్బాల్ క్రీడాకారిణి శైలజ ను అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే : నవంబర్ 07



: భారత దేశం నుండి మెక్సికో లో జరిగే ఫుట్బాల్ క్రీడాకారిణి హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన అక్కన్నపేట మండలం హాథిరాం అంబనాయక్ తండా గ్రామానికి చెందిన బానోతు రవి తల్లి సునీత దంపతుల కుమార్తె శైలజ ఫుట్బాల్ క్రీడాకారిణి బెజ్జంకి సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతూ మెదక్ ఫుట్బాల్ అకాడమీలో ట్రైనింగ్ తీసుకొని ప్రస్తుతం హనుమకొండ జిల్లాలో డిగ్రీ చదువుతున్న బానోతు శైలజ ఇప్పటివరకు 12 నేషనల్స్ ఆడి జాతీయస్థాయిలో స్థాయిలో రాణించి వచ్చే సంవత్సరం 2027 జనవరి 17 నుంచి 23 వరకు మెక్సికో సిటీలో జరిగే (ంశ్రీబఎ ంశీఎషవతీ ఖఎూ-ీ్మఎ ×అఎఱు ష్ట్రశీఎవశ్రీవం ఔశీతీశ్రీఽ జబజూ ఎఱ) భారతదేశం తరఫున మన తెలంగాణ రాష్ట్రం నుంచి. సెలెక్ట్ అయిన ఏకైక అమ్మాయి బానోతు శైలజ చాలా సంతోషమని అభినందనలు తెలిపిన బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ వారిని హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసి పరిస్థితులు వివరించగా నిరుపేద కుటుంబానికి చెందిన బానోతు శైలజ కి మెక్సికో సిటీకి వీసా మరియు టికెట్ రవాణా ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వం తరఫున భరిస్తామని హామీ ఇచ్చి సహచర మంత్రివర్యులు పశుసంవర్ధక మరియు స్పోర్ట్స్ యూత్ సంక్షేమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారికి లేఖ రాసి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోరారు వెంటనే స్పందించిన బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన శైలజ కుటుంబ సభ్యుల సీటిలో జరిగే పట్బాల్ కు సెలెక్ట్ అయిన శైలజాను అభినదించిన మంత్రి పొన్నం ప్రభాకర్

బెజవాడ లక్ష్మీనారాయణ దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

మీడియా టుడే / సత్తుపల్లి - నవంబర్ 7



సత్తుపల్లి మండలం, గంగారం గ్రామానికి చెందిన మట్టా దయానంద్ వీరాభిమాని బెజవాడ మనోజ్ కుమార్ తండ్రి స్వర్గీయ బెజవాడ లక్ష్మీనారాయణ దశదినకర్మ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వర్గీయ బెజవాడ లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, గ్రామ ఉపసర్పంచ్ బెజవాడ రాధా శ్రీను, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావేటి అప్పారావు, కోలగట్ల చెన్నారావు, రామ గోవిందాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట రాజేష్,కొండపల్లి మహేష్, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలకు అరవై ఆరు రూపాయలకే కిలో బీపీటీ సన్నబియ్యం

ప్రతి రైస్ మిల్లు వద్ద ప్రత్యేక విక్రయ కేంద్రం ఏర్పాటు: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 7 (మీడియా టుడే):



మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు బియ్యం ధరల భారాన్ని తగ్గించి, నాణ్యమైన సన్నబియ్యాన్ని తక్కువ ధరకు అందించాలనే లక్ష్యంతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎల్‌నినో ప్రభావంతో బియ్యం ధరలు పెరగడం, కొందరు దళారులు ఇష్టానుసారంగా ధరలు పెంచి విక్రయిస్తుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజలకు తక్కువ ధరలకు బియ్యం అందుబాటులో ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంలో భాగంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలో మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కిలో బీపీటీ సన్నబియ్యం రూ.66 కే అందించే విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. ఈ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రజలకు మరింత చేరువగా ఈ సేవలు అందించేందుకు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రతి రైస్ మిల్లు వద్ద ఒక ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య ప్రజలపై నిత్యావసర సరుకుల ధరల భారం పడకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో రమణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యకులు గౌరు శ్రీనివాస్, కర్నాటి రమేష్, అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముందస్తు దీపావళి వేడుకలు

నడిగూడెం, సెప్టెంబర్ 07. మీడియా టుడే:



నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన ముందస్తు దీపావళి వేడుకలు ఆకట్టుకున్నాయి .దీపావళి పండగ గుర్తుగా దీపము, స్వస్తిక్ ఆకారంలో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా దీపావళి పండుగ ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, కరస్పాండెంట్ మహేష్ లు వివరించారు .ఈ సందర్భంగా టపాసులు బాంబులు పేల్చి విద్యార్థులు ఆనంద ఉత్సవాలతో దీపావళి వేడుకలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరాజ్, సైదులు ,నాగరాజు, లక్ష్మి, జ్యోతి, భవాని, రజియా, మల్లిక, నాగమణి, సాజిదా, స్వప్న ,వీర కుమారి ,విజయ మౌనిక పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రాయకల్ తండా గిరిజన నాయకుల ఘన సన్మానం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి
వైష్ణవ్ నవంబర్ 7



హుస్నాబాద్‌లో ఈరోజు తెలంగాణ రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ ని సైదాపూర్ మండలం రాయకల్ తండాకు చెందిన గిరిజన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం, అభ్యున్నతికి సంబంధించి ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయడం, ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన చర్యల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాయకల్ తండా సర్పంచ్ శంకర్ శంకర్ నాయక్, కిషన్ నాయక్, భాస్కర్ నాయక్, రాము, తిరుపతి, రాజు తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

ఎస్.ఎస్. బ్యూటీ వరల్డ్ లక్కీ డ్రాలో విజేతలకు బహుమతుల ప్రదానం

- మహిళలు వ్యాపార రంగంలో రంగంలో రాణించాలి - ఎస్‌హెచ్‌ఓ అఖిల.

కొత్తగూడెం,నవంబర్07(మీడియా టుడే):



55వ డివిజన్ సురక్ష హాస్పిటల్ వీధిలోని ఎస్.ఎస్. బ్యూటీ వరల్డ్ అండ్ బొటీక్ నిర్వాహకురాలు సుమ ఆధ్వర్యంలో దసరా నుంచి దీపావళి వరకు నిర్వహించిన ప్రత్యేక ఫేషియల్ ఆఫర్ల లక్కీ డ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి లక్ష్మీదేవిపల్లి ఎస్‌హెచ్‌ఓ అఖిల ముఖ్య అతిథిగా హాజరై లక్కీ డ్రా తీసి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు వ్యాపార రంగంలో రాణిస్తూ కస్టమర్లను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె అన్నారు.లక్కీ డ్రాలో మొదటి బహుమతి రూ.4 వేల నగదును పద్మశ్రీ, రెండో బహుమతి రూ.3 వేల నగదును స్వప్న, మూడో బహుమతి రూ.2 వేల నగదును ప్రియా గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్లు అనిత వెస్లీ, అంజూరాజు, శైలజ, స్వప్న, తాటి అనిత తదితరులు పాల్గొన్నారు.

దుగ్గెపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సర్పంచ్ మేకల వెంకట్ చొరవ



దుగ్గెపల్లి: నవంబర్ 7 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో దుగ్గెపల్లి గ్రామ సర్పంచ్ మేకల వెంకట్ చొరవ తీసుకున్నారు. కామినేని ఆసుపత్రి పీఆర్వో హనుమంతును సంప్రదించి గ్రామంలో నేడు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు.ఈ శిబిరంలో భాగంగా గ్రామ ప్రజలకు వైద్యులు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ నెల సోమవారం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి, ఉచితంగా కామినేని ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు, చికిత్స అందించడంతో పాటు అవసరమైన వైద్య పరికరాలు అందజేసి తిరిగి గ్రామానికి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.అందుబాటులో ఉన్న వైద్య విభాగాలు: జనరల్ మెడిసిన్ (షుగర్, బీపీ)- ఆర్థోపెడిక్ (ఎముకలు, మోకాళ్ల నొప్పులు)- కంటి వైద్య విభాగం- జనరల్ సర్జరీ- డెంటల్ విభాగంపరీక్షించే ఆరోగ్య సమస్యలు:- షుగర్, బీపీ- మోకాళ్ల నొప్పులు, వెన్నెముక సమస్యలు- హైడ్రోసిల్, హెర్నియా- కంటి చూపు సమస్యలు- దగ్గు, దమ్ము, ఆయాసం- డెంగ్యూ జ్వరం తదితర అన్ని రకాల ఆరోగ్య సమస్యలు.గ్రామ ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ మేకల వెంకట్ కోరారు.

ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును రికార్డు చేయాలి

ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7



భర్తను కోల్పోయిన మహి ళలకు వితంతు పెన్షన్ 15 రోజుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి .సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో నియోజక వర్గంలోని ఏదో ఒక మండలంలో స్వయంగా పాల్గొంటారెండేళ్ల ప్రజాపాలనలో హుస్నాబాద్ నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చ హుస్నాబాద్ నియోజకవర్గంలో 2728 నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో “మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి” వేడుకలుహుస్నాబాద్ పట్టణంలో 545 ఇళ్లు మంజూరు కాగా కేవలం 94 మాత్రమే పూర్తి కావడంపై మున్సిపల్ కమిషనర్‌పై మంత్రి అసంతృప్తిఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల ఇళ్లను రద్దు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ 10 రోజుల్లో పూర్తి చేసి ప్రొసీడింగ్స్ ఇవ్వాలిరాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ నియోజక వర్గంలోని 173 గ్రామాల అభివృద్ధే నా లక్ష్యం.నియోజకవర్గంలో వృద్ధులు, దివ్యాంగులకు అలింకో ద్వారా ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిహుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్హుస్నాబాద్: నియోజకవర్గ అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ప్రజావాణిలో ప్రజల నుంచి అందుతున్న వినతులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, నియోజకవర్గంలోని ఏడు మండలాల ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణిలో ప్రజల నుంచి అందుతున్న సమస్యలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా భూ సమస్యలు, విద్యుత్, విద్యుత్ స్తంభాలు, ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన వినతులు ఎక్కువగా వస్తున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినతిపత్రాలు సమర్పించడానికి వచ్చే సామాన్య ప్రజల పట్ల అధికారులు దయతో, గౌరవంగా వ్యవహరించాలని, ప్రతి వినతిపత్రం తప్పనిసరిగా రికార్డులో ఉండాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఏదో ఒక మండలంలో తాను స్వయంగా పాల్గొంటానని తెలిపారు.గ్రామాల్లో భర్తను కోల్పోయిన మహిళలకు వితంతు పెన్షన్ 15 రోజుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.గత పదేళ్లలో గత ప్రభుత్వం పేదలకు ఎన్ని ఇళ్లు నిర్మించి ఇచ్చిందో ప్రజలు గమనించాలని, ప్రజాపాలన ప్రభుత్వంలో కేవలం రెండేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళు మంజూరు చేశామని మంత్రితెలిపారు.మొదటి విడతలో హుస్నాబాద్ పట్టణానికి 545 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు కేవలం 94 ఇళ్లు (17 శాతం) మాత్రమే పూర్తికావడంపై మున్సిపల్ కమిషనర్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి వార్డులో నిర్మాణాల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. ఒండేళ్లుగా ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని 94 ఇళ్లను రద్దు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. నియోజకవర్గంలోని మండలాల వారీగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి వివరాలు:హుస్నాబాద్ పట్టణం: 545 ఇళ్లు మంజూరు కాగా 94 పూర్తయ్యాయి.హుస్నాబాద్ రూరల్: 240 ఇళ్లు మంజూరు కాగా 89 పూర్తయ్యాయి. నిర్మాణాలు ప్రారంభం కాని 9 ఇళ్లను రద్దు చేయాలని ఆదేశించారు.అక్కన్నపేట: 204 ఇళ్ల నిర్మాణాలు మంజూరు కాగా 39 శాతం పూర్తయ్యాయి. నిర్మాణాలు ప్రారంభం కాని 38 ఇళ్లను రద్దు చేసేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.చిగురుమామిడి:343 ఇళ్లు మంజూరు కాగా 184 ఇళ్లు (53 శాతం) పూర్తయ్యాయి. నిర్మాణాలు ప్రారంభం కాని 25 ఇళ్లను రద్దు చేయాలని ఆదేశించారు.సైదాపూర్:480 ఇళ్లు మంజూరు కాగా 133 ఇళు పూర్తయ్యాయి. నిర్మాణాలు ప్రారంభం కాని 89 ఇళ్ల రద్దుకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.భీమదేవరపల్లి:423 ఇళ్లు మంజూరు కాగా 255 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. నిర్మాణాలు ప్రారంభం కాని 9 ఇళ్ల రద్దుకు ప్రతిపాదనలు ఇవ్వాలనిఆదేశించారు.ఎల్కతుర్తి:మంజూరైన ఇళ్లలో 38 శాతం పూర్తయ్యాయని, నిర్మాణాలు ప్రారంభం కాని 18 ఇళ్ల రద్దుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు గ్రామ సర్పంచులతో సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలని సూచించారు. బేస్‌మెంట్ స్థాయి వరకు నిర్మాణాలు చేసి పనులు నిలిపివేసిన లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,427 ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని, మరో 1,346 ఇళ్లు రూఫ్ లెవల్‌లో ఉన్నాయని తెలిపారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో భాగంగా హుస్నాబాద్నియోజకవర్గానికి మండలాల వారీగా ఇళ్ల మంజూరు వివరాలను మంత్రివెల్లడించారు.హుస్నాబాద్,పట్టణం6హుస్నాబాద్,రూరల్--86అక్కన్నపేట -- 167,కోహెడ -- 192చిగురుమామిడి--173,సైదాపూర్ --159,భీమదేవరపల్లి -- 188,ఎల్కతుర్తి --158ఇవే కాకుండా గుడిసెల్లో నివసిస్తున్న వారికి, గతంలో నిర్మాణాలు ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న వారికి కూడాఇళు మంజూరయ్యాయనితెలిపారు.నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తి చేసి పది రోజుల్లో ప్రొసీడింగ్స్ అందించాలని అధికారులను ఆదేశించారు.గత పదేళ్లలో పేదలకు ఇళ్లు మంజూరు చేయకపోవడం వల్లే ప్రస్తుతం భారీగా డిమాండ్ ఏర్పడిందని, రెండో విడతలో వేలాది కుటుంబాలు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. నిజమైన అర్హులు, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇచ్చి ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.మొదటి విడతలో ఒక కుటుంబానికి ఇల్లు మంజూరైతే రెండో విడతలో అదే కుటుంబానికి మరో ఇల్లు మంజూరు కాదని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం ఉన్న కుటుంబాలకు, మూడు ఎకరాలకు పైగా భూమి ఉన్న వారికి రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు వర్తించవని పేర్కొన్నారు.మొదటి విడతలో బూత్‌కు ఎనిమిది ఇళ్ల చొప్పున మంజూరు చేయగా, రెండో విడతలో 200 ఓట్లకు ఒక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు.తనకు పార్టీలతో సంబంధం లేకుండా రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ ఘనంగా నిర్వహించాలిదీపావళి పండుగ సందర్భంగా నియోజకవర్గంలో 2,728 ఇందిరమ్మ ఇళ్లలో ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో వృద్ధులు, దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు అందించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అలింకో ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఇప్పటికే గ్రామాల్లో ప్రచారం కల్పించినప్పటికీ, దప్పు చాటింపు ద్వారా మరింత విస్తృతంగా ప్రజలకు సమాచారం అందించాలని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపకరణాలు అందేలా చూడాలని తెలిపారు.కార్యక్రమం నిర్వహించే తేదీలు:-నవంబర్ 16 -- సైదాపూర్- నవంబర్ 17 -- ఎల్కతుర్తి- నవంబర్ 18 -- అక్కన్నపేట- నవంబర్ 19 -- భీమదేవరపల్లి- నవంబర్ 20 -- కోహెడ- నవంబర్ 25, 26 -- హుస్నాబాద్ పట్టణంకార్యక్రమం నిర్వహించే ప్రాంతాలు వృద్ధులు, దివ్యాంగులకు సులభంగా అందుబాటులో ఉండేలా ఎంపిక చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ అవసరాల కోసం స్థల సేకరణకు దరఖాస్తు చేసుకున్న వారికి స్థల కేటాయింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకుసూచించారు. జలసిరి, ఆయిల్‌పామ్ కార్యక్రమాల అమలు తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.’పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజాపాలన’ కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతిపత్రాల్లోని సమస్యలను కూడా ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజలకు మెరుగైన పాలన అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం, నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



త్రిపురారం: నవంబర్ 7 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్, ఆల్ఫా ప్రైవేటు పాఠశాలలను సందర్శించిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్.. పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందిని కలిసి అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు తమ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదైనప్పుడే ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి నిర్ణీత గడువులోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, దస్తగిరి, నగిరి వెంకన్న, జంగిలి రామలింగయ్య, లకుమాల మధుబాబు, రామకృష్ణ, అశోక్, ఆల్ఫా పాఠశాల ప్రిన్సిపల్ ఎండీ సలీం, లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్, ఉపాధ్యాయులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవలకు సబ్ కలెక్టర్ ప్రశంసాపత్రాలు

అత్యవసర సమయాల్లో ఫ్రంట్‌లైన్ సిబ్బంది విశేష సేవలు

భద్రాచలం,నవంబర్07(మీడియా టుడే):



గోదావరి వరదలు, భారీ వర్షాలు, శ్రీరామనవమి, ముక్కోటి, గణేష్ నిమజ్జనం, దుర్గామాత విగ్రహాల నిమజ్జనం తదితర అత్యవసర సమయాల్లో అంకితభావంతో సేవలందించిన ఆరుగురు ఫ్రంట్‌లైన్ సిబ్బందికి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ప్రశంసాపత్రాలు అందజేశారు.ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో స్విమ్మర్లు కుమ్మర సత్యనారాయణ, కరుకు ప్రసాద్, భద్రాచలం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సుదాల కౌసల్య, సామంతుల పుష్ప, ఏఎంసీ కాలనీ సబ్ సెంటర్ ఆశా కార్యకర్త గొర్రెముచ్చు రామదేవి, ఫైర్ స్టేషన్ హోంగార్డు పనుగంటి రమేష్ ఉన్నారు.ప్రజల భద్రత, సంక్షేమం కోసం క్లిష్ట పరిస్థితుల్లో ధైర్యంగా, నిస్వార్థంగా సేవలందించిన వారి కృషిని సబ్ కలెక్టర్ అభినందించారు

ప్రతి గ్రామానికీ తాగునీరు అందించేందుకు పటిష్ఠ చర్యలు

రామప్ప జలాశయంలో ఏడాదికి సరిపడా నీటి నిల్వలు

రూ.18 కోట్లతో 97 గ్రామాల్లో తాగునీటి సరఫరా బలోపేతానికి ప్రతిపాదనలు

జిల్లా స్థాయి కమిటీతో తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

నవంబర్ 15 నుంచి డిసెంబర్ 30 వరకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమం

తాగునీటిని పొదుపుగా వినియోగించి వృథాను అరికట్టాలి

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా నవంబర్07(మీడియా టుడే)

ములుగు జిల్లాలో ప్రతి గ్రామానికి తాగునీటిని అందించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాతోపాటు స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితుల వల్ల వర్షపాతం, భూగర్భ జలాలు, ఉపరితల నీటి వనరులపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా గ్రామీణ ఆవాసాలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి లేదా అవసరమైనప్పుడు సమావేశమై నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, సరఫరా పరిస్థితిని సమీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నీటి కొరత తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు.జిల్లాకు ప్రధానంగా రామప్ప జలాశయం, గోదావరి నది నుంచి తాగునీరు అందుతోందని తెలిపారు. రామప్ప జలాశయం ద్వారా ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాల్లోని 152 గ్రామాలకు, ములుగు మున్సిపాలిటీకి మిషన్ భగీరథ నీటి సరఫరా జరుగుతోందని వివరించారు. ప్రస్తుతం రామప్ప జలాశయంలో ఒక సంవత్సరానికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. గోదావరి నదిపై ఉన్న రెండు ఇంటేక్ వెల్స్, మూడు నీటి శుద్ధి కేంద్రాల ద్వారా తాడ్వాయి, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాలకు తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు.మిషన్ భగీరథ నీటి సరఫరాకు ప్రత్యామ్నాయంగా స్థానిక నీటి వనరులను వినియోగిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 171 గ్రామ పంచాయతీల పరిధిలో 477 ఆవాసాలకు సంబంధించి 1,639 చేతిపంపులు, 810 సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్లు, 335 బావులు ఉన్నాయని వివరించారు. 53 గుత్తికోయ గ్రామాల్లో 48 గ్రామాలకు చేతిపంపుల ద్వారా నీటిని అందిస్తున్నామని, మిగిలిన ఐదు గ్రామాల్లో అవసరాన్ని బట్టి ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు.

తాగునీటి సరఫరాను మరింత బలోపేతం చేసేందుకు రూ.18 కోట్లతో 97 గ్రామాల్లో వాటర్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల విస్తరణ, కొత్త బోర్లు, పంపుసెట్ల ఏర్పాటు తదితర పనులకు ప్రతిపాదనలు రూపొందించామని తెలిపారు. ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల సహకారంతో పంచాయతీ నిధుల ద్వారా ఇప్పటికే 261 చేతిపంపులు, 62 పంపుసెట్లకు మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించామని వివరించారు.భూగర్భ జలమట్టం తగ్గడం, మరమ్మతులు తదితర కారణాలతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన చోట సమీప వ్యవసాయ బావులు, బోర్లను అద్దెకు తీసుకోవడం, బోర్లను ఫ్లషింగ్ చేయించడం, బావుల్లో పూడిక తొలగించడం, ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో మరమ్మతులు, నీటి వనరుల పునరుద్ధరణ పనులు చేపట్టి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు.నవంబర్ 15 నుంచి డిసెంబర్ 30 వరకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ రెండో వారంలోగా ఎంపీడీఓల ఆధ్వర్యంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత ఏఈఈలు, ఏఈలు, ఎంపీఓలతో మండల స్థాయి సమావేశాలు నిర్వహించి గ్రామాలవారీగా నీటి సరఫరా పరిస్థితిపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఏఈఈలు, ఏఈలు, ఎంపీఓలు, సంబంధిత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో మండల బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యక్రమానికి రోజువారీ కార్యాచరణ రూపొందించాలని సూచించారు.జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ అధికారుల పర్యవేక్షణలో సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో గుర్తించిన సమస్యలను రోజువారీగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైతే ప్రజలు సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీత 91001 20952, జేఈ శిరీష 8712035486 నెంబర్ లకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. తాగునీటిని అవసరమైనంత మేరకే వినియోగించాలని, కుళాయిలను అనవసరంగా తెరిచి ఉంచవద్దని కోరారు. నీటి లీకేజీలు కనిపిస్తే వెంటనే సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలని, నీటి వృథాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.



పటాన్‌చెరు అభివృద్ధికి నోచుకోవడం లేదు

ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి - పటాన్ చెరులో అంజిరెడ్డి మార్నింగ్ వాక్

4 గంటల పాటు అధికారులతో కలిసి పర్యటన

దోషం చెరువు స్థలాన్ని కాపాడాలని హైడ్రా కమీషనర్ కు ఫోన్

వారంలోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు



పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, నవంబర్ 7 : రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన పారిశ్రామిక, రెవెన్యూ కేంద్రమైన పటాన్‌చెరు నేడు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచి, ‘పేరు గొప్ప ఊరు దిబ్బ’ అన్న చందంగా తయారైందని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు పరిధిలో అధికారులతో కలిసి ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించి, స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. దేశం నలుమూలల నుండి వచ్చి స్థిరపడిన లక్షలాది మంది ప్రజలతో మినీ ఇండియాగా పేరుగాంచిన ఈ ప్రాంతంలో, మౌలిక వసతులు కరువవ్వడంతో సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.?దశాబ్దాలుగా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్న నాయకులు పటాన్‌చెరును కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే వాడుకుంటూ, ప్రజల నిజమైన సమస్యలను గాలికి వదిలేస్తున్నారని అంజిరెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికే సరిపోతోందని, ఇక్కడ నయా పైస పని కూడా జరగడం లేదని విమర్శించారు. ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఈ ప్రాంతం మరింత గొప్పగా, ఆదర్శవంతంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ?ప్రధాన రహదారులు, కాలనీల్లోని అంతర్గత రోడ్లపై ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిలవడం, నివాస ప్రాంతాలలో తాగునీరు సక్రమంగా రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీల్లోకి మురుగునీరు చేరి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నా అధికారుల్లో చలనం లేదని అన్నారు. ?పెరుగుతున్న జనాభాకు తగినట్లుగా వైద్య అవసరాలు తీర్చాల్సిన కొత్త దవాఖానను ప్రారంభించే తీరిక కూడా ఇక్కడి మంత్రికి లేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో కనీస వసతులు, మరుగుదొడ్లు లేక పేద విద్యార్థుల చదువు ప్రమాదంలో పడింది. నేతాజీ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకులు లేక పిల్లల సంరక్షణకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపారు. కాలనీల్లో రోడ్డు లైట్లు సరిగా వెలగకపోవడంతో రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు ఒంటరిగా తిరగడానికి భయపడుతున్నారు. కొన్ని ఏరియాల్లో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. బండ్లగూడ గోపాల్‌రెడ్డి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో పాటు తాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందని స్థానికులు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. అదే కాలనీకి చెందిన 75 ఏళ్ల వృద్ధుడు మొగులయ్యకు అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు వృద్ధాప్య పింఛన్ మంజూరు కాలేదని బాధితుడు వాపోయారు. దోషం చెరువులోకి మురుగునీరు చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, పందుల బెడద విపరీతంగా పెరిగిందని ప్రజలు తెలిపారు. ‘ఇదే చెరువు అభివృద్ధికి 2022లో డ్రైనేజీ పైప్‌లైన్, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ. 1.15 కోట్లు మంజూరైనప్పటికీ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ?ఈ నేపథ్యంలో దోషం చెరువుకు సంబంధించి 16 ఎకరాల చుట్టూ అక్రమణలు కాకుండా చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడి కోరాను. అలాగే శాంతినగర్‌లో మౌలిక వసతుల లేమితో ఇబ్బంది పడుతున్నారని, స్మశాన వాటిక స్థలాన్ని కబ్జాల బారిన పడకుండా సర్వే చేసి బౌండరీస్ గుర్తించాలని ఎమ్మార్వోను కోరుతున్నాను. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, అర్హులైన నిజమైన పేదలందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా అందాలి. సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా ఫీల్డ్ విజిట్లు చేసి నిజమైన ప్రజాధికారులుగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలి. ప్రజల ఇబ్బందికర పరిస్థితులపై సత్వరమే స్పందించి, నేడు స్థానికుల నుంచి వచ్చిన సమస్యలన్నింటినీ రాబోయే వారంలోగా పూర్తిగా పరిష్కరించాలి. ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు, ఈ ప్రాంత బిడ్డగా పటాన్‌చెరు ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం తన వంతు పూర్తి కృషి చేస్తాను ‘ అని అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడితో కలిసి ఉండాలని భర్తను హత్య చేసిన భార్య



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొల్లబుద్ధారం గ్రామంలో వెలుగు చూసిన ఘటనఅజ్మీర చందు(30) అనే వ్యక్తి తన భార్య పావనితో కలిసి గ్రామంలో ఉంటున్నాడుఅయితే, పావని సంతోష్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధంపెట్టుకుంది.ప్రియుడితోనే కలిసి ఉండాలని నిర్ణయించి.. భర్తను చంపాలనిప్లాన్,వేసిందిప్లాన్ ప్రకారం, ప్రియుడు సంతోష్‌తో కలిసి భర్తను హతమార్చింది పావనిఆపై ఎండ్లబండి మీద మృతదేహాన్ని చికెన్‌పల్లి సమీపంలో పడేసింది భార్య ఈ ఘటనపై కేసు నమోదు చేసి,చందు హత్యకు దారి తీసిన పరిస్థితులపై దర్యాప్తుచేసినపోలీసులుఈ క్రమంలోనే.. ప్రియుడు సంతోష్‌తో కలిసి భార్య పావనినే భర్తను చంపినట్లు తేల్చినఅధికారులుపరారీలో ఉన్న సంతోష్, పావని.. ఆ ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొననున్న...

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు...



మీడియా టుడే/ సత్తుపల్లి - నవంబర్ 7

సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాల జీవితాల్లో ఈ దీపావళి కొత్త వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొని, వారితో పండుగ ఆనందాలను పంచుకోనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ తెలిపారు.నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, ప్రతి ఇంటా సంతోషాల వెలుగులు విరజిమ్మాలని ఎమ్మెల్యే దంపతులు ఆకాంక్షించారు.

గురుకులంలో ర్యాగింగ్ కలకలం
పదో తరగతి విద్యార్థిపై నలుగురి దాడి!

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7



పెద్దపల్లి: గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య జరిగిన గొడవ దాడికి దారితీసింది. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారం బాలుర గురుకులంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిపై నలుగురు తోటి విద్యార్థులు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. బ్లాంకెట్ విషయంలో మొదలైన వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసినట్లు సమాచారం. ఈ క్రమంలో విద్యార్థి వీపు, ముఖంపై పిడిగుద్దులతో దాడి చేసినట్లు తెలుస్తోంది.గాయపడిన విద్యార్థికి ప్రిన్సిపాల్ ప్రథమ చికిత్స అందించారు. బాధితుడి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో ఎస్సై ఎంబడి శ్రీకాంత్ నలుగురు విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.గురుకులాల్లో విద్యార్థుల భద్రతపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది.

అంబేద్కర్ నగర్ వాసులు కందుల రజాక్ మృతదేహంపై సిపిఎం నివాళులు


మీడియా టుడే టీవీ రమణ



గార్ల:మండల కేంద్రం లోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఐకెపి జిల్లా నాయకురాలు కందుల శోభారాణి భర్త కందుల రజాక్ గారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారులి రజాక్ మృతదేహం పై సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కందునూరి కవిత, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి,ఐద్వా మండల కార్యదర్శి మల్లెల నాగమణి,శ్రామిక జిల్లా మహిళా కన్వీనర్ చింత మౌనిక, సిపిఎం మండల నాయకులు అంబటి వీరస్వామి, ఎస్.కె మౌలానా నలు ఎర్రజెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు. శోభారాణి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం అందించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం నాయకులు ఎస్. నాగరాజు, మచ్చ వెంకన్న,వివో ఎ ల సంఘం (సిఐటియు) కార్యదర్శి అనిత, నాయకులు సునీత,నాగమణి, లక్ష్మి,మౌనిక,బిల్డింగ్ కార్మికుల యూనియన్ మండల నాయకులు ఎస్.కె మౌలానా, టి రవీందర్,లాలు మేస్త్రి,నాగరాజు, సత్తి, కాగితపు ఎల్లయ్య, వివిధ పార్టీ ల నాయకులు ఉన్నారు.

దుండిగల్‌లో దారుణం.. యువతిపై అత్యాచారం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి
వైష్ణవ్ నవంబర్ 7



హైదరాబాద్:దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతిపై అత్యాచార ఘటన కలకలం రేపింది. ఓ యువతిని బలవంతంగా గదిలోకి లాక్కెళ్లిన నిందితుడు, ఆమె కాళ్లు, చేతులు కట్టేసి లైంగిక దాడికి పాల్పడినట్లు సమాచారం.యువతి ప్రతిఘటించడంతో పగిలిన బాటిల్‌తో చంపేస్తానని బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో యువతి మేనత్త కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు.అప్రమత్తమైన స్థానికులు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ. 5.14 కోట్ల నిధుల విడుదల

సూర్యాపేట / హుజూర్ నగర్ నవంబర్ 08. మీడియా టుడే:

రైతుల సౌకర్యార్థం భారీగా మౌలిక సదుపాయాల కల్పన ?సహకరించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు ప్రత్యేక ధన్యవాదాలు. చైర్మన్ దేశముఖ్ రాధికా అరుణ్ కుమార్, హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసిందని తెలిపారు. రైతుల సంక్షేమం, సౌకర్యార్థం మార్కెట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు గాను మొత్తం రూ. 514.00 లక్షల (5.14 కోట్లు) నిధులు విడుదలైనట్లు ఆమె వెల్లడించారు. నిధుల కేటాయింపు వివరాలు హుజూర్ నగర్ మెయిన్ యార్డ్ కు రూ. 387.00 లక్షలుమఠంపల్లి సబ్ యార్డ్ కు రూ. 112.00 లక్షలుగరిడేపల్లి సబ్ యార్డ్ కు రూ. 15.00 లక్షలు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రాంత రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, మార్కెట్లలో ఆధునిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి , మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కి హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ తరఫున, నియోజకవర్గ రైతాంగం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రివర్యుల సహకారంతో మంజూరైన ఈ అభివృద్ధి పనులను త్వరలోనే గౌరవ మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన చేసి, పనులను వేగవంతంగా ప్రారంభిస్తామని తెలిపారు.00

అమెరికాలో నల్లగొండ యువతి అదృశ్యం
ఆచూకీ కోసం తల్లిదండ్రుల ఆందోళన!


మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7



నల్లగొండ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలంగాణ యువతి అదృశ్యం కావడం కలకలం రేపుతోంది.నల్లగొండ జిల్లా కనగల్ మండలం సుబ్బులాపురానికి చెందిన కోయ శ్రీజ రెడ్డి అమెరికాలోని బోస్టన్‌లో ఎంఎస్ చదువుతోంది. పార్ట్‌టైమ్ ఉద్యోగం కూడా చేస్తున్న ఆమె ఈ నెల 2న వాకింగ్‌కు వెళ్లి తిరిగి రాలేదు.కార్సన్ బీచ్ హార్బర్ ప్రాంతంలో శ్రీజచివరిసారిగా ఫోన్ లొకేషన్ గుర్తించినట్లు అమెరికా పోలీసులు వెల్లడించారు. దీంతో ఆమె ఆచూకీ కోసం పోలీసులు గాలింపుచర్యలుచేపట్టారు.మరోవైపు తమ కుమార్తె ఏమైందో తెలియక తల్లిదండ్రులు యాదగిరి రెడ్డి, రూప తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమ బిడ్డను క్షేమంగా స్వదేశానికి తీసుకురావాలనిప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.విదేశాల్లో చదువుకుంటున్న తమ బిడ్డ క్షేమంగా తిరిగి రావాలని తల్లిదండ్రులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

సత్తుపల్లి కృషి బైపాస్ రోడ్డులోని ముళ్ల తీగల ఫ్యాక్టరీ రోడ్డు
పరిసరాల్లో 12 అడుగుల భారీ కొండచిలువ కలకలం

మీడియా టుడే/ సత్తుపల్లి నవంబర్ -7



సుమారు మూడు నెలల క్రితం ఇదే ప్రాంతంలోని ప్లాట్ల వద్ద ఉన్న పొదల్లో కొండచిలువ సంచరిస్తున్నట్లు స్థానికులు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , మున్సిపల్ చైర్‌పర్సన్ రిహన కమల్ పాషా దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంబంధిత అధికారులతో మాట్లాడి, జేసీబీ సహాయంతో ప్లాట్ల పరిసరాల్లో పేరుకుపోయిన పొదలు, ముళ్లచెట్లు పూర్తిగా తొలగించి ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.దీంతో ఆ ప్రాంతం పరిశుభ్రంగా మారింది. అయితే అప్పట్లో సంచరిస్తున్న కొండచిలువ అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయింది.తాజాగా అదే ముళ్ల తీగల ఫ్యాక్టరీ రోడ్డు పరిసరాల్లో మరోసారి కొండచిలువ కనిపించడంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. దీంతో అటవీ శాఖ అధికారులు రాత్రి సమయంలో అక్కడికి చేరుకుని కొండచిలువను సురక్షితంగా పట్టుకున్నారు.ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా పాములు కనిపిస్తే వాటిని పట్టుకోవడానికి ప్రయత్నించకుండా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తున్నారు.

వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి మాస కళ్యాణం

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే
నవంబర్ 07:



పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో శనివారం రోజు చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు ,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు : మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 07

దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురు చూస్తున్న కోమల-సమ్మయ్య ముదిరాజ్ లకు ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఘనంగా మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి.. బాగంగా ఇందిరమ్మ ఇళ్లు యజమాని కోమల-సమ్మయ్య ముదిరాజ్ లకు బట్టలు పెట్టీ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సందర్భంగా లబ్ధిదారు ఇంట్లో క్రాకర్స్ కాల్చి బాణసంచా పేల్చి ఘనంగా దీపావళి జరుపుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ కౌన్సిలర్ లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ముఖ్య నేతలు,అధికారులు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కలను ప్రజా పాలన ప్రభుత్వంలో సాకారం చేస్తున్నాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపింది ఈ దీపావళి పండుగను మా ఇందిరమ్మ ఇళ్లలో జరుపుకుంటున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో పూర్తయిన 2,500కు పైగా ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు హుస్నాబాద్ పట్టణంలో కోమల సమ్మయ్య ఇందిరమ్మ ఇంట్లో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నాం ప్రజా పాలన ప్రభుత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటి దశలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి 2500 పైగా ఇళ్లు పూర్తయ్యాయి.500 గుడిసెల స్థానంలో ఇళ్లు, మధ్యలో నిలిచిపోయిన మరో 500 ఇళ్లకు, రెండో దశలో 1,000 ఇళ్లకు మంజూరు అయ్యాయిఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. రెండో దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను వారం,పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియ పూర్తి చేస్తాం రూఫ్ లెవల్‌లో ఉన్న లబ్ధిదారులు కూడా త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి తెలిపారు

ప్రకృతి పరిరక్షణ.. గిరిజనుల ఉపాధే ధ్యేయంగా ఎకో టూరిజం అభివృద్ధి

పర్యాటక రంగంతో ఆదివాసీలకు స్థిరమైన ఆదాయం.. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు.

ప్రకృతి వనరులను కాపాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి.

గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలి.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా నవంబర్07(మీడియా టుడే)

ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ ఆదివాసీ గిరిజనులకు స్థిరమైన జీవనోపాధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ములుగు జిల్లాలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. అటవీ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు.శనివారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ స్టేట్ ఛాంబర్ లో అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్‌తో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అటవీ, పర్యావరణ పరిరక్షణ, ఎకో టూరిజం అభివృద్ధి, ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, ఆదివాసీ గిరిజనుల జీవనోపాధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లాకు వచ్చిన జయేష్ రంజన్‌కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లాలోని దట్టమైన అడవులు, కొండలు, వాగులు, జలపాతాలు, సహజసిద్ధమైన ప్రకృతి ప్రాంతాలు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉన్నాయని అన్నారు. జిల్లా భౌగోళిక పరిస్థితులు, ప్రకృతి వనరుల ప్రత్యేకతలకు అనుగుణంగా ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధిలో స్థానిక ప్రజలను, ముఖ్యంగా ఆదివాసీ గిరిజనులను భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తులు, సంప్రదాయ కళలు, ఆహార ఉత్పత్తులను పర్యాటక రంగంతో అనుసంధానం చేయడం ద్వారా వారికి స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పించవచ్చని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అటవీ, పర్యావరణ పరిరక్షణ నిబంధనలను పాటిస్తూనే ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు తదితర అత్యవసర సదుపాయాల కోసం చేపట్టే అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల్లో అనవసర జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అటవీ, పర్యావరణ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని జయేష్ రంజన్‌ను మంత్రి కోరారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలకు మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు.జిల్లా ప్రకృతి సంపదను భవిష్యత్ తరాలకు కాపాడుతూ, స్థానిక ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ దిశగా అటవీ, పర్యావరణ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బోర్డపే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు చెల్లించాల్సిందే

కామారెడ్డి సహాయ కార్మిక కమిషనర్ శశి కుమార్

దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో కనీస వేతనాలు తప్పనిసరి

సకాలంలో లైసెన్సుల నమోదు, నవీకరణ చేపట్టాలి

సహాయ కార్మిక కమిషనర్ డాక్టర్ ఎం. శశి కుమార్ హెచ్చరిక

యజమానులతో విస్తృత అవగాహన సదస్సు నిర్వహణ



కామారెడ్డి నవంబర్ 7, మీడియా టుడే

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను తప్పనిసరిగా చెల్లించాలని జిల్లా సహాయ కార్మిక కమిషనర్ డాక్టర్ ఎం. శశి కుమార్ స్పష్టం చేశారు.సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో దుకాణాలు, వాణిజ్య సంస్థల యజమానులకు కనీస వేతనాల చట్టం అమలు, కార్మిక లైసెన్సుల నమోదు మరియు నవీకరణ (రీన్యూవల్)పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయ కార్మిక కమిషనర్ డాక్టర్ ఎం. శశి కుమార్ మాట్లాడుతూ:ప్రతి దుకాణం, వాణిజ్య సంస్థ యజమాని తమ వద్ద పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనాలను విధిగా చెల్లించాలని ఆదేశించారు. కార్మికుల హక్కులను పరిరక్షించే దిశగా ప్రతి యజమాని చట్ట నిబంధనలను తప్పక పాటించాలన్నారు.తెలంగాణ దుకాణాలు, సంస్థల చట్టం ప్రకారం ప్రతి యజమాని తమ సంస్థల నమోదు ప్రక్రియను పూర్తి చేసి, సంబంధిత లైసెన్సులను పొందాలని, గడువు ప్రకారం వాటిని సకాలంలో నవీకరించుకోవాలని సూచించారు. అంతేకాకుండా కార్మికులకు నిర్దేశిత పని గంటలు, వారాంతపు సెలవులు, ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు యజమానులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

ఆర్టీజన్ కార్మికులకు అండగా టీఎస్ఈఈయు-327 ఐఎన్టియుసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి
వైష్ణవ్ నవంబర్ 7



హన్మకొండ శనివారం పల్లా రవీందర్ రెడ్డి భవన్లో ఐఎన్టియుసీ -327యూనియన్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్,ను మర్యాదపూర్వకంగా కలిసి ఆర్టీజన్ల హక్కులను కల్పించడంలో ప్రాధాన పాత్ర పోషించినదుకు గాను కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీజన్,నాయకులు ఈసందర్భంగా తనను కలిసిన 327 యూనియన్ ఆర్టీజన్ నాయకులను ఉద్దేశించి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ, టీఎస్ఈఈయు-327యూనియన్ ఆర్టీజన్ కార్మికుల పక్షాన ఉంటుందని ఎప్పటినుంచో అందని ద్రాక్షలా పరిష్కారానికి నోచుకోని ఆర్టీజన్ల న్యాయమైన హక్కులను అందరు ఉద్యోగులతో సమానంగా వారికి కల్పించి ఆర్టీజన్ కార్మికులకు పూర్తి స్థాయిలో న్యాయం చేపించడంలో 327యూనియన్ తరపున విజయం,సాధించామన్నారు.రాష్ట్ర జేఏసీ నాయకులతో కలిసి 327యూనియన్ తీవ్రంగా శ్రమించి ఆర్టీజన్లకు న్యాయం, చేశామన్నారు,వీటితో పాటు వచ్చే పీఆర్సీలో ఆర్టీజన్ కార్మికులకు మాస్టర్ స్కేల్ కల్పించే విధంగా 327యూనియన్ పోరాటం చేస్తుందన్నారు,త్వరలో ఉద్యోగ విరమణ చేసే ఆర్టీజన్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా మానవతా దృక్పధంతో 2018 నుండి అన్ని సెలవులు వర్తించే విధంగా యాజమాన్యంతో త్వరలో మాట్లాడుతామని ఈసందర్భంగా శ్రీధర్ అన్నారు,ఈకార్యక్రమంలో వరంగల్,జిల్లా327 యూనియన్ అధ్యక్షులుబుచ్చయ్య గౌడ్,హన్మకొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సదయ్య,ఓదెలు,హన్మకొండ డివిజన్ అధ్యక్షుడు రాంబాబు,తొర్రూర్ డివిజన్ కార్యదర్శి మధు మరియు జనగాం జిల్లా సంయుక్త కార్యదర్శి సతీష్,స్టేషన్ ఘనపూర్ డివిజన్ అదనపు కార్యదర్శి గిరి,సంయుక్త కార్యదర్శి సుధాకర్,వెంకటస్వామి,బాబా తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ సివిల్ సప్లై గోదాములో భారీ అక్రమాలు

:50 కిలోల రేషన్ బస్తాలో 43 నుండి 45 కిలోలే వస్తున్నాయంటూ డీలర్ల ఆవేదన

మిర్యాలగూడ, నవంబర్ 7 (మీడియా టుడే):



మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములో రేషన్ బియ్యం బస్తాలను తూకం వేయకుండానే లారీల్లో ఎగుమతి చేస్తున్నారు. రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలు జరుపుతున్నా గోదాం ఇంచార్జ్ వెంకటేష్ పై ఆరోపణలు వున్న పట్టించుకోని ఉన్నతాధికారులు. గోదాం నుండి సరఫరా అవుతున్న 50 కిలోల బియ్యం బస్తాల్లో 43 నుండి 45 కిలోలు మాత్రమే ఉంటున్నాయని, తక్కువ బరువుతో బస్తాలు రావడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని డీలర్లు ఆరోపిస్తున్నారు. ఇలా ఒక లారీ లోడులో మూడు నుండి నాలుగు క్వింటాలు నెలలో రెండు మూడు లారీల రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. తూకం అడిగితే నిర్లక్ష్య సమాధానాలు చెబుతూ పట్టించుకోకుండా ఏం చేస్తారో చేసుకోమంటూ గోదాము ఇన్చార్జ్ వెంకటేష్ పొంతనలేని మాటలతో సమాధానం ఇస్తున్నారు. ఈ ఆరోపణలపై అధికారులు తక్షణమే స్పందించి, గోదాంలోని తూనిక యంత్రాలను పరిశీలించి, బియ్యం బస్తాలను అధికారుల సమక్షంలో తూకం వేయించాలని డీలర్లు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్డీవో, సంబంధిత సివిల్ సప్లై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలి. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రేషన్ డీలర్లకు, ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

భూముల అమ్మకాలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపణలను తిప్పికొట్టిన బండి రమేష్





కూకట్‌పల్లి, నవంబర్ 7 (మీడియా టుడే ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్ముకుంటోందంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తీవ్రంగా ఖండించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ భూముల అమ్మకాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. శనివారం కూకట్‌పల్లిలోని హేమదుర్గ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసేటప్పుడు బాధ్యతగా మాట్లాడాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంపై రూ.8.5 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం మోపిందని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన మాధవరం కృష్ణారావు 12 ఏళ్లలో పేద ప్రజల కోసం ఎన్ని ఇళ్లు నిర్మించారో, నియోజకవర్గానికి ఏం చేశారో చూపించాలని డిమాండ్ చేశారు. కేపీహెచ్‌బీ కాలనీలో కనీసం ఒక పాఠశాల, ఆసుపత్రిని కూడా నిర్మించలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డులో 11 ఎకరాలు కేటాయించి 400 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని, రెండో విడతలో మరో 3 వేల ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతోందని తెలిపారు. రాష్ట్రంలో ఐటీ, పారిశ్రామిక రంగాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి కొనసాగుతోందని, పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో తాను, అధికారులు ప్రతిరోజూ పర్యటిస్తూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్నామని బండి రమేష్ వెల్లడించారు.





రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సిని వెంటనే ప్రకటించాలిసిపిఎస్ ను రద్దుచేసి ఓ పిఎస్ ను అమలుపరచాలి

హుజురాబాద్ మండల సభ్యత్వ నమోదులో

తపస్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం "తపస్" సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈరోజు హుజురాబాద్ మండలంలోని సింగపూర్, ఇందిరానగర్, తుమ్మనపల్లి, బోర్నపల్లి, హుజురాబాద్, కనుకులగిద్ద, పెద్ద పాపయ్యపల్లి, కందుగుల, జూపాక రాంపూర్, చెల్పూర్ తదితర గ్రామాలలోని పాఠశాలలలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను అమలుపరచాలని, జీవో 25 ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని, ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న వారి వేతనాలను 010 పద్దు కింద చెల్లించాలని, ఎస్జీటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలలో పని చేసే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదులో జిల్లా మండల బాధ్యులు రాచకొండ పవన్ కుమార్, చల్లోజు అరుణ్ కుమార్, మొలుగూరి ప్రభాకర్, పృథ్వీరాజ్ సింగ్, లక్కాకుల రాంప్రసాద్, మందల వెంకట్ రామ్ రెడ్డి, అనురాధ, డిఎం శోభారాణి, ఆసియా, చిరంజీవి, ప్రదీప్, నరసింహారెడ్డి, రాజిరెడ్డి లతోపాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని తపస్ ను బలపరుస్తూ సభ్యత్వం స్వీకరించడం జరిగింది...

గిరిజనుల చిరకాల ఆకాంక్ష నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు




మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7

సైదాపూర్ మండలం కాంగ్రెస్,పార్టీకార్యాలయంతెలంగాణరాష్ట్రంలోగిరిజనుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు హృదయపూర్వక,ధన్యవాదాలు తెలియజేశారు.ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయడం గిరిజన సమాజానికి ఎంతో మేలు చేసే నిర్ణయమని, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ఈ కమిషన్ ఎంతగానో దోహదపడుతుందని నాయకులుపేర్కొన్నారు.గిరిజనుల హక్కులు, విద్య, వైద్యం, ఉద్యోగాలు, భూమి సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారానికి ఎస్టీ కమిషన్ ఒక బలమైన వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గిరిజనుల అభ్యున్నతికిప్రాధాన్యతనిస్తూ ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,భవిష్యత్తులో కూడా గిరిజనుల సంక్షేమానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వానోత్ కిషన్ నాయక్, సర్పంచ్ శంకర్ నాయక్, భాస్కర్ నాయక్, రవి నాయక్, రాము నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

130 మంది బాధిత కుటుంబాలకు రూ.31.59 లక్షల

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఆరెకపూడి గాంధీ.



శేరిలింగంపల్లి, నవంబరు 07మీడియా టుడే ప్రతినిధి

శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన 130 మంది బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ళీ) ద్వారా మంజూరైన రూ.31,59,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను ూూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప వరమని, అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ూూజ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెలమ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా

జువ్వాడి బాధ్యతల స్వీకారం

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 07 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెలమ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా జువ్వాడి నర్సింగరావు శనివారం హైదరాబాద్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. మైత్రి వనం హెచ్ ఎం డీ ఏ రెండో అంతస్తులో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ జువ్వాడి నర్సింగరావుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హకీంపేటలోని జూపల్లి బాలమ్మ వెలమ కన్వెన్షన్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కూడా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు కుమారుడైన నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా పార్టీ బలోపేతానికి చేసిన కృషి, అంకితభావానికి గుర్తింపుగా వెలమ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. నూతన బాధ్యతల్లో నర్సింగరావు విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

అవినీతికి చిరునామాగా ఇందిర మహిళా డెయిరీ పథకం

అధికారుల కమిషన్ల కక్కుర్తితో దళారులకు ఆర్థిక స్వావలంబనగ మారిన గేదల పథకం

లబ్ధిదారుల గేదలు,దూడలు మృతి - గేదెల కొనుగోళ్ల అవినీతిపై కలెక్టర్ విచారణ చెయ్యాలి

సిపిఎం మండల కార్యదర్శి -మద్దాల ప్రభాకర్ రావు - తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత



మీడియా టుడే ఎర్రుపాలెం:

గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, పాడి పరిశ్రమ అభివృద్ధి ధ్యేయంగా ఇందిరా మహిళా డెయిరీ పథకం'ను మహిళలను పాడి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటానికి ఈ పథకాన్ని మధిర నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారని, ఇట్టి పథకంలో నాణ్యతలేని గేదలు లబ్ధిదారులకు అంటగట్టడం వల్ల లబ్ధిదారుల పలువురి గేదలు,దూడలు మృతి చెందాయని ఈ అవినీతిపై కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టాలనిఎర్రుపాలెం మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావుడిమాండ్ చేస్తూ స్థానికమండల తాసిల్దార్ ఎలిజబెత్ కు లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు శనివారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ పథకం లో మహిళలు చేరాలంటే రూ.2,200 చెల్లించి లబ్ధిదారులుగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటన చేస్తే వేలాది మంది మహిళలు డబ్బులు చెల్లించి పథకంలో చేరారు . అనంతరం పథకం అమలకు సంవత్సరాల పాటు కాలయాపన చేసి పథకం ప్రారంభించాక రాజకీయ జోక్యంతో ఇష్టానుసారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అభాసపాలు చేశారని అసహనం వ్యక్తం చేశారు.ఈ పథకంలో డబ్బులు చెల్లించిన ప్రతి మహిళకు లబ్ధి చేకూరాలని డిమాండ్ చేశారు.ఇందిర మహిళా డెయిరీ (గేదల) కొనుగోళ్ల వ్యవహారం అవినీతికి చిరునామాగా మధ్యవర్తుల జోక్యం, కొనుగోలు కేంద్రాల మార్పు, కమిషన్ల కక్కుర్తితో బేరసారాలతో లబ్ధిదారులకు సబ్సిడీ పోను 50 వేల నుండి రూ .1,30,000 వరకు లబ్ధిదారుల చేతుల నుంచి చెల్లించిన నాణ్యతలేని గేదెలను మకు అంటగట్టారని ఆవేదన చెందారు.ఇంటికి వచ్చాక గేదలు పాలు ఇవ్వట్లేదని అనారోగ్య పాలయ్యాయని గేదలు, దూడలు దారి మధ్యలో చనిపోతున్నాయని విచార వ్యక్తంచేశారు .గేదలు, దూడలు మృతి చెందిన లబ్ధిదారులకు 100% పూర్తి ఇన్సూరెన్స్ వెంటనే చెల్లించాలని ,నిబంధనలకు విరుద్ధంగా బాధ్యత రహితంగా వ్యవహరించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులకు నాణ్యమైన గేదెలు అందేలా చూడాలని, వెంటనే కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దూదిగం బసవయ్య,నాగులవంచ వెంకట్రామయ్య, నక్క పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై అవగాహన



మీడియా టుడే ఎర్రుపాలెం:

విద్యార్థులకు ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహన పెంపొందించడానికి ఈ ఎల్ సి ఎస్ (ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్) కీలకమైన వేదికలని స్థానికతహసీల్దార్ సునీతా ఎలిజిబెత్ పేర్కొన్నారు.భారత ఎన్నికల సంఘం – ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలను తహశీల్దార్ మరియుఏ ఈ ఆర్ ఓ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం హైస్కూల్ లో శనివారం నిర్వహించడం జరిగింది.ఈ పోటీల్లోవ్యాసరచన పాఠశాల స్థాయిలో ప్రత్యేక ఓటర్ జాబితా ప్రాముఖ్యత, జూనియర్ కళాశాల స్థాయిలో ఓటింగ్ యొక్క ప్రాముఖ్యత అదేవిధముగా క్విజ్‌లో ఓటర్ జాబితా తయారీ, ఈవీఎంలు, వివిప్యాట్లు (వి.వి.పి.ఏటి ఎస్) పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రజాస్వామ్య ప్రక్రియపై అవగాహన పెంపొందించడానికి ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ కీలకమైన వేదికలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటింగ్ పోలింగ్ తీరు, ఈవీఎంలు, వివిప్యాట్లు, పోలింగ్, కౌంటింగ్‌పై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.మండల విద్యాధికారి మురళీమోహన్ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే ప్రజాస్వామ్య విలువలపై, ఓటింగ్ విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వెల్లడించారు. మండలంలో ఈ పోటీలలో గెలుపొందిన మొదటి ఇద్దరు మధిర నియోజకవర్గ స్థాయిలో జరిగే కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో 4 కళాశాలల నుండి 8 మంది విద్యార్థులు, 15 ఉన్నత పాఠశాలల నుండి 30 మంది విద్యార్థులు, మొత్తం 38 మంది విద్యార్థులు పాల్గొన్నారని మధిర నియోజనవర్గ ఏ.యల్. యమ్.టి... .విశ్వనాథం తెలిపారు. ఆర్ ఐ రవికుమార్ మాట్లాడుతూ గెలుపొందిన వారికి సోమవారం బహుమతులు అందజేస్తామని తెలిపారు. మరో ఆర్ఐ శిరీషా మాట్లాడుతూ మధిర నియోజకవర్గ స్థాయిలో కూడా ఎర్రుపాలెం మండలం మొదటి వరుసలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని విద్యార్థులు, గైడ్ టీచర్లు, పాఠశాల ప్రధానోఎ ాధ్యాయులు నాగరాజు,ఉపాధ్యాయులు సూర్యనారాయణ, సత్యనారాయణ, నాగరాజు, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



తొర్రూర్,నవంబర్ 7 (మీడియా టుడే)

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు రూన్సీ రెడ్డిలా ఆదేశానుసారం తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.కంటాయపాలెం గ్రామానికి చెందిన తెలంగాణ సాధన ఉద్యమ నాయకుడు బోల్లి కొండ నాగరాజు గారు బ్రెయిన్ స్ట్రోక్ తో గత నెల రోజుల క్రితం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరగా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పార్టీలకు అతీతంగా వారికి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందించి నిరుపేద కుటుంబం అయినా నాగరాజుకు మెరుగైన వైద్యం అందే విధంగా సహాయం అందించారు. నెలరోజులుగా నిమ్స్ లో చికిత్స పొందుతూ ఉద్యమ నాయకుడు నాగరాజు పరమపదించగా,శనివారం తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి మరియు స్టేట్ ఎంపీటీసీల ఫోరం మాజీ సెక్రటరీ జక్కన్న మహబూబ్ రెడ్డి మరియు తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కా ఇంద్రసేన రెడ్డి లు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితుని కుటుంబానికి పార్టీలకు అతీతంగాఆర్థిక సహాయం గా 3000 వేల నగదు మరియు 25 కేజీల బియ్యాన్ని అందించారు. మరి అదే గ్రామానికి చెందిన ఆకుల సుక్కమ్మ అనారోగ్య సమస్యతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 3000 రూపాయల ఆర్థిక సహాయం మరియు 25 కేజీల బియ్యాన్ని అందించారు. అందించారు.అనంత రం పాలకుర్తి ఎ మ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు రూన్సీ రెడ్డి లా సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్ కమంలో వీరితోపాటు గ్రామ శాఖ అధ్యక్షులు మోకాటి వెంకన్న ,తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యనగందుల శ్రీనివాస్ , వెన్నం సోమిరెడ్డి,వార్డు సభ్యులు కొండ మౌనిక సంపత్, బోల్లికొండ రాజు, నాల్లం ఉపేందర్, మేడ సాయిలు, గుంటుక కొమురయ్య, ఈదునూరి యాకయ్య,యర్రం రాజు యాదవ్, ఈదునూరి అనిల్, మందపురి శ్రీధర్,ఈదునూరి మధు, మచ్చ సీతారాములు, సంధిరి చంద్రయ్య, మచ్చ సోమన్న, మద్దుల శ్రీశైలం,వలసాని రమేష్,గదే దేవేందర్, వేల్పుల సమ్మయ్య, వేర్పుల శ్యామ్, పసుల సాంబయ్య,బోధ పెళ్లి అన్వేష్ పటేల్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మహిళలు, యువకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణపై సమగ్ర విచారణ జరపాలి



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ నవంబర్ 7:

గోపీనగర్ సర్వే నంబర్ 64/1లోని ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతోందన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి ప్రజా ఆస్తులను కాపాడాలని జనచైతన్య ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.గోపీనగర్, బాపూనగర్ మరియు నెహ్రూనగర్ కాలనీల పరిధిలోని సర్వే నెం. 64/1లో దాదాపు 200 చదరపు గజాల స్థలాన్ని గతంలో తపాలా కార్యాలయం ఏర్పాటు కోసం ప్రభుత్వం కేటాయించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అయితే, ప్రభుత్వ రికార్డుల్లో ఈ స్థలం ప్రస్తుత యాజమాన్య హక్కులు, అసలు కేటాయింపు వివరాలు స్పష్టంగా లేకపోవడంతో, కొందరు ప్రైవేట్ వ్యక్తులు దీనిని ఆక్రమించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కేటాయించిన ఈ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు దుర్వినియోగం చేయకుండా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని అసోసియేషన్ ప్రతినిధులు స్థానికులు కోరారు. ఒకవేళ అది ప్రభుత్వ భూమిగా తేలితే వెంటనే స్వాధీనం చేసుకుని పరిరక్షించాలని, అదే విధంగా ప్రైవేటు వ్యక్తుల చట్టబద్ధమైన హక్కులు ఉంటే వాటిని గౌరవిస్తూ సమస్యను నిష్పక్షపాతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ హ్యూమన్ రైట్స్ ఆండ్ సోషల్ జస్టిస్ కమిషన్ అధ్యక్షులు బజార్ఖట్ రమేష్ ,జై హనుమాన్ యూత్ అధ్యక్షులు కావలి రాజకుమార్ ముదిరాజ్ , సుధాకర్ రెడ్డి, తిరుమల చారి,సత్యం,మహేష్ గౌడ్,ఏజాస్ ఖాన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ మండలంలో సంచలనం సృష్టించిన వృద్ధురాళ్ల వరుస హత్యల కేసు ఛేదించిన పోలీసులు

-నలుగురు నిందితుల అరెస్ట్, ఒకరు పరారీ



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 07 :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలోని వచ్చనూర్ గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి వద్దనున్న బంగారు, వెండి ఆభరణాలను దోచుకునేందుకు దారుణంగా హత్యలు చేసిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. మరొక నిందితుడు పరారీలో ఉన్నాడు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు రూరల్ ఏసీపీ పర్యవేక్షణలో తిమ్మాపూర్ సీఐ, ఎస్సైలు మరియు సిబ్బంది ఈ కేసును చాకచక్యంగా ఛేదించారు.సంఘటనల వివరాలు:మొదటి హత్య 16-8-2026 వచ్చనూర్ గ్రామానికి చెందిన ఒంటరి వృద్ధురాలు ఉప్పులేటి భూదమ్మ ఇంట్లోకి మొదటి నిందితుడు మద్దూరి సాయి తన సహచరులతో కలిసి ప్రవేశించి, ఆమెకు ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న వెండి కడియాలు, బంగారు ముక్కుపుడకలను దొంగిలించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఆమె వృద్ధాప్యం కారణంగా సహజంగానే మరణించిందని భావించి అంత్యక్రియలు నిర్వహించారు. దొంగిలించిన వస్తువులను పవన్ సహాయంతో మణికంఠ అనే వ్యక్తికి విక్రయించి నగదును పంచుకున్నారు. రెండవ హత్య: 31-10-2026తొలి హత్యలో ఎవరికీ అనుమానం రాకపోవడంతో నిందితులు మరో నేరానికి పాల్పడ్డారు. అదే గ్రామానికి చెందిన ఒంటరి వృద్ధురాలు ఉప్పులేటి లక్ష్మి అలియాస్ లచ్చవ్వ ఇంట్లోకి చొరబడి, ఆమెను ఊపిరాడకుండా చేసి హతమార్చారు. ఆమె వద్దనున్న వెండి కడియాలు, బంగారు నల్లపూసల గొలుసు, చెవికమ్మలను అపహరించారు. వీటిలో కొన్నింటిని కరీంనగర్‌లో, మిగతా బంగారు నగలని హైదరాబాద్‌లోని ఉప్పల్ ప్రాంతంలో అమ్మి సొమ్ము చేసుకున్నారు.నిందితుల అరెస్ట్, రికవరీ:వృద్ధురాలి అనుమానాస్పద మృతిపై లోతుగా దర్యాప్తు జరిపిన పోలీసులు, శనివారం అలుగునూర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. తిమ్మాపూర్ వైపు నుంచి వస్తున్న స్కూటీని ఆపి విచారించగా ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వచ్చనూర్‌లో జరిగిన రెండు హత్యలు తామే చేసినట్లు వారు అంగీకరించారు. అనంతరం మూడో నిందితుడు ఎల్కతుర్తి రాజును హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని క్యాన్సర్ ఆసుపత్రి వద్ద అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన నిందితులు: మద్దూరి సాయి నివాసం వచ్చనూర్, తిమ్మాపూర్, కిన్నెర రాజు పోరంట్ల, తిమ్మాపూర్, ఎల్కతుర్తి రాజు నివాసం కొత్తపల్లి, తిమ్మాపూర్, మానుకోల పవన్ కుమార్ అలియాస్ జాక్ నివాసం వచ్చనూర్, మరో నిందితుడు కనపర్తి మణికంఠ నివాసం గుండ్లపల్లి, గన్నేరువరం ప్రస్తుతం పరారీలో న్నాడు. స్వాధీనం చేసుకున్న సొత్తు- వాహనాలు టీవీఎస్ జూపిటర్ స్కూటీ ూ 02 జూ 5726, బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ ూ 02 ళీూ 4868, కాళ్ళ వెండి కడియాలు చేతి వెండి కడియాలు 5 మొబైల్ ఫోన్లు ఒక ఇనుప గొట్టం, స్టీల్ పట్టుకారుఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన రూరల్ ఏసీపీ, తిమ్మాపూర్ సీఐ, ఎల్ఎండీ కాలనీ, గన్నేరువరం, చిగురుమామిడి ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఎన్జీఆర్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





నేలకొండపల్లి నంబర్7 మీడియా టుడే ప్రతినిధి

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 47వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 78మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. శరత్ మ్యాక్స్ విజన్ ఖమ్మం వారిచే 26 మందికి ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు.వైద్య శిబిరంలో షుగర్, బీపీ, జీర్ణకోశ సమస్యలకు వైద్య చికిత్సలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ప్రతినెల వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎన్టీఆర్ ఫౌండేషన్ నిరంతరం పాటుపడుతుందని తెలిపారు. వైద్య సేవలు అందించిన రానున్న కాలంలో కార్పొరేట్ వైద్య సేవలకు దీటుగా ప్రతి పేదవానికి వైద్య సేవలు అందించేందుకు ఎన్జీఆర్ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ జుజ్జూరి రాజేష్, ఎంబిబిఎస్, ఎండి, (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ హస్నాద్ బాబా ఎంబిబిఎస్, రోగులకు వైద్య సేవలు అందించారు.వైద్య సేవలకు సహకారం అందించిన వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీపీ చెక్ చేసి, మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించి, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, వసుంధర ఒకేషనల్ విద్యాలయం విద్యార్థినిలకు ఎన్జీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి కీర్తిశేషులు మాటూరి శేషగిరిరావు,సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు, పాలడుగు పూర్ణచంద్రప్రసాద్, మందడపు శ్రీనివాసరావు, షేక్ జమాల్ పాషా,గుత్తా లక్ష్మీనరసయ్య,వాలంటీర్లు షేక్ అబ్దుల్ నబీ,ఏలూరి కోదండ రామారావు,కొత్త సోమశేఖర్,సిరికొండ ఉమామహేశ్వరి,సిరికొండ నాగేశ్వరరావు, షేక్ అబ్దుల్ రహీం,సామల మల్లికార్జునరావు,బొడ్డు బాబురావుతదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో క్రికెట్ టీం కు ఎంపికైన (ఖ-19) శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థి



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 07)

గద్వాల పట్టణానికి చెందిన పూరి తిరుమలేష్ కుమారుడు పూరి సిద్ధార్థ ఈనెల 11వ తేదీ నుండి17వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగే అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ కు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైనట్లు శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగాగద్వాల ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వీ. హృదయ రాజ్ సిద్ధార్థను సన్మానించి అక్కడ కూడా విజయం సాధించి ఉన్నత స్థాయిలో కి వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ డా మహేందరు కళాశాల ప్రిన్సిపల్ అనూష మేడమ్ అధ్యాపకులు ఖఖ రెడ్డి కళాశాల సిబ్బంది వీ. సాయికుమార్ పాల్గొన్నారు.

బోదులబండగ్రామప్రజలారా దీపావళివేళ్ళఅప్రమత్తంగా ఉండండి

నేలకొండపల్లి నవంబర్ 7 మీడియా టుడే ప్రతినిధి



పండుగ సంతోషాలు ఆవిరి కాకుండా టపాసులు కాల్చే సమయంలో పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని బోదుల బండ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్టెకోల నాగార్జున గ్రామ ప్రజలకు సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు ఇతరులకి ఎలాంటి హానికరం జరగకుండా ఉండాలనిపర్యావరణానికి హాని చేయని గ్రీన్ క్రాకర్స్ వాడటం శ్రేయస్కరమన్నారు.ఏదైనా ప్రమాదం జరిగి గాయాలైతే ప్రథమ చికిత్స చేసి వెంటనే ఆస్పత్రికి తీసుకవెల్లాలని నాగార్జున కోరారు.

ఎల్‌నినో ప్రభావం.. పశుగ్రాసం సాగుకు ప్రోత్సాహం

జాబ్ కార్డు ఉన్న రైతులకు ఎకరాకు రూ.14,023 ఆర్థిక సాయం





జగదేవ్‌పూర్: మీడియా టుడే (నవంబర్ 07):

ఎల్‌నినో ప్రభావంతో పశుగ్రాసం కొరత ఏర్పడకుండా పాడి రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జగదేవ్‌పూర్ మండల పశు వైద్యాధికారి శ్వేతా సూచించారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎడీ-ూవీ పథకం కింద జాబ్ కార్డు ఉన్న ప్రతి రైతు పశుగ్రాసం సాగు చేసుకోవాలని కోరారు.

ఎకరాకు రూ.14,023 ఆర్థిక సాయం

ఈ పథకం ద్వారా పశుగ్రాసం సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.14,023 ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అర్హులైన రైతులు పశుగ్రాసం సాగు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు జాబ్ కార్డు, ఆధార్ కార్డు జతచేసి సమర్పించాలని తెలిపారు.

పాల ఉత్పత్తి పెరిగే అవకాశం

పశువులకు ఏడాది పొడవునా నాణ్యమైన పచ్చిమేత అందుబాటులో ఉంటే వాటి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పాల ఉత్పత్తి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. పచ్చిమేత కొరతతో పాడి రైతులు ఇబ్బందులు పడకుండా ముందుగానే పశుగ్రాసం సాగుపై దృష్టి సారించాలని కోరారు. మండలంలోని అర్హులైన పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో పశువైద్య సిబ్బంది ఎల్ఎస్ఏ ఎండీ షకీల్ బాబా, గోపాలమిత్ర ఎం.గౌరయ్య పాల్గొన్నారు.

జానకినగర్ కాళికాదేవి ఆలయంలో వైభవంగా హోమాలు..

చిలుకూరు, నవంబర్ 7 మీడియా టుడే




చిలుకూరు మండలం జానకినగర్ గ్రామంలోని శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఆలయంలో ప్రత్యేక హోమ కార్యక్రమాన్ని అర్చకులు వజ్రాల సతీష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆలయ అర్చకులు దేవకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బట్టు వెంకటేశ్వర్లు,బ ట్టు.శ్రీనివాస్,రమణ,రమేష్,కరంచంద్,రత్నావత్ తిరుమల్,డుంగ్రోతు లాలు, అభిషేక్,కేవల్ పంత్,సక్రు,గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓట్ల నమోదులో దేవభక్తుని కిషోర్ బాబుముందంజ

- 8వ డివిజన్‌లో శభాష్ అనిపించిన నమోదు ప్రక్రియ.. ఏకంగా 403 ఓట్లు పూర్తి

-ఇంటింటికీ తిరిగి యువ గ్రాడ్యుయేట్లను కలిసిన కిషోర్ బాబు బృందం

-జిల్లా పార్టీ కార్యాలయంలో బాధ్యులకు ఫారాల అందజేత



డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బానోత్ శివ, ఎస్కే రహీం, వడ్రనపు శ్రీనివాసరావు, రెంటపల్లి రమేష్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, పమ్మి రమేష్, పలిమేల ప్రవీణ్, అజ్మీరా గాంధీ, ఎస్కే ఈసబ్ తదితరులు పాల్గొని ఓటర్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేశారు. కిషోర్ బాబు చొరవతో డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీకి పట్టభద్రుల నుంచి భారీ మద్దతు లభిస్తోంది.

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి:-

రానున్నఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్మార్గదర్శకంలో, ఖానాపురం హవేలీ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ సూచనలతో నగరంలోని 8వ డివిజన్‌లో చేపట్టిన ఓట్ల నమోదు కార్యక్రమం విజయవంతంగాకొనసాగుతోంది స్థానిక బీఆర్ఎస్ ముఖ్య నేత, ఎమ్మెల్సీ ఓట్ల నమోదు 8వ డివిజన్ ఇన్చార్జి దేవభక్తుని కిషోర్ బాబు పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతూ, డివిజన్ పరిధిలో ఇప్పటివరకు ఏకంగా 403 గ్రాడ్యుయేట్ ఓట్లను నమోదు చేయించి పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు.

యువ గ్రాడ్యుయేట్లను చేర్పించడంలో ప్రత్యేక చొరవ.

డివిజన్‌లోని ప్రతి వీధిని జల్లెడ పడుతూ అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగానమోదుచేయించడంలో కిషోర్ బాబు విశేష కృషి చేశారు. గోపాలపురం, ఎల్బీ నగర్ ప్రాంతాల్లో వాంకుడోత్ సురేష్ నేతృత్వంలో, వైఎస్సార్ కాలనీలో కందాల వీరేందర్ గౌడ్, బాలపేటలో మందనపు నరేష్ సారథ్యంలో టీమ్‌లను ఏర్పాటు చేసుకుని విస్తృతంగా తిరిగారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొన్న పాత ఓటర్లను నేరుగా కలవడమే కాకుండా, 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న నూతన గ్రాడ్యుయేట్లను గుర్తించి వారిని ఓటరు జాబితాలో చేర్పించడంలో కిషోర్ బాబు కీలక పాత్ర పోషించారు. చదువుకున్న యువతకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ స్వయంగా దరఖాస్తులు పూర్తి చేయించారు.

పార్టీ కార్యాలయంలో ఫారాల అందజేత.

డివిజన్ వ్యాప్తంగా సేకరించిన 403 ఎన్‌రోల్‌మెంట్ ఫారాలను జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్‌కు, అలాగే ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి తరపున ఖానాపురం హవేలీ కో-ఆర్డినేటర్ బొల్లికొండ కార్తీక్‌కు దేవభక్తుని కిషోర్ బాబు బృందం లాంఛనంగా అందజేశారు. ఇంత పెద్ద ఎత్తున స్వల్ప వ్యవధిలోనే బాధ్యతాయుతం గాఓట్లునమోదు చేయించి ముందువరుసలో నిలిచినందుకు కిషోర్ బాబును పార్టీ ముఖ్య నేతలు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కిషోర్ బాబుతో పాటు

ఖమ్మం జిల్లా టి ఎన్ జి వో స్ జేఏసీ నాయకులను కలిసిన సాంస్కృతిక సారథి ఖమ్మం జిల్లా కమిటీ



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీజాక్) లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎంప్లాయిస్ అసోసియేషన్ ను చేర్పించుటకై ఖమ్మం జిల్లాటి ఎస్ ఎస్ అధ్యక్షులు పాగి వెంకన్న, ప్రధాన కార్యదర్శి బొమ్మెర ముత్యం, వారి ఆధ్వర్యంలో జేఏసీ చైర్మన్ టి ఎన్ జి వో స్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావుని జేఏసీ లో చేర్పించుట కొరకై మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది ఇట్టి విషయంపై స్పందిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కాలికి బలపం కట్టుకొని, తెలంగాణ ఆకాంక్షను ప్రతి పల్లె పల్లెకి తమ కళారూపాల ద్వారా తీసుకెళ్లి చైతన్య పరిచిన ఉద్యమ కళాకారులు అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న కళాకారులు మీరు కావున టీఎన్జీవోస్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారంగా జేఏసీలో కలుపుకుంటామనిసానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ జిల్లా కమిటీ సలహాదారులు మిమిక్రీ సుధాకర్ రావు , ఉపాధ్యక్షులు పరకాల అజయ్, సహాయ కార్యదర్శి నకిరి కంటి వెంకట్, కోశాధికారి చాపలమడుగు కోటేశ్వరరావుటీఎన్జీవో నాయకులు జైపాల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ , శ్రీకాంత్,బుర్రివెంకటేశ్వర్లు,తదితర నాయకులు తో పాటు, టిఎస్ఎస్ కళాకారులు కాలకట్ట జాన్, వెంగళ కుమారి, మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, పమ్మి రవి,తదితరులు కలవడం జరిగింది.

హ్యూమన్ రైట్స్ జాతీయ జనరల్ కార్యదర్శిగా డాక్టర్ ఎం ఎం గౌడ్ నియామకం.

మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 7):



హ్యూమన్ రైట్స్ నేషనల్ జనరల్ సెక్రటరీగా అచ్చంపేట పట్టణంలో డాక్టర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం ఎం గౌడ్ ని ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు చైర్మన్ అర్.వెంకటేశ్వర్లు నియమించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం ఎం గౌడ్ మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన ప్రతి మనిషినీ నిర్బంధించ కుండా ,స్వేచ్ఛగా జీవించే హక్కు, మాట్లాడే హక్కు, ప్రశ్నించే హక్కు ,కుల మత ప్రాంతా పేద ధనిక వివక్ష లేకుండా సమాన న్యాయంతో, హాయిగా ,సంతోషంగా, ఆరోగ్యంగా గౌరవంగా బ్రతకాలని, అంతేకాకుండా, అటు ప్రభుత్వ అధికారులు ,ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి, అలాంటి మానవ హక్కులను కాపాడుకోవాలని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని ,నా వంతు కర్తవ్యం గా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తానని తెలిపారు.

అచ్చంపేట కు చెందిన యువతి జడ్చర్ల లో మిస్సింగ్

మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 7):



అచ్చంపేటకు చెందిన యువతి అదృశ్యమైన ఘటన జడ్చర్ల పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేట పట్టణానికి చెందిన యువతి జడ్చర్ల లోని తాలూకా క్లబ్ రోడ్డులో ఉన్న వసతి గృహంలో ఉంటూ పోలేపల్లి లోని పరిశ్రమలో పనిచేస్తుంది. గత మూడు నాలుగు రోజులుగా తన కూతురు కనిపించడం లేదని యువతీ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీలకు తెలంగాణ సర్కార్ తీపి కబురు



సూర్యాపేట, నవంబర్ 07. మీడియా టుడే:

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. గ్రామ పంచాయతీలు వివిధ మార్గాల ద్వారా సమకూర్చుకునే సొంత ఆదాయాన్ని ఇకపై ప్రభుత్వ ట్రెజరీ ఖాతాలో జమ చేయాల్సిన అవసరం లేకుండా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పంచాయతీల సొంత ఆదాయాన్ని నేరుగా ఆయా గ్రామ పంచాయతీల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేసుకునేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ కొత్త విధానం అక్టోబర్ 9 నుంచే అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది. గతంలో గ్రామ పంచాయతీలు పన్నులు, ఇతర రుసుముల రూపంలో వసూలు చేసిన ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీ ఖాతాలో జమ చేయాల్సి వచ్చేది. దీంతో గ్రామాల్లో సేకరించిన ఆదాయాన్ని తిరిగి స్థానిక అవసరాలకు వినియోగించుకోవాలంటే ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గ్రామ పంచాయతీలకు ఆర్థికపరమైన స్వేచ్ఛ కలగనుంది. అభివృద్ధి పనులకు నిధుల వినియోగంలో వెసులుబాటు, గతంలో అమల్లో ఉన్న విధానం వల్ల గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది జీతభత్యాలు, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరా, ఇతర మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులకు నిధులు విడుదల చేయించుకోవడంలో పంచాయతీలు ఇబ్బందులు ఎదుర్కొనేవి. ముఖ్యంగా బిల్లుల చెల్లింపులు, నిధుల మంజూరులో జాప్యం కారణంగా కొన్ని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికాకుండా నిలిచిపోయేవి. ఇప్పుడు సొంత ఆదాయం నేరుగా పంచాయతీల బ్యాంక్ ఖాతాల్లోనే జమ కానుండటంతో స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను వినియోగించుకునే అవకాశం ఏర్పడనుంది. అత్యవసర పారిశుద్ధ్య పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఇతర ప్రజా అవసరాలపై వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఈ విధానం దోహదపడనుంది. మొత్తంగా గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబనను పెంచడంతో పాటు స్థానిక పాలనను మరింత సమర్థవంతంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కీలకంగా మారనుంది

సింగటంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్




గజ్వేల్,నవంబర్ 07 (మీడియా టూ డే):

రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించుకోవాలని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. శనివారం సింగటం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా ఐకేపీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నర్సింలు, రైతులు, ఐకేపీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లక్ష ఫౌండేషన్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు TGMS కరివిరాల విద్యార్థినుల ఎంపిక

నడిగూడెం, సెప్టెంబర్ 07. మీడియా టుడే:





సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ (ం+మీ), కరివిరాల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు లక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో అందజేస్తున్న మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు.ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థినులు కొలిమి త్రిష, పుప్పాల ఉషశ్రీ. వీరికి లక్ష ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.30,000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు స్కాలర్‌షిప్ అందజేయనున్నారు. ఈ విధంగా ఒక్కో విద్యార్థినికి మొత్తం రూ.1,20,000 ఆర్థిక సహాయం అందనుంది.విద్యార్థినుల ప్రతిభను గుర్తించి జాతీయ స్థాయిలో స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సాయి ఈశ్వరి మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయానికి విద్యార్థినులకు మార్గదర్శకత్వం వహించిన గైడ్ టీచర్ మధును పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది. విద్యార్థినులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ప్రత్యేక తనిఖీలు

- 12 రెస్టారెంట్ల తనిఖీ.. 7 ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు.

- 38 కిలోల ఆహార పదార్థాలు డిస్కార్డ్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,నవంబర్07(మీడియా టుడే):

భద్రాచలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ ఈ. శరత్ ఆధ్వర్యంలో రెస్టారెంట్లపై ఆహార భద్రత శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 12 రెస్టారెంట్లను తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా ఆహార భద్రతా నిబంధనలు, పరిశుభ్రత ప్రమాణాలను పాటించని 7 రెస్టారెంట్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. లోపాలను సరిదిద్దుకునేందుకు సంబంధిత నిర్వాహకులకు 15 రోజుల గడువు ఇచ్చారు.తనిఖీల్లో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని 15 కిలోల గ్రేవీ, 20 కిలోల మాంసం, 3 కిలోల మసాలా పేస్ట్ సహా మొత్తం 38 కిలోల ఆహార పదార్థాలను డిస్కార్డ్ చేశారు.రెస్టారెంట్ల నిర్వాహకులు ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయాలని, వంట ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని అధికారులు సూచించారు. అలాగే ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

టీపావళి కాంతులతో గువ్వలోనిపల్లి పాఠశాల విద్యార్థులు.


మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 7):



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుశీతల మండలం యుపిఎస్ గువ్వలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు శనివారం దీపావళి ఉత్సవాలను నిర్వహించుకున్నారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ఇది ప్రతీక. అని దీపావళి ప్రత్యేకతను ప్రధానో పాధ్యాయులు చందునాయక్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాడం. చైతన్య, ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : మన్మధ కుమార్

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 07



యాదాద్రి భువనగిరివి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని అతని స్వగృహంలో చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన మన్మధ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాపోలీస్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం వలిగొండ ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి, పోచంపల్లి ఎస్సై జగన్ లు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించాలి

ఎస్పీ రోహిత్ రాజు.

- ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్ విభాగాల పనితీరు పరిశీలన..

- శాస్త్రీయ ఆధారాల సేకరణపై సూచనలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,నవంబర్07 (మీడియా టుడే):

నేర పరిశోధనలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి కేసుల ఛేదనను మరింత పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్ విభాగాలను ఆయన సందర్శించి ఆయా విభాగాల పనితీరును పరిశీలించారు.ఫింగర్ ప్రింట్ విభాగంలో అందుబాటులో ఉన్న మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్, ఎంసీయూ, నాఫిస్ (ఫూఖీ×ూ) తదితర సాంకేతిక వ్యవస్థల పనితీరును తెలుసుకున్నారు. నేరస్థుల వేలిముద్రల సేకరణ, గుర్తింపు, నేర పరిశోధనలో వాటి ప్రాధాన్యతపై సిబ్బందితో చర్చించారు. క్లూస్ టీమ్ ద్వారా నేరస్థలాల నుంచి శాస్త్రీయ ఆధారాల సేకరణ, విశ్లేషణ, భద్రపరిచే విధానాలను పరిశీలించారు.ప్రతి కేసులో నాణ్యమైన ఆధారాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సిబ్బందికి సూచించారు. శాస్త్రీయ పద్ధతుల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, కచ్చితత్వం పెంపొందించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దొంగతనంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

మిర్యాలగూడ, నవంబర్ 7 (మీడియా టుడే):



శనివారం తెల్లవారుజామున యాదగిరిపల్లి గ్రామ శివారులో ఎస్సై ఉప్పు నగేష్ , సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా కామేపల్లిగూడెం మూసి నుండి మిర్యాలగూడ వైపు అక్రమంగా, దొంగతనంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగింది. ట్రాక్టర్ల డ్రైవర్లు తడకమళ్ళ గ్రామానికి చెందిన చందు, పేరయ్య లపై, ట్రాక్టర్ యజమానులు కామేపల్లిగూడెం కు చెందిన వారిపైన కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగినది. ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా దొంగతనంగా ఇసుకను రవాణా చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అట్టి వ్యక్తులను బైండ్ ఓవర్ కూడా చేయడం జరుగుతుందనీ మిర్యాలగూడ రూరల్ ఎస్సై ఉప్పు నగేష్ అన్నారు

జన సురక్ష పథకాలపై ప్రజలకు అవగాహన

రామాపురంలో జన సురక్ష కార్యక్రమం




చిలుకూరు,నవంబర్ 7 మీడియా టుడే

చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో ఈరోజు జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, సామాజిక భద్రతా పథకాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ళ్ఖ్ఱ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పథకాలైన వివిధ బీమా, పెన్షన్ పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఓ్ూలు, పిన్ నంబర్లు వెల్లడించవద్దని సూచించారు.బ్యాంకులు అందిస్తున్న వివిధ రకాల సేవలు, పథకాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో టీ జి బి మేనేజర్ శ్రీనివాసరావు, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, సి ఎఫ్ ల్ కౌన్సిలర్ అశోక్, గ్రామ సర్పంచ్ వేముల సతీష్ కుమార్
గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భర్తను హత్య చేసిన భార్య ఆమె ప్రియుడు అరెస్ట్-నిందితులను రిమాండ్

కు తరలింపు 24 గంటల్లో కేసును చేదించిన భూపాలపల్లి పోలీసులు

భూపాలపల్లి / మీడియా టుడే నవంబర్ 7



భూపాలపల్లి మండలం గోళ్లబుద్దారంగ్రామంలో గురువారం రాత్రి భర్తను హత్య చేసిన కేసులో భార్య పావని, ఆమె ప్రియుడు సంతోష్ లను శనివారం అరెస్టు చేసి తరలించినట్లు పోలీసులు తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో డిఎస్పి ఏ. సంపత్ రావు హత్య జరిగిన తీరును వివరించారు. గొల్ల బుద్దారం గ్రామానికి చెందిన అజ్మీర చందు నాయక్ 36 తన భార్య పావనితో జీవన కొనసాగిస్తున్నారు ఈ క్రమంలో గత ఆరు నెలల క్రితం వారిద్దరి మధ్యలో చిన్నపాటి దర్శనం ఏర్పడగా, పావని కి మేనమామ వరుస అయినా ధరవత్. సంతోష్ కు చెప్పుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో పావని సంతోషం మధ్య అక్రమ సంబంధం ఏర్పడిందన్నారు. దింతో భర్త చందూ నాయక్ పావని ల మధ్య ఘర్షణ పడి కొట్టడంతో ప్రియుడు సంతోష్ ఫోన్ చేసి నీ మూలంగా నేను దెబ్బలు పడుతున్నన్ని ఆగ్రహంతో చెప్పడం జరిగింది. ఈ క్రమంలో సంతోష్ పథకం వేసి రాత్రి వేళలో చందు నాయక్ హత్యకు లాన్ వేసుకున్నారని పేర్కొన్నారు. రాత్రి 12 గంటల సమయంలో ఇంటి పక్కన ఉన్న ధరావత్ సంతోష్ తన వద్ద ఉన్న గొడ్డలితో చందు నాయక్ ఇంటిలోకి వెళ్ళాడు. చందు నాయక్ ముందు రూమ్ లో నిద్రిస్తుండగా పావనిని లేపి చందునాయక్ ను చంపుదామని చెప్పడం జరిగిందన్నారు. దీంతో చందు నాయక్ గొడ్డలి కామతో తలపై బాధదంతో తీవ్రంగా గాయపడి కింద పడినట్లు తెలిపారు. అనంతరం అక్కడే ఉన్న భార్య పావని గుడ్డతో ముక్కునోరు శ్వాస ఆడకుండా మూసివేయడంతో మృతి చెందాడని అన్నారు. అనంతరం సంతోష్ తన ఇంటికి వెళ్లి తట్టు సంచులను తీసుకువచ్చి చందు నాయకత్వాన్ని అందులో వేసి ఎడ్ల బండిలో వేసుకొని చికెనేపల్లి శివారులోకి వెళ్లి శవాన్ని పడేశారు

వర్కట్ పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏపీవో : అంజయ్య

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 07

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మండలంలోని వర్కట్ పల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీవో అంజయ్య , సీసీ అశోక్ , గ్రామ సర్పంచ్ సోలిపురం రమణమ్మ జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ మీసాల నరేష్, వార్డు సభ్యులు మీసాల స్వామి, గంధ మల్ల శ్రీనివాస్, గ్రామ సంఘ బంధం అధ్యక్షురాలు గంధ మల్ల వసుమతి, ఉపాధ్యక్షురాలు ఒరగంటి ఉప్పలమ్మ, కోశాధికారి మీసాల భాను రేఖ, మహిళలు ,రైతులు లోడే సుజాత, గంధమల్ల మణెమ్మ, వనజ, ముత్యాలమ్మ, సులోచన, పార్వతమ్మ , చంద్రయ్య, అంజయ్య, మైసయ్య, ఎస్ కే హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర పల్లిలో తాళం వేసిన ఇంట్లో చోరీ ఇద్దరి అరెస్ట్

గణపురం సిఐ కరుణాకర్ రావు ఎస్సై బి అశోక్



భూపాలపల్లి/గణపురం మీడియా టుడే నవంబర్ 7

గణపురం మండలం వెంకటేశ్వర పల్లెలో తాళం వేసిన ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు అపహరించిన ఇద్దరు నిందితులను గణపురం పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ. 1.06 లక్షల విలువైన 22.5 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గణపురం సీఐ కరుణాకర్ రావు, ఎస్సై అశోక్ వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన అకుదారి లక్ష్మి (53) ఒంటరిగా నివసిస్తోంది. గత ఆగస్టు 11న ఆమె భూపాలపల్లిలోని తన కుమారుడి ఇంటికి వెళ్లి రాత్రి అక్కడే బస చేసింది. మరుసటి రోజు మధ్యాహ్నం తిరిగి గ్రామానికి వచ్చి చూడగా ఇంటి ప్రధాన ద్వారం తాళాలు తెరిచి ఉండటంతో పాటు, లోపలి గదిలోని అల్మారా తాళాలు పగలగొట్టి ఉన్నాయి. అందులో భద్రపరిచిన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించిన బాధితురాలు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్ ఆధారాలు, వేలిముద్రలు, స్థానిక సీసీటీవీ ఫుటేజీలను సేకరించి దర్యాప్తు ముమ్మరం చేశారు. శనివారం ఉదయం నిందితులు ఓసీ-3 పరుషరాంపల్లి ప్రాంతం నుంచి ములుగు వైపు వెళ్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించిన వెంకటేశ్వర్లపల్లికే చెందిన రత్నం ప్రవీణ్ (19), బిడ్డెల రాజేశ్ (23)లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా చోరీకి పాల్పడినట్లు నేరం అంగీకరించారు. నిందితుల నుంచి 20 గ్రాముల బంగారు మంగళసూత్రం, 2.5 గ్రాముల పుస్తెలు స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఈ చోరీలో ప్రమేయం ఉన్

వరంగల్ జిల్లాలో విషాదం

ఇద్దరు కూతుర్లతో పాటు ఆత్మహత్యకు పాల్పడిన తల్లి - ఖానాపురం మండలం పాకాల సరస్సులో ఘటన

మరణంలోనూ తల్లి ఒడిని వీడని కూతుర్లు - కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు

ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం

కట్టుకున్నవాడు పట్టించుకోకపోవడంతో బతకలేమన్న నిరాశతో కూతుర్లతో సహా ఆత్మహత్యకు పాటుపడిన తల్లి



వరంగల్/ పాఖాల, నవంబర్ 7, మీడియా టుడే :

ప్రేమించి పెళ్లి చేసుకున్న జీవితం, ఇద్దరు బిడ్డలతో సంతోషంగా సాగాల్సిన కుటుంబం... ఒక్క మనిషి నిర్లక్ష్యంతో, మరో బంధం వల్ల చిన్నాభిన్నమైంది. చివరకు ఆ తల్లి తన ఇద్దరు కూతుర్లతో కలిసి శనివారం ఉదయం ఖానాపురం మండలం పాకాల సరస్సు వద్దకు చేరుకొని తన చున్నీతో ఇద్దరు కూతుర్లను కట్టివేసి వారితో సహా సరస్సులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వరంగల్ జిల్లాలో విషాదాన్ని నింపింది పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలి గ్రామానికి చెందిన మమత అనే యువతి అదే గ్రామానికి చెందిన ఈరెల్లి సుమన్ ను కులాంతర వివాహం చేసుకుంది. కులం, కుటుంబం అడ్డు చెప్పినా, ఒకరికొకరు తోడుంటామని మాట ఇచ్చుకున్నారు. మొదట్లో అంతా బాగానే ఉంది. ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు. ఆ పిల్లలే వారి లోకం అయ్యారు.తల్లికి తన పిల్లలంటే ప్రాణం. తన ఒడిలోనే వారు నిద్రపోవాలి, తన చేతితోనే తినాలి. ఆ బంధం ఎంత బలమైనదంటే, చివరి క్షణంలో కూడా ఆ పిల్లలు తల్లి ఒడిని వీడలేదని చూసిన వారు చెబుతున్నారు. కాలం గడిచే కొద్దీ భర్త ప్రవర్తనలో మార్పు వచ్చిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మరో మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడిన తర్వాత ఇంటిపై, భార్యపై, పిల్లలపై శ్రద్ధ తగ్గిపోయింది. భార్య ఎన్నిసార్లు చెప్పినా, బతిమిలాడినా ఫలితం లేకపోయింది. “కట్టుకున్నవాడు పట్టించుకోవడం లేదు” అన్న బాధ ఆమెను లోలోపల కుంగదీసింది. ప్రేమించి పెళ్లి చేసుకున్నప్పుడు తల్లిదండ్రులను, బంధువులను కాదని వచ్చింది. ఇప్పుడు తిరిగి వెళ్లి చెప్పుకోవడానికి కూడా మనసు ఒప్పలేదు. సమస్యను ఎవరితో పంచుకోవాలో తెలియక, ఒంటరిగా మానసిక వేదనను భరించింది. రోజురోజుకూ నిరాశ పెరిగిపోయింది. “ఇక బతకలేము” అన్న ఆలోచన ఆమె మనసులో బలపడింది. తన పిల్లలను ఎవరి దగ్గర వదిలి వెళ్లాలో తెలియక, వారిని కూడా తనతో తీసుకెళ్లాలన్న తప్పుడు నిర్ణయానికి వచ్చింది. శనివారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి ఖానాపురం మండలం పాకాల వద్ద కు చేరి గేట్ పాస్ తీసుకొని లోపలికి వెళ్ళిన మమత బోటింగ్ ప్రాంతంలోకి వెళ్లి తన చున్నీని ఇద్దరు పిల్లలకు చుట్టి కూతుర్లతోపాటు తను దూకి ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, సిఐలు శ్రీనివాస్ శంకర్రావు ఎస్ఐ రామ్మోహన్ వెంకటరమణ స్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీయించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మృతుల కుటుంబ సభ్యులు బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని ముగ్గురు మృతదేహాలను చూసి చలించిపోయారు. కన్నతల్లి ఒడిలోనే శ్వాస విడిచార అంటూ గుండెలు బాదుకున్నారు. ఇది చూసిన ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది. పాకాలలో లోపించిన భద్రత పాకాల సరస్సు పర్యాటక కేంద్రం. పర్యాటక కేంద్రంలో ఉండాల్సిన భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేయకపోవడం వల్ల ముగ్గురి ప్రాణాలను బలి కొన్నదని పర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వందనాలు మంది పర్యాటకులు సందర్శించే పాకాల సరస్సు వద్ద భద్రత ఏర్పడడం కట్టుదిట్టం చేయాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పర్యాటకులు కోరుతున్నారు.

నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం

విద్యార్థులలో వృత్తి నైపుణ్యాలు జీవన నైపుణ్యాల పెంపుదల



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 07)

గద్వాల పట్టణంలోని బాల భవన్ లో నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం విద్యార్థులలో వృత్తి నైపుణ్యాలు, జీవన నైపుణ్యాల పెంపుదల కోసం 05వ తేదీ నుండి 07వ తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించిన కౌశల్ బోర్డ్ జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్స్ మార్గదర్శకత్వంలో చాలా ఉత్సాహంగా జట్టులవారీగా వివిధ కౌశల కృత్యాలు చేస్తూ విజయవంతంగా పూర్తి చేశారు ఉపాధ్యాయు లు అందరూ కలిసి రూపొందించినటువంటి బోధన ఉపకరణాలు ఎంతగానో ఆకట్టుకున్నవి అని జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తమ కృత్య ఉపకరణాలు తయారు చేసిన వారికి,రిసోర్స్ పర్సన్స్ కు బహుమతులు అందించి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి ఖ.విజయలక్ష్మి కోర్స్ ఇంచార్జ్ ఎ.శ్రీనివాస్ జిల్లా రిసోర్స్ పర్సన్స్ గా ూ.కృష్ణ కుమార్ వీ.రజనీ కుమార్ ణ.గౌరీ శంకర్ మౌనిక రేష్మ అరవింద్ లు పాల్గొనీ ఈ శిక్షణ కార్యక్రమాన్ని 21 శతాబ్దపు పద్ధతులను ఉపయోగిస్తూ వినూత్న రీతిలో అందరిని ఆకట్టుకునే విధంగా కృత్యాధార పద్ధతులలో నిర్వహించారు

ఆర్య మరాఠా భవనానికి నిధుల మంజూరు..

ళైంసా నవంబర్ 07 మీడియా టుడే


జిల్లా ప్రతినిధి :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని ఉప్పల్ ప్రాంతంలో ఆర్య మరాఠా భవన నిర్మాణం కోసం రూ. 1.50 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ముధోల్ నియోజకవర్గ ఆర్య మరాఠా సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ళైంసాలో పట్టణ అధ్యక్షుడు మోహన్‌రావు పటేల్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జేకే పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిందే ఆనందరావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిందే ఆనందరావు పటేల్ మాట్లాడుతూ ఆర్య మరాఠా భవన నిర్మాణానికి రూ. 1.50 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, వి.హనుమంతరావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ళైంసా పట్టణంలో ఆర్య మరాఠా సంఘం భవన నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ ప్రభుత్వం ద్వారా రూ. 14 లక్షలు కేటాయించినట్లు జిల్లా అధ్యక్షుడు జేకే పటేల్ వెల్లడించారు. ఈ సందర్భంగా నిధుల కేటాయింపునకు సహకరించిన మాజీ ఎమ్మెల్యేకు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ మండలాల ఆర్య మరాఠా సంఘం అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

బి ఎస్ ఎఫ్ వినతి



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 7):

నాగర్ కర్నూలు మండలం శ్రీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7 8 తరగతుల విద్యార్థులను కొట్టిన కంప్యూటర్ ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ డిమాండ్ శనివారం ఒక ప్రకటనలో చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కురుమయ్యకు వినతిపత్రం అందజేశారు. కేబుల్ వైర్ తెగిందనే కారణంతో సుమారు 30 మంది విద్యార్థులను కర్రలు, కేబుల్ వైర్లతో కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై విచారణ జరిపి ఉపాధ్యాయుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో కోరారు.

భూసార పరిరక్షణతోనే అధిక దిగుబడులు

వట్టిపల్లిలో ఖేత్ బచావో అభియాన్ రైతు అవగాహన కార్యక్రమం



జగదేవ్‌పూర్: మీడియా టుడే (నవంబర్ 07):

భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో శుక్రవారం ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రైతులు భూసార పరీక్షలు చేయించుకొని, ఫలితాల ఆధారంగా ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని సూచించారు.యూరియా అధిక వినియోగం తగ్గించి సేంద్రియ, పచ్చిరొట్ట, జీవ ఎరువులను ఉపయోగించాలని, నీటి సంరక్షణతో పాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకొని ఆదాయం పెంచుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ విద్యాధర్, ఉపసర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారి కృష్ణమూర్తి, రైతులు శివకుమార్, దుర్గయ్య, ఎల్లయ్య, తిరుపతిరెడ్డి, మోహన్‌రెడ్డి, కనకయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

భూ రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మార్వో సరిత

-రైతుల సమక్షంలోనే హద్దులు నిర్ణయించాలని సూచన

మర్కుక్ ,నవంబర్ 07(మీడియా టూ డే)



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో రైతుల వారీగా జరుగుతున్న భూ రీ సర్వే పనులను ఎమ్మార్వో సరిత శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మండలంలోని ఎర్రవల్లి,అంగడికిష్టాపూర్,శివార్ వెంకటాపూర్ గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను ఆమెపరిశీలించి,హద్దులు,కొలతలు,రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అదేవిధంగా దేవాదాయ శాఖ భూముల రీ సర్వే పనులను దేవాదాయ శాఖ ఈఓ మైసయ్య కూడా పరిశీలించారు. దేవాదాయ భూముల వెరిఫికేషన్ కోసం జరుగుతున్న సర్వే పనులను పరిశీలించి, హద్దులు, కొలతలు, రికార్డులను తనిఖీ చేశారు.సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా రైతుల సమక్షంలోనే హద్దులు నిర్ణయించాలని సర్వే సిబ్బందికి సూచించారు.రైతుల నుంచి వచ్చిన సందేహాలను తీర్చారు.రీ సర్వే పూర్తయితే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఈ పరిశీలనలో సర్వే సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది,శ్రీనివాస్ గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ

చిక్కడపల్లిలో వికాస్ కుమార్ జస్వాల్ ఆధ్వర్యంలో వితంతువులకు సహాయ పంపిణీ



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7

చిక్కడపల్లి,మానవ సేవే మాధవ సేవా భావనతో సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే పిలుపునిచ్చారు. చిక్కడపల్లిలో శ్రీ వికాస్ కుమార్ జస్వాల్ గారి ఆధ్వర్యంలో సుమారు 200 నుండి 300 మంది వితంతు మహిళలకు ఉచితంగా వంట సామాగ్రి (నిత్యావసరాలు) మరియు దీపావళి స్వీట్లను ఘనంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గణేష్ గౌటే మాట్లాడుతూ... సమాజంలో కష్టాల్లో ఉన్న నిరుపేదలకు, వితంతువులకు చేయూతనందించడమే నిజమైన దైవసేవ అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో సేవలో ముందుకు రావాలని కోరారు. పండుగ వేళ వితంతు మహిళల ముఖాల్లో చిరునవ్వులు నింపిన వికాస్ కుమార్ జస్వాల్ సేవా నిరతిని కొనియాడారు.పలు పార్టీల నాయకుల హాజరు:ఈ సేవా కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, బిజెపి రాష్ట్ర నాయకుడు నర్సింగ్ గౌడ్, ప్రముఖ నాయకులు జైపాల్ రెడ్డి, పార్థసారథి, రాములు, జయశ్రీ, ధనలక్ష్మితో పాటు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు విశేషంగా పాల్గొన్నారు.పండుగ సందర్భంగా నిరుపేద మహిళలకు ఆసరాగా నిలిచి సహాయం అందించిన మంచి మనసున్న మహారాజు శ్రీ వికాస్ కుమార్ జస్వాల్‌కి పలువురు నాయకులు, స్థానికులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

డైలీ వేజ్ నియామకాలపై అనుమానాలు

- జీతాల చెల్లింపుల్లోనూ వ్యత్యాసాలేంటి?

- పినపాక నియోజకవర్గంలో జీసీసీ స్టోర్ల నిర్వహణపై ఆరోపణలు..

- నియామకాలపై ఉన్నతాధికారుల విచారణకు గిరిజన సంఘాల డిమాండ్.

మణుగూరు,నవంబర్07(మీడియా టుడే):



గిరిజనుల సంక్షేమం, ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేయాల్సిన గిరిజన సహకార సంస్థ (జీసీసీ)లో పినపాక నియోజకవర్గ పరిధిలోని కొన్ని స్టోర్ల నిర్వహణపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా డైలీ వేజ్ సిబ్బంది నియామకాలు, వేతనాల చెల్లింపులు, నియామకాలకు అనుసరిస్తున్న నిబంధనలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.స్టోర్ మేనేజర్లు తమ ఇష్టానుసారంగా డైలీ వేజ్ సిబ్బందిని నియమించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలకు రూ.15 వేల లోపు వేతనాలు చెల్లిస్తుండగా, కొందరు డైలీ వేజ్ సిబ్బందికి రూ.19 వేల నుంచి రూ.22 వేల వరకు చెల్లిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఒకే సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాల మధ్య ఇంత వ్యత్యాసం ఎందుకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మరోవైపు డైలీ వేజ్ నియామకాలకు సంబంధించి నియామక ఉత్తర్వులు, స్థానికత ఆధారాలు, ఉన్నతాధికారుల అనుమతులు ఉన్నాయా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ నియామకాల వెనుక ఆర్థిక లావాదేవీలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్న నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన సంస్థలో స్థానిక గిరిజనులకు తగిన ప్రాధాన్యత లభిస్తోందా? డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అటెండర్ల నియామకాల్లో నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.గతంలోనూ ఈ తరహా వ్యవహారాలపై అప్పటి జీసీసీ చైర్మన్ అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం నియామకాల పర్యవేక్షణ, సిబ్బంది వేతనాల చెల్లింపులపై నియంత్రణ కొరవడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో జీసీసీ ఉన్నతాధికారులు పినపాక నియోజకవర్గ పరిధిలోని స్టోర్లలో సిబ్బంది నియామకాలు, వేతనాల చెల్లింపులు, హాజరు పట్టికలు, అనుమతి ఉత్తర్వులపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి. ఆరోపణల్లో వాస్తవాలు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు గిరిజనుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాయి.

సంక్షోభంలో భారతీయ వ్యవసాయ రంగం

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్

: మీడియా టుడే టీవీ రమణ



07/112026 మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా కేంద్రంలో అఖిలభారత రైతు సంఘం జాతీయ మహాసభల సందర్భంగా, మండల రైతు సంగం మండల ఉపాధ్యక్షులు గుండగాని మధుసూదన్ అధ్యక్షతన 36 ~×ఖా జెండాలను ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, భారతదేశ వ్యవసాయరంగం తీవ్ర ఆర్థిక సంక్షేమంలో ఉందని రైతులకి గిట్టుబాటు ధర లేదు, దేశంలో రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పురుగు మందులు ఆకాశాన్ని అంటాయని, ఎరువుల బస్తాలు గత సంవత్సరం కన్నా ఇప్పుడు ఒక బస్తాకు 550 నుంచి 600 రూపాయలు కేంద్ర ప్రభుత్వం రైతు మెడ మీద వేసిందని తెలియజేశారు, భారతదేశంలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా బడా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ విద్యుత్ చట్టాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, గత రెండు సంవత్సరాల కింద, దేశంలోని అనేక ప్రాంతాల నుంచి రైతులు~×ఖా అధ్యక్షతన 13 నెలల రైతు ఉద్యమం చేపట్టి దాదాపు 75 మంది రైతులు చనిపోయిన ఉద్యమాన్ని ఆపకుండా నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి రైతుల మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగిందని వివరించారు, తక్షణమే కపాస్ కిసాన్ యాప్ ని రద్దు చేయాలని రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన, పత్తికి కనీసం మద్దతు ధర 12 వేల రూపాయల ప్రకటించాలని ప్రభుత్వమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) డిమాండ్ చేశారు, వారికి మద్దతు ధర ప్రకటించాలని తక్షణమే బియ్యం 10000 రూపాయల నోకింటాని, తగ్గించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా రైతుల సాగుకు తాగునీరు అందించి, నిరంతరాయంగా 24 గంటలు కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుబంధును విడుదల చేయాలని, ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు గుండ గాని మధుసూదన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, మండల నాయకులు పల్లి శ్రీనివాస్ రెడ్డి, నలబోలు లక్ష్మారెడ్డి, బయ్య సురేష్ ఆవాసం మండల బాధ్యులు ~ాని షరీఫ్, మండల జీఎంపీస్ సంఘ నాయకులు బింగి మహేష్, ఖ+ఖా మండల నాయకులు గంధసిరి మహేష్, ~×ఖా నాయకులు భూక్య చంద్రనాయక్, శారద, బానోత్ శాంతి, మండల నాయకులు దొంతు సోమన్న, తదితరులు పాల్గొన్నారు

పోలీసుల సేవలకు వెండితెరపై నివాళి

'రక్షకుడు'కు అవార్డు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా

పురస్కారం అందుకున్న దర్శక నిర్మాత బీరప్ప

జగదేవ్‌పూర్: మీడియా టుడే (నవంబర్ 07):



జగదేవ్‌పూర్: మీడియా టుడే: పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీసుల సేవలు, త్యాగాలు, ప్రజా రక్షణలో వారి పాత్రను ప్రతిబింబిస్తూ దర్శక నిర్మాత (బీఆర్‌పీ) బీరప్ప రూపొందించిన 'రక్షకుడు' లఘు చిత్రానికి జిల్లా ఉత్తమ అవార్డు లభించింది. శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ (ఐపీఎస్) బీరప్పతో పాటు చిత్ర బృందానికి అవార్డు అందజేశారు.

పోలీసుల సేవలను చాటిన చిత్రం

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసుల విధి నిర్వహణ, మానవీయ కోణాన్ని సమాజానికి తెలియజేసేలా ఇలాంటి చిత్రాలు రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసుల త్యాగాలను ప్రజలకు తెలియజేసినందుకు దర్శక నిర్మాత బీరప్ప, చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

బీరప్పకు మరో గుర్తింపు

గతంలో ఒక రాష్ట్రస్థాయి, రెండు జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న బీరప్పకు తాజాగా 'రక్షకుడు' చిత్రంతో మరో గుర్తింపు లభించింది. అవార్డు అందుకోవడంపై చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ పోలీస్ కమిషనరేట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో నటులు బిక్షపతి, సోనీ, స్వామి, శంకరమ్మ, కుమార్, బి.రాజు, కే.రాజు, డైరెక్షన్ టీమ్ సభ్యులు రామ్, కలీం, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతులమీదుగా ఈనెల 22న అచ్చంపేట లో జరిగే గద్దరన్న విగ్రహావిష్కరణ.

కరపత్రాలు విడుదల చేసిన విగ్రహ కమిటీ నాయకులు.

మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 7):



అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర గద్దర్ అన్న విగ్రహాన్నికి సంబంధించిన కరపత్రాన్ని విగ్రహ ఆవిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో మరియు ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు మేధావులు విద్యావంతుల ఆధ్వర్యంలో శనివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి అన్ని వర్గాల అన్ని జాతుల నాయకులు ప్రజలు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గద్దర్ అన్న విగ్రహ కమిటీ సభ్యులు మరియు స్థానిక మండల ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

దీపావళి వేడుకల్లో సీఎం రేవంత్ జన్మదిన సంబరాలు జరపాలి

ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లల్లోనూ వెలుగులు నింపాలి

కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :
మీడియా టుడే , నవంబర్ 07 :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినంతో పాటు దీపావళి పర్వదిన వేడుకలను ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించాలని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను దీపావళి పండుగ సందర్భంగా ప్రతి మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.మానకొండూరు నియోజకవర్గ పరిధిలోని మానకొండూరు, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేడుకల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పీఏసీఎస్ పాలకవర్గాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సమన్వయం చేసుకోవాలని డాక్టర్ కవ్వంపల్లి సూచించారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లల్లోనూ వెలుగులు నింపాలి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దీపావళి పండుగను పురస్కరించుకొని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వారి ఇళ్లలో దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.ఇదే స్ఫూర్తితో మానకొండూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు,ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల్లో ఒక ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని ఎంపిక చేసుకొని, వారి కుటుంబంతో కలిసి వారి ఇంట్లో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కోరారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులందరూ సమన్వయంతో వ్యవహరిస్తూ తమ గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.

దీపావళి వేడుకల్లో భద్రతకు పెద్దపీట వేయాలి

- బాణసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.

- ప్రమాదాలు జరిగితే వెంటనే 108కు సమాచారం ఇవ్వాలి

భైంసా నవంబర్ 07 మీడియా టుడే స్టాఫర్

దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పాటు పూర్తి జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా జరుపుకోవాలని ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 108 అత్యవసర సేవల సీఈఓ సుధాకర్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు కీలక భద్రతా సూచనలు చేశారు. పండుగ వేళ బాణసంచా కాల్చే సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, ముఖ్యంగా అగ్నిప్రమాదాలు, కాలిన గాయాలు, కంటి గాయాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.2025 సంవత్సరానికి సంబంధించిన గణాంకాల ప్రకారం సాధారణ రోజుల్లో అగ్నిప్రమాదాల కారణంగా 1,766 మంది గాయపడగా, ఒక్క దీపావళి రోజునే బాణసంచా ప్రమాదాల వల్ల 1,699 మంది ప్రమాదాలకు గురైనట్లు ఆయన వెల్లడించారు. ఈ గణాంకాలు పండుగ సమయంలో భద్రతా జాగ్రత్తలు ఎంత అవసరమో తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలే తప్ప, నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని సూచించారు.బాణసంచా కాల్చే సమయంలో ఇళ్ల ఆవరణలు, ఇరుకైన వీధులు, వాహనాలు నిలిపి ఉంచిన ప్రాంతాలకు దూరంగా ఉండాలని, విశాలమైన బహిరంగ ప్రదేశాలను మాత్రమే ఎంచుకోవాలని తెలిపారు. విద్యుత్ తీగలు, గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్ వంటి మండే పదార్థాలు ఉన్న ప్రాంతాల్లో టపాసులు కాల్చకూడదన్నారు. చిన్నపిల్లలు ఒంటరిగా బాణసంచా కాల్చకుండా తప్పనిసరిగా తల్లిదండ్రులు లేదా పెద్దల పర్యవేక్షణలోనే కాల్చేలా చూడాలని సూచించారు. బాణసంచా కాల్చేటప్పుడు సింథటిక్ దుస్తులకు బదులుగా కాటన్ దుస్తులు ధరించాలని, పాదాలకు రక్షణగా చెప్పులు లేదా షూస్ వేసుకోవాలని పేర్కొన్నారు. టపాసులను చేతిలో పట్టుకుని కాల్చడం, ముఖానికి దగ్గరగా ఉంచడం, వంగి వెలిగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.అలాగే పేలని టపాసులను వెంటనే తిరిగి వెలిగించే ప్రయత్నం చేయకూడదని, కొంత సమయం వేచి చూసిన తర్వాత వాటిపై నీరు పోసి పూర్తిగా నిర్వీర్యం చేయాలని సూచించారు. బాణసంచా కాల్చే ప్రాంతంలో ముందస్తు జాగ్రత్తగా నీటి బకెట్లు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. టపాసులు కాల్చిన అనంతరం మిగిలిన వ్యర్థాలను జాగ్రత్తగా తొలగించాలని, మండుతున్న టపాసులను చెత్తకుప్పల్లో వేయకూడదని సూచించారు.ప్రమాదవశాత్తు కాలిన గాయాలు సంభవించినప్పుడు ప్రాథమిక చికిత్స విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని సుధాకర్ సూచించారు. కాలిన గాయాలపై ఐస్, టూత్‌పేస్ట్, నూనె, ఇతర గృహ చిట్కాలను ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. గాయమైన ప్రాంతాన్ని సుమారు 20 నిమిషాల పాటు సాధారణ చల్లటి ప్రవహించే నీటితో చల్లబరచాలని, అనంతరం శుభ్రమైన వస్త్రంతో లేదా గాయాలకు ఉపయోగించే శుభ్రమైన కవరింగ్‌తో కప్పి వెంటనే



వైద్య సహాయం పొందాలని తెలిపారు. గాయాలపై ఏర్పడిన బొబ్బలను పగలగొట్టకూడదని, చర్మానికి అంటుకున్న దుస్తులను బలవంతంగా తొలగించే ప్రయత్నం చేయకూడదని సూచించారు. కళ్లకు బాణసంచా తగిలినప్పుడు కళ్లను రుద్దకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 108 అత్యవసర అంబులెన్స్ సేవలు 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. దీపావళి వేడుకల సమయంలో అగ్నిప్రమాదాలు, కాలిన గాయాలు, కంటి గాయాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 108కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. అత్యవసర సమయాల్లో బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించేందుకు 108 సేవలు సిద్ధంగా ఉంటాయని పేర్కొన్నారు.దీపావళి అనేది వెలుగుల పండుగ అని, ప్రతి ఇంట్లో ఆనందం, సంతోషం నిండాలని ఆకాంక్షించారు. అయితే పండుగ సంబరాల మధ్య భద్రతను విస్మరించరాదని, తల్లిదండ్రులు పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మనం పాటించే చిన్నపాటి జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారించడమే కాకుండా విలువైన ప్రాణాలను కాపాడతాయని సీఈఓ సుధాకర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షితమైన దీపావళిని జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి

-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.



నారాయణపేట, నవంబర్ 7, మీడియా టుడే ప్రతినిధి:

ఈ నెల 8వ తేదీన నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో నిర్మించిన సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా శనివారం కోస్గి పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో ఏఎస్ఎల్ (అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ... కొడంగల్ నుంచి కోస్గి పట్టణానికి ముఖ్యమంత్రి ప్రయాణించే రహదారి మార్గంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇరుకైన రహదారులు, కీలక కూడళ్లు, రద్దీ ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట్ల రహదారి మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో రహదారులకు ఇరువైపులా ఎలాంటి అవరోధాలు లేకుండా చూడాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ తమకు కేటాయించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కొడంగల్ నుంచి కోస్గి పట్టణానికి వచ్చే రహదారి మార్గంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇరుకైన రోడ్లు, మలుపులు, కూడళ్ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో ప్రజలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అనధికారికంగా భద్రతా పరిధిలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో సెక్యూరిటీ బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రవేశ మార్గాల వద్ద పటిష్టమైన నిఘా ఉంచాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఏ ఎస్ ఎల్ (ఐఎస్ డబ్ల్యు) ఎస్పీ రామచందర్, డీఎస్పీ నర్సిరెడ్డి, నారాయణపేట డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేశ్, కోస్గి తహసీల్దార్ కల్యాణి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో శ్రీధర్, సంబంధిత పోలీసు, రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖల అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తనిఖీల్లో వేగం.. సమగ్ర అభివృద్ధిలో మరింత ముందడుగు ఎప్పుడు?

- అధికార యంత్రాంగంలో బాధ్యత పెంచుతున్న కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పర్యటనలు..

- తనిఖీలతో పాటు జిల్లాకు ప్రత్యేక అభివృద్ధి దిశానిర్దేశం అవసరం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,నవంబర్07(మీడియా టుడే):

జిల్లా కలెక్టర్‌గా అంకిత్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో క్షేత్రస్థాయి తనిఖీలకు ప్రాధాన్యత పెరిగింది. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, ఏకలవ్య, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులను తరచుగా సందర్శిస్తూ అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి సౌకర్యాలు, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న పర్యవేక్షణ అధికార యంత్రాంగంలో బాధ్యతను పెంచుతోంది.తనిఖీలతో అధికారుల్లో అప్రమత్తత..కలెక్టర్ ఎప్పుడు ఏ పాఠశాలకు, ఏ ఆసుపత్రికి వస్తారో తెలియని పరిస్థితి అధికారులను, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతోంది. ఉపాధ్యాయుల హాజరు, తరగతి గదుల్లో బోధన, విద్యార్థుల అభ్యసన స్థాయి, వసతి గృహాల్లో భోజన నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వలు, ఆసుపత్రుల్లో మందుల గడువు తేదీలు, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సేవలు వంటి అంశాలను స్వయంగా పరిశీలిస్తున్నారు. మణుగూరు ఏరియా ఆసుపత్రిలో గడువు ముగిసిన మందుల వ్యవహారంపై చర్యలు, చుంచుపల్లి పాఠశాలలో పదో తరగతి తరగతి గదిలో ఉపాధ్యాయుడు అందుబాటులో లేకపోవడంపై ప్రధానోపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు, కరకగూడెం పీహెచ్‌సీలో వైద్యాధికారి గైర్హాజరుపై ఛార్జ్ మెమో, సిబ్బందిపై చర్యలకు ఆదేశాలు వంటి ఘటనలు విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమనే సంకేతాన్ని ఇస్తున్నాయి. ఏకలవ్య పాఠశాలలో నాణ్యత లేని ఆహార పదార్థాలపై ఆగ్రహం వ్యక్తం చేయడం, ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం కూడా ఈ పర్యవేక్షణలో భాగమే.ఒత్తిడి మధ్యనూ కొనసాగుతున్న పర్యవేక్షణ..జిల్లా పరిపాలనలో ప్రస్తుతం కలెక్టర్‌పై అనేక కీలక బాధ్యతలు ఉన్నాయి. ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణ, ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ, భూ రీ సర్వే, గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులు వంటి కీలక అంశాలపై నిరంతర సమీక్షలు అవసరం. మరోవైపు మంత్రులు, ప్రజాప్రతినిధుల పర్యటనలు, అభివృద్ధి పనుల పురోగతి, సంక్షేమ పథకాల అమలు, ప్రజావాణి వినతుల పరిష్కారం, రోజువారీ పరిపాలనా విధులు కూడా కలెక్టర్ బాధ్యతల్లో భాగంగా ఉన్నాయి.ఇన్ని బాధ్యతల మధ్యనూ పాఠశాలలు, ఆసుపత్రుల తనిఖీలను కొనసాగించడం ఆయన పనితీరులో కనిపిస్తున్న ప్రత్యేక అంశం. అయితే ఈ తనిఖీల వల్ల తక్షణ సమస్యలు పరిష్కారమవుతున్నాయా? తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో శాశ్వత మార్పులకు దారితీస్తున్నాయా? అనే అంశాలపై కూడా నిరంతర సమీక్ష అవసరం.తనిఖీలకు మించి.. జిల్లాకు అభివృద్ధి దిశానిర్దేశం అవసరం..ఒక జిల్లా కలెక్టర్ పనితీరు కేవలం ఆకస్మిక తనిఖీలు, అధికారులపై చర్యలు, సమావేశాలు, సమీక్షలకే పరిమితం కాకూడదు. వాటితో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక, ప్రాధాన్యతా రంగాల గుర్తింపు, దీర్ఘకాలిక లక్ష్యాలు, వాటి అమలుపై నిరంతర పర్యవేక్షణ కూడా అత్యంత కీలకం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భౌగోళికంగా, సామాజికంగా ప్రత్యేకత కలిగిన ప్రాంతం. గిరిజన గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, వైద్యం, విద్య వంటి మౌలిక సదుపాయాల కల్పనకు మరింత ప్రాధాన్యత అవసరం. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజా సమస్యలు, పర్యావరణ పరిరక్షణ, పారిశ్రామిక అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు,



వ్యవసాయ రంగానికి సాగునీటి సదుపాయాలు వంటి అంశాల్లో సమన్వయంతో కూడిన కార్యాచరణ అవసరం.జిల్లాలో ఇప్పటికే కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎంతవరకు ప్రయోజనం చేకూరుస్తున్నాయి? వెనుకబడిన ప్రాంతాల్లో ఎలాంటి మార్పు వస్తోంది? విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల రంగాల్లో సాధించిన పురోగతిని కొలిచే స్పష్టమైన లక్ష్యాలు ఉన్నాయా? అనే అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.ప్రజల ఆకాంక్ష ఇదే.. తనిఖీలతో పాటు అభివృద్ధిలోనూ ప్రత్యేక ముద్ర.కలెక్టర్ అంకిత్ చేపడుతున్న నిరంతర తనిఖీలు, అధికారులపై పర్యవేక్షణ, ప్రజా సమస్యలపై స్పందన అభినందనీయమే. అయితే ఈ కృషి జిల్లాలో కనిపించే అభివృద్ధి ఫలితాలుగా మారినప్పుడే ఆయన పాలనా కాలానికి మరింత స్పష్టమైన గుర్తింపు లభిస్తుంది. ప్రతి శాఖకు నిర్దిష్ట లక్ష్యాలు, ప్రతి మండలానికి అభివృద్ధి కార్యాచరణ, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాటి ఫలితాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది.అధికారుల.. బాధ్యత, విధుల పట్ల అప్రమత్తత పెరగడం ఎంత ముఖ్యమో, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు రావడం కూడా అంతే ముఖ్యం. కేవలం తనిఖీల్లోనే కాకుండా విద్య, వైద్యం, గిరిజన సంక్షేమం, వ్యవసాయం, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతులు వంటి అన్ని రంగాల్లో భద్రాద్రి జిల్లాకు ఒక ప్రత్యేక అభివృద్ధి దిశను చూపించాలని ప్రజలు ఆశిస్తున్నారు.కాగా తనిఖీలతో అధికారులను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్.. సమగ్ర అభివృద్ధితో జిల్లాపై తనదైన ముద్ర ఎప్పుడు వేస్తారన్నదే ఇప్పుడు జిల్లా ప్రజల్లో చర్చనీయాంశంగా ఉంది.

పాపిడిగూడెంలో రోడ్డు పనులు వేగవంతం

ఉప సర్పంచ్ జోషి కులకర్ణి గారి ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన

పనులు - వార్డు మెంబర్ లావణ్య గారి పర్యవేక్షణ



(మీడియా టుడే) నవంబర్ 7 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు

గత కొన్ని రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పాపిడిగూడెం గ్రామంలో రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయి, ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన ఉట్లపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ శ్రీ జోషి కులకర్ణి గారు వెంటనే స్పందించారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అధికారులతో మాట్లాడి జీజదీ యంత్రాలతో రోడ్డు మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు. తుఫాన్ కారణంగా కొట్టుకుపోయిన రోడ్డు పక్కన పడిన మట్టి, రాళ్లు, బురదను జీజదీ తో తొలగించి, రోడ్డును చదును చేసి తాత్కాలికంగా రాకపోకలకు అనుకూలంగా మారుస్తున్నారు. అలాగే శాశ్వతంగా నాణ్యమైన రోడ్డు వేసేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనులను వార్డు మెంబర్ శ్రీమతి లావణ్య గారు స్వయంగా దగ్గర ఉండి చూసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పనుల వద్దే ఉండి, పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన సూచనలు ఇస్తున్నారు. రోడ్డు లేక విద్యార్థులు, రైతులు, రోగులు పడుతున్న ఇబ్బందులు తొలగిపోతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంత వేగంగా స్పందించి పనులు చేపట్టిన ఉప సర్పంచ్ జోషి కులకర్ణి గారికి, వార్డు మెంబర్ లావణ్య గారికి గ్రామస్తులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. త్వరలోనే గ్రామంలో అన్ని రోడ్లు పూర్తిగా బాగుచేసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తామని ఉప సర్పంచ్ గారు తెలిపారు

ఆత్మకూరులో హాక సెంటర్ ప్రారంభం



ఆలేరు ఆర్సీ, నవంబరు08/ మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన హాక్ సెంటర్‌ను స్థానిక సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచి, రైతులు వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని తెలిపారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతుల సంక్షేమమే దేశ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఎంఎఓ) శ్రీనివాస్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జెనైకోడే నగేష్, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ నాతి రాజు గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే భిక్షపతి, స్థానిక వార్డు సభ్యులు గడ్డం సతీష్ గౌడ్, రాగటి మత్స్యగిరి గౌడ్, బూడిది శేఖర్ గౌడ్, ఎలగందుల సైదులు, బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బండారు సత్యనారాయణ, నాతి భిక్షపతి గౌడ్, మజ్జిగ రాంబాబు, కోరే లక్ష్మణ్, కోలా సత్తయ్యతో హక సెంటర్ యాజమాన్యం తో పాటు పలువురు రైతులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

నవంబరు15న నల్లగొండ జిల్లా ఎన్జీ కళాశాల మైదానంలో రైతు సంఘం జాతీయ మహాసభలు

బహిరంగ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రైతులు వ్యవసాయ కూలీలు

కార్మికులు కర్షకులు వేలాదిగా తరలిరండి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ పిలుపు



ఆలేరు ఆర్సీ, నవంబరు07/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లాభమోటకొండూరు మండలం శనివారం రోజు మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో సిపిఎం పార్టీ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ప్రపంచ గుర్తింపు పొందిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండలో మొట్టమొదటిసారిగా అఖిల భారత కిసాన్ సభ రైతు సంఘం 36వ రైతు జాతీయ మహాసభలు నవంబర్ 15 నుండి 18 వరకు జరుగుతున్నావని ఈ సందర్భంగా ఈనెల నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ ప్రదర్శన ఉంటుందని అట్టి గొప్ప బహిరంగ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా అన్నదాత రైతాంగం వేలాదిగా తరలిరావాలని సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభకు దేశ నలుమూలల నుండి 1500 మంది కాకలు తీరిన నాయకత్వం రైతు ఉద్యమ నేతలు ప్రతినిధులుగా వస్తున్నారని ఈ మహాసభలో ప్రధానంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుచున్నామని వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు వ్యవసాయ రంగంపై అవగాహన కలిగిన అనేక మంది మేధావులు పాల్గొంటున్నారని అన్నారు. ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు ప్రాణప్రదమైన ఎస్ ఎల్ బి సి సోరంగం పనులను త్వరగా పూర్తి చేయాలని మూసి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఆధునీకరణ కోసం పలు రకాల ఆందోళనలను చేయడం జరుగుతుందని మూసి నది పైన చెక్ డ్యామ్ ల నిర్మాణం చేపట్టి కరువు కాటకాలతో నీటిని పెంచడానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు. మార్కెట్లోకి గత 20, 25 రోజుల నుండి రైతులు తాము పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికైనా ధాన్యాన్ని కొనుగోలు వెంటనే చేపట్టాలని ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వాతావరణం ఎలినినో ప్రభావంతో బోర్లు బావులు ఎండిపోయి రైతాంగం పూర్తిస్థాయిలో నష్టపోయారని ప్రభుత్వ అధికారులు జిల్లా వ్యాప్తంగా వరి పంటను పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్య సమావేశంలో పాల్గొన్న నాయకులు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి బోలగాని జయరాములు మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

టీజేపు జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా



ఆలేరు ఆర్సీ, నవంబరు07/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బీబీనగర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత ఇళ్లు లేక అనేకమంది జర్నలిస్టులు అద్దె ఇళ్లలో నివసిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తూ సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహ పథకంలో ప్రాధాన్యత కల్పించి, వారి సొంత ఇంటి కలను సాకారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీజేపీ బీబీనగర్ మండల అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్, కార్యదర్శి మంచాల అనిల్, సభ్యులు ఇందిరాల శివాజీ, పాముకుంట్ల ఉషా కిరణ్, బింగి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను బిసి ఏ లో చేర్చకూడదు



ఆలేరు ఆర్సీ, నవంబరు07/మీడియా టుడే:

తెలంగాణ జిల్లాలో వెనుకబడిన కులాలలో బీసీఏ సీరియల్ నెంబర్ 9 గల జంగమ కులము అత్యంత వెనుకబడిన కులం. మా జంగమ కులంలో దరిదాపు 95% అర్చకులుగా మరియు పురోహితులుగా మరియు చిరు వ్యాపారులుగా జీవనం సాగిస్తున్నారు. మా కుటుంబ పిల్లలకు అన్యాయం చేయకుండా ముదిరాజులను నా బీసీఏ కులంలో చేర్చితే మాకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. మా పిల్లల భవిష్యత్తు మీద ఈ గవర్నమెంట్ పొట్ట కొట్టినట్టు అవుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు పెద్ద మఠం శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బిసి ఏ కులాల్లో ముదిరాజులను చేర్చడం వల్ల బీసీఏ లో ఉన్న అన్ని కులాలకు పెద్ద ఎత్తున అన్యాయం జరుగుతుంది. దీనిమీద సామాజిక వర్గం కూడా తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా కొన్ని ప్రభుత్వాలు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే ఆ నిర్ణయానికి వ్యతి రేకంగా దేశ ఉన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు కొట్టి వేసిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వల్ల ఇప్పటికే బీసీఏ కులాల్లో ఉన్న కులాలకు విద్యా రాజకీయ సామాజిక రంగాల్లో మరియు ఇతర రంగాల్లో అన్యాయం జరిగే అవకాశం ఉందని మఠం శివ ప్రసాద్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా జంగమ సమాజం అధ్యక్షుడు పెద్ద మఠం శంకరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు,సూచన లు సరైనవి కావని అన్నారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వెనుకకు తీసుకోకపోతే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బీసీఏ కుల సంఘాలు ఏకమై బీసీఏ కులాల హక్కుల కోసం వారి పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మఠం శివప్రసాద్,పత్రి మఠం ప్రవీణ్,గాండ్ల మఠం శాంతయ్య,పెరిక మఠం నీలయ్య,కురుమ మఠం పండితారాధ్య,పెద్దమఠం విశ్వరాజ్య,
గౌండ్ల మఠం సోమయ్య,గౌండ్ల మఠం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గడాల శ్రీనివాస్



ఆలేరు ఆర్సీ, నవంబరు07/మీడియా టుడే:

జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గడాల శ్రీనివాస్ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకోవడం జరిగింది. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది. జనసేన పార్టీ కార్యకర్తలు జిల్లా నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా జనసేన పార్టీ కమిటీ తరఫున ఘన స్వాగతం పలకడం జరిగింది. రానున్న ఎమ్మెల్సీ పట్టపద్రుల ఎలక్షన్ లో విజయం సాధించవలసిందిగా కోరుతూ ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని జనసేన పార్టీ కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడాల శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మిర్యాల రామకృష్ణ యాదాద్రి భువనగిరి జిల్లా పిఓసి సభ్యులు పల్లపు మహేష్, మామిడాల రమేష్,జూకంటి రాజేష్,కలనుకోట ప్రశాంత్, ఆరే రాజేష్,ఉట్కూరి సంతోష్ కుమార్,బెల్లంకొండ నరేష్, చూడబోయిన రాజు,తదితర నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలనలో మహిళల పాత్రపై పురుషులకు అవగాహన శిక్షణ కార్యక్రమం

ఆలేరు ఆర్సీ,నవంబరు07/మీడియా టుడే:



మహిళా సాధికారత, ప్రభుత్వ పాలనలో మహిళల భాగస్వామ్యం, లింగ సమానత్వం మరియు బాలల హక్కులపై పురుషులకు అవగాహన కల్పించేందుకు సరస్వతి ఎడ్యుకేషనల్ సొసైటీ (ఎస్ ఈ ఎస్), నీడ్స్ ఎన్జీవోల ఆధ్వర్యంలో బోస్కో సేవా కేంద్రం, హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహిస్తున్న 'వీ లీడ్ ' ప్రాజెక్టులో భాగంగా శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య (వెలుగు)భవనంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి, చిన్న కందుకూరు, మహబూబ్‌పేట గ్రామాలతో పాటు ఆత్మకూరు (ఎం)మండలంలోని రాయిపల్లి, సర్వేపల్లి,తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 35 మంది పురుషులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో ప్రభుత్వ పాలనలో మహిళల పాత్ర, స్థానిక సంస్థల నిర్ణయాత్మక ప్రక్రియల్లో మహిళల భాగస్వామ్యం, మహిళా సాధికారత, జెండర్ ఈక్వాలిటీ(లింగ సమానత్వం), బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం, కుటుంబం నుంచి గ్రామస్థాయి పాలన వరకు మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, లింగ వివక్షను తొలగించడంలో పురుషుల బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమానికి సరస్వతి ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ వేల్పుల సోమనరసయ్య, నీడ్స్ ఎన్జీవో డైరెక్టర్ కానుగంటి శ్రీశైలం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రీజినల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన అంబేద్కర్ హాజరయ్యారు. స్టేట్ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఏ. శిరీష శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ లోడి శంకర్ గౌడ్, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు, నీడ్స్ ఎన్జీవో అధ్యక్షులు కోరే భిక్షపతి, కురుమ సంఘం అధ్యక్షులు కోరే లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. మహిళా సాధికారత సాధించాలంటే మహిళలతో పాటు పురుషుల ఆలోచనా విధానంలోనూ మార్పు రావాలని, సమానత్వం, గౌరవం, భాగస్వామ్యంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

ఆపదలో ఉన్న మిత్రుడికి భరోసా



ఆలేరు ఆర్సీ, నవంబరు07/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు ప్రాణ స్నేహితుడంటే కష్టసుఖాల్లో తోడుగా నిలిచేవాడే అని మరోసారి నిరూపించారు. అనారోగ్యంతో బాధపడుతున్న తమ స్నేహితుడు కొండపల్లి సాంబను 10 వ తరగతి బ్యాచ్ మిత్రులందరూ పరామర్శించారు. ఈ సందర్భంగా సాంబ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబానికి ధైర్యం చెప్పారు. అంతేకాకుండా, వైద్య ఖర్చుల నిమిత్తం స్నేహితులందరూ కలిసి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి, మొత్తం యాభై వేల రూపాయలు నగదును సాంబ కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తమ మిత్రుడికి అండగా నిలిచిన ఈ పూర్వ విద్యార్థుల బృందం చొరవను గ్రామస్థులు, స్థానికులు ఎంతో అభినందించారు.

ఆత్మకూరు(ఎం),ఆలేరు మండలాల్లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న

మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ,నవంబరు07/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామం మధిర ఇప్పల గ్రామంలో వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాల్లో భాగంగా దర్గాలో నిర్వహించిన ఉర్సు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆలేరు మండల కేంద్రంలోని ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.శుక్రవారం రోజు ఆలేరు పట్టణంలో బీజనీ మధు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆలేరు బైపాస్‌లోని దర్గా వద్ద ఉర్సు కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,పట్టణ బీఆర్ఎస్ కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు బీజనీ మధు గొంగిడి సునిత మహేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, నవంబరు07/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పలు కుటుంబాలను పరామర్శించారు. (1)యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ కళ్లెం జహంగీర్ తండ్రి కళ్లెం రాజయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, గ్రామ సర్పంచ్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. (2)యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు చేపూరి సత్తిరెడ్డి అల్లుడు, ఆత్మకూరు పట్టణానికి చెందిన పాశం ప్రభాకర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్రిగూడెం గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. (3)చిన్న కందుకూరు గ్రామ సర్పంచ్ బొల్లారం లింగస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన బత్తిని సాయిని పరామర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీసా యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ,పలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భరోసా ఇచ్చారు.

ఆరుపదుల వయసులో 3000 కిలోమీటర్లు సైకిల్ ర్యాలీ

డ్రగ్స్ రహిత భారత దేశమే లక్ష్యంగా



ఆలేరు ఆర్సీ, నవంబరు07/మీడియా టుడే:

డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యంగా యువత, విద్యార్థి విద్యార్థులను చైతన్య పరుస్తూ 62 ఏళ్ల వయసులో హాయిగా పిల్లలతో గడపాల్సిన సమయంలో ఆంధ్రప్రదేశ్ భీమవరం నుండి ఢిల్లీ వరకు 3000 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని చేస్తున్న ఇందూరి విజయలక్ష్మి సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ అభినందించాల్సిందే! యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు శనివారం సైకిల్ ర్యాలీగా వచ్చిన విజయలక్ష్మికి ఆలేరులో యాదగిరిగుట్ట సిఐ శంకర్, ఎస్ హెచ్ ఓ ఉదయ్ కిరణ్, పోలీసులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ఆలేరులోని ఎస్సార్,విఆర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కల్పించారు. భీమవరంలో అక్టోబర్ 22న ప్రారంభించిన సైకిల్ ర్యాలీ డిసెంబర్ 10 వరకు ఆమె ఢిల్లీ చేరుకోనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి యువత మాత్రమే మంచి భారతదేశాన్ని నిర్మించగలరని 3000 కిలోమీటర్లు సైకిల్ రాని కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఎన్ని కిలోమీటర్లు చేశామన్నది ముఖ్యం కాదని ఎంతమంది విద్యార్థులను చైతన్యం చేసామన్నది ముఖ్యమని ఆమె తెలిపారు. డిజీపి సందీప్ సాండిలియా, ఈగల్ టీం సాకారంతో సైకిల్ ర్యాలీ కొనసాగిస్తున్నానని నషా ముక్త భారత్ "అమ్మ చెప్పితే వినకపోతే అమ్మమ్మ చెప్పిన వినరా" అనే స్లోగన్తో ఈ సైకిల్ ర్యాలీ కొనసాగిస్తున్నట్లు విజయలక్ష్మి తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం డ్రగ్స్ ను అరికట్టేందుకు 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారికి పారితోషకంతో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని భయపడాల్సిన అవసరం లేదని విజయలక్ష్మి వివరించారు. కార్యక్రమంలో ఎస్సార్, విఆర్ కళాశాలల యాజమాన్యం, టీచర్లు, విద్యార్థిని విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజం కోసం ఆమె ప్రతిజ్ఞ చేయించారు.

వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న పాత నేరస్థులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు.. ప్రస్తుత కార్యకలాపాలపై ఆరా

జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా నిరంతర ఆకస్మిక తనిఖీలు

తరచూ నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 07

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న పాత నేరస్థులపై జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి వేళల్లో పాత నేరస్థుల వద్దకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పాత నేరస్థులు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు, ఏం చేస్తున్నారు, వారి ప్రస్తుత కార్యకలాపాలు ఏమిటి, ఎవరితో సంబంధాలు కలిగి ఉన్నారు అనే విషయాలపై పోలీసులు ఆరా తీసి,తిరిగి నేరాలకు పాల్పడకుండా ముందస్తు చర్యలలో భాగంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవరైనా తిరిగి నేరాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్, ఆకస్మిక తనిఖీలు చేపడుతూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

చెరుకుమద్దతుధరరనుప్రకటించినమధుకాన్ షుగర్స్ 2026-27వ.సంవత్సరానికి టన్నుకు3.382.92




నేలకొండపల్లి నవంబర్ 7 మీడియా టుడే ప్రతినిధి

మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం చెరకు రైతుల సమావేశంలో జరిగింది. 2026-27చెరకు గానుగాడు సీజన్‌కు సంబంధించి టన్ను చెరకుధర3. 382. 92.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధర ప్రకారం టన్ను చెరకు ధర:రూ. 3,382. 92మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎం ఎస్ పి ఐ ఎల్) యాజమాన్యం ప్రకటించిన అదనపు ధర: రూ. 207. 082025-26 చెరకు నాటు సీజన్‌లో మొక్క పిలక తోటలకు ఇచ్చే రాయితీ కలుపుకొని టన్నుకు సగటు ధర: రూ. 210. 00పై మొత్తాలన్నింటినీ కలిపి, 2026-27 చెరకు గానుగాడు సీజన్‌కు కర్మాగారానికి సరఫరా చేసే టన్ను చెరకు ధరను రూ. 3,800. 00గా ప్రకటించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య మాట్లాడుతూ,గత రెండు సంవత్సరాలుగా కర్మాగారానికి తక్కువ మొత్తంలో చెరకు గానుగకు రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులుఎదురవుతున్నప్పటికీ, రైతుల కష్టసుఖాలు తమకు తెలుసునని, తాము కూడా రైతు కుటుంబం నుంచే వచ్చామని తెలిపారు. రైతు సోదరులందరూయాజమాన్యానికి సహకరిస్తూ అధిక విస్తీర్ణంలో చెరకు సాగు చేసి, కర్మాగారానికి అధిక మొత్తంలో చెరకు సరఫరా చేయాలని కోరారు. అలాగే, 2026-27 చెరకు గానుగాడు సీజన్‌కు సంబంధించి 16-11-2026న ముహూర్త కార్యక్రమం నిర్వహించి,19-11-2026 నుంచి చెరకు గానుగ ప్రారంభించాలని నిర్ణయించినట్లునామ కృష్ణయ్యతెలిపారు. ఈ సమావేశంలో చెరకు రైతులతో పాటు మధుకాన్ షుగర్స్ ఏవిపి కోటయ్య , డి జి ఎం(క్రేన్) అప్పారావు. ఏజి ఎం (హెచ్ ఆర్) నరేష్. రైతులు సూరపనేని రామకృష్ణ. తలసిల గోపి. నెల్లూరి భద్రయ్య.నలమాసు మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

హాలియా లో ఇచ్చిన మాట ప్రకారం 2వ వార్డులో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

నవంబర్ 7 మీడియా టుడే నల్లగొండ బ్యూరో





హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో దేవేందర్ ఇంటి నుంచి సుమంగళి ఫంక్షన్ హాల్ వరకు నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.వార్డు ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ పనులను చేపట్టడం జరిగింది.నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి గారి నాయకత్వంలో హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారి చొరవతో, 2వ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ--సైదులు గారి కృషితో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి .ప్రజల అవసరాలను గుర్తించి, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా కార్యరూపంలోకి తీసుకువస్తూ హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది అని ఇచ్చిన హామీల అమలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కుందూరు జయవీర్ రెడ్డి గారుఎ హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశం, ఫసియుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కాల మల్లారెడ్డి,పట్టణ బి.ఆర్.యస్ యూత్ మాజీ అధ్యక్షుడు. పడగోజు సైదాచారి, దేవేందర్, రాపోలు సంతోష్, అక్బర్, సతీష్ కుమార్,షఫీ,శ్రీనివాస్ రెడ్డి,రజినీకాంత్,మరియు వార్డ్ సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలఇళ్లలోపండుగ వెలుగులు నింపేందుకేనేడు పొంగులేటి పాలేరునియోజకవర్గ పర్యటన

నేలకొండపల్లి నవంబర్ 7 మీడియా టుడే ప్రతినిధి



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ వెలుగులు నింపేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రేపు (ఆదివారం) పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు.మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాల్లో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి బాణాసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకోనున్నారు.

పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం 8:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం కామంచికల్‌లో, 9:30 గంటలకు నేలకొండపల్లి మండలం కోరట్లగూడెంలో, 10:30 గంటలకు కూసుమంచి మండలం పాలేరులో జరిగే కార్యక్రమాలకు మంత్రి హాజరవుతారు. మూడు మండలాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మమేకమై వారి ఇళ్లలో దీపావళి సంబరాలను పంచుకోనున్నారు.ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులు!

తెల్లవారుజామున 3 గంటలకే మద్యం విక్రయాలు.. అధిక ధరలతో మందుబాబులకు బాదుడు

మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు.. పట్టించుకునే వారేరీ?



నారాయణఖేడ్: నారాయణఖేడ్ నియోజకవర్గంలో బెల్ట్ షాపుల దందా రోజురోజుకూ విస్తరిస్తోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ గ్రామాలు, పట్టణాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెల్లవారుజామున కోడి కూయకముందే, ఉదయం మూడు గంటల నుంచే మద్యం విక్రయాలు ప్రారంభిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.బెల్ట్ షాపుల నిర్వాహకులు నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ సామాన్యుల జేబులకు చిల్లులు పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కువ మొత్తంలో మద్యం విక్రయించాలనే పోటీలో సమయపాలన లేకుండా వ్యాపారం సాగిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ తమను ప్రశ్నించరనే ధీమాతోనే ఈ దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు బెల్ట్ షాపుల నియంత్రణలో ఎక్సైజ్ శాఖ అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తెల్లవారుజామునే మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు తనిఖీలు చేపట్టకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మామూళ్ల వ్యవహారమే ఈ నిర్లక్ష్యానికి కారణమా? అన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి నియోజకవర్గంలోని బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, తెల్లవారుజామున జరుగుతున్న అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని, అధిక ధరలకు మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

తానేదార్ పల్లిలో దేవుడి గుడి స్థలానికే ఎసరు

హనుమాన్ ఆలయ స్థలం ప్రైవేటు వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేశారంటూ ఆరోపణలు

అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని ఆర్అండ్ఆర్ కాలనీ నిర్వాసితుల డిమాండ్

గజ్వేల్ నవంబర్ 07(మీడియా టూ డే)



సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని ఆర్అండ్ఆర్ కాలనీలో హనుమాన్ ఆలయ స్థలం వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ముంపు గ్రామాల నుంచి పునరావాసం పొందిన ప్రజల ఆధ్యాత్మిక అవసరాల కోసం గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన హనుమాన్ ఆలయ స్థలాన్ని బైలంపూర్ ప్రాంతానికి చెందిన కొందరు ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారంటూ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.వందలాది కుటుంబాల విశ్వాసంతో ముడిపడి ఉన్న ఆలయ స్థలాన్ని ఇతరులకు ఎలా కేటాయిస్తారని అధికారులను ప్రశ్నిస్తున్నారు.రిజర్వాయర్ ముంపు కారణంగా తానేదార్ పల్లి తండా గ్రామాల నుంచి ఆర్అండ్ఆర్ కాలనీకి తరలివచ్చిన నిర్వాసితుల కోసం గతంలో హనుమాన్ ఎల్లమ్మ,దుర్గమ్మ ఆలయాల నిర్మాణానికి అధికారులు స్థలాలు కేటాయించారు.ఆలయాల నిర్మాణం కోసం పెద్ద ఆలయాలకు రూ.8 లక్షలు,చిన్న ఆలయాలకు రూ.2 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసి కాంట్రాక్టర్ల ద్వారా పనులు కూడా ప్రారంభించారు.అయితే ప్రభుత్వం మారిన అనంతరం నిధుల విడుదల నిలిచిపోవడంతో ఆలయ నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.ఐదేళ్లుగా తమ ఇష్టదైవాల ఆలయాలు పూర్తవుతాయని ఎదురుచూస్తున్న నిర్వాసితులకు తాజాగా స్థల వివాదం ఎదురుకావడం ఆందోళన కలిగిస్తోంది.ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎంఆర్ఓ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే హనుమాన్ ఆలయానికి కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.సుమారు 400 మంది ప్రజల ఆరాధన కోసం కేటాయించిన స్థలంపై ఇతరులకు హక్కులు కల్పించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకున్నారని అధికారులను నిలదీస్తున్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని కాలనీవాసులు కోరుతున్నారు.హనుమాన్ ఆలయం కోసం కేటాయించిన స్థలాన్ని తిరిగి కాలనీవాసులకు అప్పగించాలని రిజిస్ట్రేషన్లపై విచారణ జరిపి అవకతవకలు తేలితే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా మధ్యలో నిలిచిపోయిన ఆలయ నిర్మాణ పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి తమ ఆధ్యాత్మిక అవసరాలను తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల విశ్వాసానికి సంబంధించిన ఆలయ స్థల వివాదంపై జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.ఈ కార్యక్రమంలో తానేదార్ పల్లి తాండ గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

మృతదేహం గాలింపు నుంచి అంత్యక్రియల వరకు బాధిత కుటుంబం వెంటే భూక్య జంపన్న!



మీడియా టుడే

మూడు నెలల గర్భిణి భవానిని వరకట్నం కోసం హత్య చేయడం అత్యంత అమానవీయం.. నిందితుడికి కఠిన శిక్ష విధించాలి. నిందితుడైన బోడ నరేందర్ ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు అతడిని తక్షణమే పోలీసు శాఖ నుంచి తొలగించాలిగోదావరిలో భవాని మృతదేహం కోసం రెండు రోజుల పాటు సాగిన గాలింపులో స్థానిక పోలీసులతో కలిసి సహకారం.. మృతదేహం లభించినప్పటి నుంచి దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు భద్రాచలంలోనే ఉండి బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న. మీడియా టుడేములుగు జిల్లా ఏటూరునాగారం మండలానికి చెందిన భవానిని ప్రేమించి వివాహం చేసుకున్న అనంతరం వరకట్నం కోసం వేధిస్తూ, అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటనపై బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవితాంతం తోడుగా ఉంటానని నమ్మించి పెళ్లి చేసుకున్న వ్యక్తే వరకట్నం కోసం వేధించి ప్రాణాలు తీయడం అత్యంత అమానవీయమని అన్నారు.ఈ ఘటనలో మరో హృదయవిదారకమైన విషయం ఏమిటంటే.. భవాని మూడు నెలల గర్భిణి. తల్లి కావాలనే ఎన్నో ఆశలతో, కొత్త జీవితంపై ఎన్నో కలలతో ఉన్న ఆమెను కిరాతకంగా హత్య చేయడం అత్యంత విషాదకరమని అన్నారు. ఈ దారుణ ఘటనలో భవానితో పాటు ఆమె కడుపులో పెరుగుతున్న పసికందు కూడా ప్రాణాలు కోల్పోవడం రెండు ప్రాణాలను బలిగొన్న తీరని విషాదంగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కుటుంబం ఆశలను, ఒక తల్లి మాతృత్వపు కలలను ఈ ఘటన ఛిద్రం చేసిందని పేర్కొన్నారు.ఈ కేసులో నిందితుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ నరేందర్ కావడం మరింత బాధాకరమని అన్నారు. సమాజానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత కలిగిన పోలీసు శాఖలో పనిచేస్తున్న వ్యక్తే ఇలాంటి తీవ్రమైన నేరానికి పాల్పడటం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. పోలీసు యూనిఫాం ధరించిన వ్యక్తి చట్టాన్ని గౌరవించాల్సింది పోయి, ఇలాంటి ఘటనలో నిందితుడిగా ఉండటం పోలీసు వ్యవస్థపై ప్రజల్లో ఆందోళన కలిగించే అంశమని అన్నారు.భవానిని హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని ఒకరోజు తన ఇంట్లోనే ఉంచి, మరుసటి రోజు భద్రాచలం గోదావరి బ్రిడ్జి నుంచి నదిలో పడేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైన విషయాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయని అన్నారు. అనంతరం నిందితుడు పోలీసులకు లొంగిపోగా, గోదావరిలో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మూడు రోజుల పాటు సాగిన అన్వేషణ అనంతరం భవాని మృతదేహం లభించడం కుటుంబ సభ్యులకు తీరని విషాదాన్ని మిగిల్చింది.ఈ విషాద ఘటన గురించి తెలుసుకున్న వెంటనే భూక్య జంపన్న భద్రాచలం చేరుకున్నారు. మృతదేహం కోసం గాలింపు ప్రారంభమైనప్పటి నుంచి స్థానిక పోలీసు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రాత్రింబవళ్లు అన్వేషణలో తన వంతు సహకారం అందించారు. నాలుగు రోజుల పాటు సాగిన గాలింపు చర్యల్లో బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ వారి వెంటే ఉన్నారు. చివరకు భవాని మృతదేహం లభించిన తర్వాత కూడా అక్కడి నుంచి వెళ్లిపోకుండా, కుటుంబ సభ్యుల బాధలో పాలుపంచుకుంటూ దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు భద్రాచలంలోనే ఉండి అన్ని విధాలా సహకరించారు.ఒక ఆడబిడ్డను కోల్పోయిన కుటుంబం పడుతున్న బాధను దగ్గరుండి పంచుకుంటూ, ఆపద సమయంలో వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహకారం అందిస్తూ, కష్టకాలంలో వారు ఒంటరివారు కాదనే భరోసా కల్పించారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ..– నేరానికి పాల్పడిన ఏఆర్ కానిస్టేబుల్ నరేందర్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించి, పోలీసు శాఖ నుంచి తొలగించేలా కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.– కేసు విచారణను వేగవంతం చేసి, న్యాయస్థానం ద్వారా నిందితుడికి చట్టప్రకారం అత్యంత కఠినమైన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.– పోలీసు యూనిఫాం ధరించినంత మాత్రాన చట్టానికి ఎవరూ అతీతులు కారు. ఎంతటి హోదాలో ఉన్నా నేరానికి పాల్పడితే చట్టం ముందు సమానమే.– భవాని కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబానికి అవసరమైన అన్ని విధాలా అండగా నిలవాలి.– మహిళలపై వరకట్న వేధింపులు, గృహహింస, హత్యలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలి.ఒక కుటుంబానికి ఇలాంటి తీరని విషాదం ఎదురైనప్పుడు కేవలం పరామర్శలతో సరిపెట్టుకోకుండా, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.

ట్రస్మా మండల అధ్యక్షుడిగా పంతంగి భాస్కరాచారి



ఆలేరు ఆర్సీ,నవంబరు07/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణంలో నిర్వహించిన జిల్లా ట్రస్మా సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పంతంగి భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శిగా ఎల్లె తిరుమలరెడ్డి, కోశాధికారిగా కటికరెడ్డి దామోదర్ రెడ్డి ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా నామని భాస్కర్, పారుపల్లి విశ్వనాథ్, కార్యవర్గ సభ్యులుగా దిండు వినీల, బుగ్గ లావణ్య, లింగమూర్తి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగనం బోయిన సత్యనారాయణ, జిల్లా కోశాధికారి వంగూరు పాండు, గౌరవ అధ్యక్షుడు గాది సోమిరెడ్డి, ముఖ్య సలహాదారు డాక్టర్ మెరుగు మధు, జిల్లా నాయకులు మిర్యాల దుర్గాప్రసాద్, తుంగతుర్తి రంగారావు, శ్రవణ్ చారి సజీవ్ కుమార్ జూలూరు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల అభివృద్ధికి రూ.21.42 కోట్ల నిధులు

- పినపాక నియోజకవర్గంలో ఘాట్లు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యేాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక కృషి

మణుగూరు, నవంబర్ 7(మీడియా టుడే):



2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పినపాక నియోజకవర్గ పరిధిలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ద్వారా రూ.21.42 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక కృషి చేశారు.గోదావరి పుష్కరాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పుష్కర ఘాట్ల ఆధునీకరణ, స్నాన ఘట్టాల అభివృద్ధి, అవసరమైన మరమ్మతులు, రహదారుల నిర్మాణం, విస్తరణతో పాటు భక్తుల రాకపోకలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరయ్యాయి.పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టనున్నారు. పుష్కరాలకు ముందే పనులన్నీ పూర్తి చేయాలని, శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. భక్తులు సురక్షితంగా పుష్కర స్నానాలు ఆచరించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.ఈ నిధులతో పుష్కరాల సమయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు, భవిష్యత్తులోనూ స్థానిక ప్రజలకు ఉపయోగపడే శాశ్వత మౌలిక వసతులు సమకూరనున్నాయి. పుష్కరాల అభివృద్ధికి ముందస్తుగా భారీగా నిధులు మంజూరు కావడంపై స్థానిక ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ అధికారులు



మీడియా టుడే భువనగిరి నవంబర్ : 07

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని క్యాంప్ కార్యాలయంలో పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భువనగిరి డీఎస్పీ రవీందర్, బీబీనగర్ సీఐ సూర్యా నాయక్, భువనగిరి టౌన్ సీఐ వెంకటేశ్వర్లు, భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ అర్జునయ్య, రూరల్ ఎస్ఐ అనిల్ లు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకుండా కఠినంగా వ్యవహరించాలని, శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజలకు భద్రత, నమ్మకం కల్పించేలా పోలీసులు విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.

మీడియా టుడే కథనానికి స్పందన అక్రమ బోరు నీటి సరఫరాపై ఉక్కుపాదం!

కుషాయిగూడ చక్రిపురంలో అక్రమ నీటి సరఫరా పైప్‌లైన్ సీజ్

తహసీల్దార్ మతిన్ ఆదేశాలతో రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు

అక్రమ నీటి వ్యాపారం చేస్తే ట్యాంకర్లు కూడా సీజ్ చేస్తామని హెచ్చరిక

మీడియా టుడే,కాప్రా, నవంబర్ 07



కాప్రా మండల పరిధిలో అక్రమ బోరు నీటి సరఫరాపై మీడియా టుడేలో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. కాప్రా తహసీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు శనివారం కుషాయిగూడ పరిధిలోని చక్రిపురంలో అక్రమంగా బోరు నీటిని సరఫరా చేస్తున్న పైప్‌లైన్‌ను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత రెడ్డి సీజ్ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా అక్రమంగా బోరు నీటిని సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే నీటి ట్యాంకర్లను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై మీడియా కథనాలు అధికారుల దృష్టికి వెళ్లి చర్యలకు దారితీయడం గమనార్హం.

కొడంగల్ ప్రగతిని అడ్డుకుంటే ఊరుకోం: సీఎం రేవంత్ రెడ్డి

ఓట్ల కోసం కాకుండా.. రైతుల శాశ్వత ప్రయోజనాల కోసమే మా ప్రణాళికలు: మంత్రి తుమ్మల

అంతర్జాతీయ ప్రమాణాలతో కొడంగల్ ఇండస్ట్రియల్ హబ్: మంత్రి శ్రీధర్ బాబు

పాలమూరు బిడ్డ సీఎం కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం: స్పీకర్ గడ్డం ప్రసాద్

కోస్గి మీడియా టుడే నవంబర్ 07:



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం నుండి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో మూడు రోజుల భారీ పర్యటనను ప్రారంభించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ సహా పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఏది ఏమైనా ఇండస్ట్రియల్ కారిడార్ తెచ్చి తీరుతాం: సీఎం రేవంత్ రెడ్డిలగచర్ల ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఏది ఏమైనా సరే తెచ్చి తీరుతామని సీఎం స్పష్టం చేశారు. ప్రాంతీయ ప్రగతి కోసం రైతులు కొద్దిగా నష్టపోవాల్సి వచ్చినా, వారికి గత ప్రభుత్వం ఇచ్చిన దానికంటే మెరుగ్గా.. ఎకరాకు రూ. 20 లక్షల వరకు పరిహారం ఇస్తున్నామని తెలిపారు. కొడంగల్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్ నేతల ట్రాప్‌లో పడి రైతులు జైళ్లకు వెళ్లొద్దని సూచించారు. గతంలో చంద్రబాబు, కేసీఆర్ లాంటి వారు పాలమూరును దత్తత తీసుకుంటామని మోసం చేశారని, ఇప్పుడు ఈ “నేల పుత్రుడికి” అవకాశం వచ్చినప్పుడు అభివృద్ధి ఎందుకు చేసుకోకూడదని ప్రశ్నించారు. తాను ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా రాత్రింబగళ్లు కష్టపడుతున్నానని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.వికారాబాద్ జిల్లా హకీంపేట సభలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ పై సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ‘ఎల్ నినో’, కాళేశ్వరం, ప్రాణహిత–చేవెళ్లపై డిసెంబర్ లో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ ను కోరుతున్నా. కేసీఆర్, కేటీఆర్, హరీష్, వాళ్ల తాతలు, ముత్తాతలు ఎవరొచ్చినా అనుమతివ్వండి. వాళ్ల తాట తీసి తోళ్లు అసెంబ్లీ ముందు వేలాడదీస్తా. ముగ్గురూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు’ అని ఫైర్ అయ్యారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పాలమూరు జిల్లా అభివృద్ధి చెందుతుందని 2009 పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక నాయకుడు స్వర్గీయ మాజీ ఎంపీ విఠల్ రావును కాదని ప్రజలు కేసీఆర్‌ను గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విఠల్ రావు అత్యంత సౌమ్యుడని, కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో శ్రమించారని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ వస్తే తమ జీవితాలలో వెలుగులు నిండుతాయనే ఆశతోనే ఆనాడు ప్రజలు కేసీఆర్‌ను పార్లమెంటుకు పంపించామని రేవంత్ పేర్కొన్నారు.కేవలం ఎన్నికల లబ్ధి కోసం పథకాలు పెట్టం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతాము ప్రతిపక్షాల లాగా కేవలం ఎన్నికల లబ్ధి కోసమే “టింగు టింగు” అంటూ ఫోన్లలో మెసేజ్‌లు వచ్చేలా తాత్కాలికంగా డబ్బులు వేసే రకం కాదని బీఆర్ఎస్, కేసీఆర్‌లపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చేలా ప్రణాళికలు చేస్తోందని, కేవలం ఓట్ల కోసమే పథకాలను వాడుకోమని స్పష్టం చేశారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వచ్చే పంటలను సాగు చేయాలని, పెట్టుబడి నష్టపోకుండా ఉండేందుకు మార్కెట్ డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు.స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు: మంత్రి శ్రీధర్ బాబుకొడంగల్, లగచర్ల ప్రాంతాలను కేవలం సాధారణ పారిశ్రామిక ప్రాంతాలుగా కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కారిడార్‌గా మారుస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు. ఇక్కడ ఏర్పాటు చేయబోయే పరిశ్రమల ద్వారా స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. పరిశ్రమల స్థాపనకు రైతులు, ప్రజలు సహకరించాలని, అభివృద్ధి జరిగితేనే ఈ వెనుకబడిన ప్రాంతం బాగుపడుతుందని పేర్కొన్నారు.అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా సహకరించాలి: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నేల పుత్రుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కొనియాడారు. రూ. 9,100 కోట్లతో కొడంగల్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సీఎం చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజాప్రతినిధులంతా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు.

వర్ధన్నపేట మున్సిపల్ నూతన కమిషనర్ గా జి. అజయ్.

మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్.

పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై చర్చ.

వర్ధన్నపేట నవంబర్ 7 మీడియా టుడే



వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. అజయ్ శనివారం మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సారంగపాణి నూతన కమిషనర్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై చర్చించారు.వర్ధన్నపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ మెరుగైన పౌర సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

పాడి గేదెల పంపిణీతో ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దాడి శివ



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

నిరుపేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించి,వారిని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఇందులో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సహకారంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన పాడి గేదెలను శాయంపేట(హ) గ్రామానికి చెందిన లబ్ధిదారులు కొంగర మానస, ప్రణేష్‌లకు అందజేయడం జరిగింది.శనివారం గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన రెండు పాడి గేదెలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పాడి పరిశ్రమ ద్వారా కుటుంబాలకు నిరంతర ఆదాయం లభించే అవకాశం ఉంటుందని, ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు పాడి గేదెలను సద్వినియోగం చేసుకొని ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ, గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జూల రమేష్, మాజీ ఎంపీటీసీ కాగిత బిక్షపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముంత ప్రకాశ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొంగర హరీష్, వార్డు సభ్యులు సుధమళ్ళ పవన్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి మున్సిపాలిటీలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే.. మూడేళ్లు కావస్తున్నా అభివృద్ధి జాడేది సీఎం గారు?: బీఆర్ఎస్ నాయకుడు వెంకట నరసింహులు

కోస్గి మీడియా టుడే నవంబర్ 7:



కోస్గి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని, “ఎక్కడ వేసిన గొంగడి అక్కడే” అన్న చందంగా స్థానిక పరిస్థితి తయారైందని మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వెంకట నరసింహులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ పరిధిలోని కోస్గి మున్సిపాలిటీతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా పాలన, అభివృద్ధి దారుణంగా విఫలమయ్యాయని విమర్శించారు.మున్సిపాలిటీలో పేద, ధనిక తేడాలతో కూల్చివేతలు సాగుతున్నాయని ఆయన ఆరోపించారు. లేని వారి ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తూ, అండదండలు ఉన్న వారి ఇళ్లను మాత్రం అలాగే వదిలేస్తున్న వివక్షపూరిత వాతావరణం ఇక్కడ కనిపిస్తోందని మండిపడ్డారు.సరిగ్గా మరో నెల గడిస్తే ప్రభుత్వం వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా, ప్రజలకు కంటికి కనిపించే అభివృద్ధి ఎక్కడా జరగలేదని వెంకట నరసింహులు ధ్వజమెత్తారు. స్థానికంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, ప్రజలకు అవసరమైన ఏ ఒక్క అభివృద్ధి పనీ ముందుకు సాగడం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అభయహస్తాలు, హామీలు ఏమయ్యాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు.“ముఖ్యమంత్రి గారు.. సభలకు వచ్చి మైకుల ముందు గప్పాలు కొట్టి వెళ్లడం కాదు.. కోస్గి ప్రజల మధ్యకు వచ్చి ఇక్కడి సమస్యలకు సమాధానం చెప్పాలి” అని వెంకట నరసింహులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మాటలు కట్టిపెట్టి, చేతల్లో అభివృద్ధి చూపించాలని, నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను వెంటనే తీర్చాలని ఆయన హితవు పలికారు.

రోళ్ళకల్, నారాయణపురం మీదుగా మరో ఆర్టీసీ బస్సు నడిపేందుకు హామీ.

దీపావళి తర్వాత బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.

డిపో మేనేజర్ ధరం సింగ్




పర్వతగిరి నవంబర్ 7, మీడియా టుడే,

పర్వతగిరి మండలం, రోళ్లకల్, నారాయణపురం గ్రామాల మీదుగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నారం షరీఫ్‌కు మరో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ హన్మకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ ధరం సింగ్‌ను దేవి మంగ్యానాయక్, పీపో ఏడీసీ షెడ్యూల్ వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రస్తుతం హనుమకొండ నుంచి అన్నారం షరీఫ్‌కు నాలుగు బస్సులు నడుస్తున్నాయని, వాటిలో మరో బస్సును రోల్లకల్ నారాయణపురం గ్రామాల మీదుగా నడిపించాలని వారు డిపో మేనేజర్‌ను కోరారు. ఈ మార్గంలో బస్సు సౌకర్యం కల్పిస్తే ఆయా గ్రామాల ప్రజలతో పాటు అన్నారం షరీఫ్‌కు వచ్చే భక్తులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని వివరించారు.వారి విజ్ఞప్తిపై స్పందించిన డిపో మేనేజర్ ధరం సింగ్ రూట్ మ్యాప్ తెప్పించి పరిశీలించిన అనంతరం దీపావళి తర్వాత అదనపు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు.


యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడేనవంబర్ 07’రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా దీపాలు వెలిగించి లక్ష్మీదేవికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాముఖ్యతను వివరించారు.దీపావళి పండుగను కాలుష్య రహితంగా జరుపుకోవాలని సూచించారు.పండుగ సందర్భంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను వివరించారు. అనంతరం విద్యార్థులు పాఠశాల మైదానంలో దీపావళి పండుగను పురస్కరించుకొని పలు భంగిమల ఆకారంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి. సురేష్,అకాడమీ డైరెక్టర్ జెవిఎన్ఎస్ మణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో ఘనంగా సదర్ పండగ ఉత్సవాలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7



హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో ఘనంగా సదర్ పండగ ఉత్సవాలుముఖ్యఅతిథిగా హాజరైన మంత్రిపొన్నంప్రభాకర్,దీపావళి సందర్భంగా అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ముల్కనూరులో ఘనంగా సదర్ ఉత్సవాలు జరుగుతున్నాయి.సదర్ ఉత్సవాల సందర్భంగా యాదవ సోదరులకు శుభాకాంక్షలు ఇటీవల ఇందిరా పార్క్ వద్ద అంజన్ కుమార్ యాదవ్ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చాలా ఘనంగా సదరుత్సవాలు జరిగాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు బీ,హార్ మాజీ ఉప ముఖ్యమంత్రి ఉ,త్తరప్రదేశ్ నేతలు ఆ కార్యక్రమంలోపాల్గొన్నారు.జై యాదవ్ జై మాధవ.. నినాదంతో మన సంస్కృతిసాంప్రదాయాలకు అనుగుణంగా యాదవ సోదరులు దీపావళి పండుగ సందర్భంగా ఈ సదరు ఉత్సవాలు జరుపుకుంటారు.వ్యవసాయంలో పాడిపంటలు పశు సంపద రెండు సమానంగా అభివృద్ధి చెందాలని సదర్ పండగ ద్వారా పశుసంపదవు పూజ చేసి దున్నలకు అలంకరణ చేసుకొని వాటిని గౌరవించుకునే సాంప్రదాయం సదరు ఉత్సవాలు మన సాంప్రదాయాలకు ఆచారాలకు గ్రామీణ పండగ మనల్ని ఎలా గౌరవించుకుంటామో పశుసంపదను కూడా అదే విధంగా గౌరవించుకునే సాంప్రదాయం ఉంది.ఈ సందర్భంగా యాదవ సోదరులకు శుభాకాంక్షలు..

రామన్నపేట మండల సర్వసభ్య సమావేశంలో ఎల్ నినో పై కీలక హెచ్చరిక

నీటిని ఆదా చేసుకోండి - మెట్ట పంటలకే ప్రాధాన్యత ఇవ్వండి

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్ వేముల వీరేశం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, నవంబర్ 07: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి సమీక్షా సమావేశం (సర్వసభ్య సమావేశం) ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై,సమావేశానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండబోతుందని, దీనిపై అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు ముందు నుంచే అప్రమత్తంగా ఉండాలని గట్టిగా సూచించారు.

నీటి ఎద్దడి - ఆదా చేయాల్సిన అవసరం

రామన్నపేట మండలంలో మూసీ పరివాహక గ్రామాలు తప్ప మిగిలిన గ్రామాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే అవకాశం ఉందని ఆయన తెలిపారు.ముఖ్యంగా సర్నేనిగూడెం,వెల్లంకి, సిరిపురం, కొమ్మాయిగూడెం, రామన్నపేట,జనంపల్లి, ఇస్కిల్లా,కక్కిరేణి, ఉత్తటూరు గ్రామాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంటుందని హెచ్చరించారు.మండల వ్యాప్తంగా ఉన్న నీటి ట్యాంకులు,చెరువుల్లో ఉన్న నీటిని ఎంతో జాగ్రత్తగా,ఆదా చేసుకోవాలని,ప్రతి చుక్క నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సాగులో మార్పు - మెట్ట పంటలకు ప్రాధాన్యత

రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సాగు విస్తీర్ణం చేసుకోవాలని, ఎక్కువగా మెట్ట పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి వినియోగం ఎక్కువగా ఉండే పంటలకు దూరంగా ఉండాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు కాదు

ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు కాదని, కొంతమంది కావాలని అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. ఇది ప్రపంచవ్యాప్తంగా పసిఫిక్ మహాసముద్రంపై ఏర్పడిన వేడి గాలుల వల్ల ఏర్పడిన ఎల్ నినో ప్రభావమని, ప్రపంచవ్యాప్తంగా దీని ప్రభావం తీవ్ర స్థాయిలో ఉంటుందని తెలిపారు. మహారాష్ట్రలో కూడా ఒక రోజు నీటి హాలిడే ఇస్తున్నారని గుర్తు చేశారు.

అధికారుల పై ఆగ్రహం:

అధికారులు సమావేశానికి వారి శాఖల జూనియర్ అసిస్టెంట్లను, ఆ శాఖలకు సంబంధించిన ఎవరైనా ఒకరిని,అటెండర్లను పంపించడం సరికాదని, ఇది ప్రజల పట్ల నిర్లక్ష్యమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు అందించాలని ప్రత్యేక అధికారి రాఘవరెడ్డిని ఆదేశించారు.అధికారులు నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే పనిచేయాలని,ప్రతి అంశంపై క్షుణ్ణంగా పరిజ్ఞానం కలిగి ఉండాలని,రాబోయే పరిస్థితులను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

దీపావళి శుభాకాంక్షలు - ఇందిరమ్మ ఇండ్లు

రామన్నపేట మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మండల వ్యాప్తంగా పూర్తి చేసుకున్న లబ్ధిదారులు తమ కొత్త ఇండ్లలో దీపాలు వెలిగించి పండుగ జరుపుకోవాలని, అందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కే. రాఘవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బిక్షంరెడ్డి, రామన్నపేట ఎంపీడీఓ ఏ. రాములు,ఎంపీఓ ఎండి రఫీ,ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి,ఏవో ఎజాజ్ అలీ ఖాన్, ఎంఈఓ సురేందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ అశ్విని కుమార్,ఆర్ అండ్ బి శాఖ సురేష్, పంచాయతీరాజ్ డిఈ, కరెంట్ ఏఈ కోటేశ్వరరావు,ఏపీఓ వెంకన్న,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.సర్పంచుల ఫోరం ఉప సర్పంచ్ కోళ్ల రామకృష్ణ, ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్, బోగారం గ్రామ సర్పంచ్ కోకునూరు సాయికుమార్ గౌడ్,కుంకుడు పాముల గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్, మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకన్న,దుబ్బాక గ్రామ సర్పంచ్ గట్టు నరసింహ, సూరారం గ్రామ సర్పంచ్ బమ్మిడిక శీను,సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, ఎన్నారం గ్రామ సర్పంచ్ వెలగపూడి జనని నర్సింగరావు,జనంపల్లి గ్రామ సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి, తుర్కపల్లి గ్రామ సర్పంచ్ చల్ల వరలక్ష్మి పిచ్చిరెడ్డి, బాచుప్పల సర్పంచ్ మాధవి,కొత్తగూడెం గ్రామ సర్పంచ్ బద్దం యాదమ్మ యాదగిరి,నిధాన్ పల్లి గ్రామ సర్పంచ్ నారపాక మాధవి,ఇస్కిల్ల గ్రామ సర్పంచ్ పైళ్ల చందన వెంకటరెడ్డి, సర్నేనిగూడెం గ్రామ సర్పంచ్ స్వామి, కక్కిరేణి గ్రామ సర్పంచ్ చిల్లా మధురవేణి సురేష్, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖర్చు తగ్గిద్దాం.. కాలుష్యం తగ్గిద్దాం.. ఆయుష్షు పెంచుదాం!

దీపావళి వేడుకల్లో బాణసంచా వినియోగాన్ని తగ్గిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం!

పొగతో కలుషితమవుతున్న గాలి.. శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు.. యువత, ప్రజలు పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలి!

మీడియా టుడే, ఏటూరునాగారం:

దీపావళి పండుగ అంటే దీపాల వెలుగులు, ఆనందాలు, కుటుంబ సభ్యుల కలయిక. అయితే పండుగ వేళ అధికంగా బాణసంచా కాల్చడం వల్ల వాతావరణంలో కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. క్షణిక ఆనందం కోసం వేలాది రూపాయలు బాణసంచాపై ఖర్చు చేయడం కంటే ఆ డబ్బును కుటుంబ అవసరాలకు, పిల్లల భవిష్యత్తుకు ఉపయోగిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.బాణసంచా కాల్చడం వల్ల వెలువడే పొగ, దుమ్ము, హానికరమైన రసాయనాలు గాలిలో కలుస్తున్నాయి. పెద్ద శబ్దాలు వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారికి ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అంతేకాకుండా పక్షులు, మూగజీవాలు కూడా భయాందోళనలకు గురవుతున్నాయి. బాణసంచా వల్ల ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదాలు, కాలిన గాయాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి.

ఆడంబరాలకు దూరంగా.. ఆరోగ్యానికి దగ్గరగా!

దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవడంలో తప్పులేదు. కానీ పర్యావరణానికి హాని కలిగించే విధంగా అధికంగా బాణసంచా వినియోగించడం తగ్గించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలి.బాణసంచాపై అనవసర ఖర్చులు తగ్గించుకొని ఆ మొత్తాన్ని పేద విద్యార్థుల చదువులకు, సేవా కార్యక్రమాలకు వినియోగిస్తే సమాజానికి మేలు జరుగుతుంది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి మంచి అలవాట్లను పాటించాలి.

ఏటూరునాగారం ప్రజలకు విజ్ఞప్తి!

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల ప్రజలు ఈ దీపావళిని పర్యావరణహితంగా జరుపుకోవాలి. బాణసంచా వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి, చిన్నారులు మరియు వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. పండుగ ఆనందం ఇతరులకు ఇబ్బందిగా మారకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి.మన డబ్బు ఆదా కావాలి.. మన గాలి స్వచ్ఛంగా ఉండాలి.. మన ప్రకృతి పచ్చగా ఉండాలి.. మన ఆరోగ్యం పదిలంగా ఉండాలి!మన నినాదం ఒక్కటే..ఖర్చు తగ్గిద్దాం.. బాణసంచా తగ్గిద్దాం.. కాలుష్యం నియంత్రిద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.. మనిషి ఆయుష్షు పెంచుదాం! పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం మనందరి కర్తవ్యం!



కాళేశ్వరం కూలేశ్వరం కాదు.తెలంగాణ సాగునీటి అవసరాలకు కాళేశ్వరం అత్యంత కీలకం

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్.



మానకొండూరు (మీడియా టుడే న్యూస్) నవంబర్ 7.

అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులను వెంటనే ప్రారంభించాలి -- రాబోయే నీటి సంక్షోభాన్ని నివారించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.తెలంగాణలో రాబోయే నీటి సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులను ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.మానకొండూర్‌లోని జి.వి. రామకృష్ణారావు నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని, మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులను వచ్చే ఏడాది జూన్ 28 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినట్లు పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రస్తావించారు. ఈ మరమ్మతులు త్వరగా పూర్తిచేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పుడు, గత మూడు సంవత్సరాలుగా ఎందుకు జాప్యం చేసిందని ప్రశ్నించారు.ఎన్ డి ఎస్ ఏ నివేదిక పేరుతో కాలయాపన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్ డి ఎస్ ఏ నివేదికను సాకుగా చూపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో కాలయాపన చేసిందని వినోద్ కుమార్ ఆరోపించారు. చీణూూ తన తుది నివేదికలో రాష్ట్ర ప్రభుత్వమే ప్రాజెక్టుకు యజమాని అని, అవసరమైన మరమ్మతులపై నిర్ణయం తీసుకుని చర్యలు చేపట్టాలని సూచించిందని తెలిపారు. నివేదిక అందిన తర్వాత కూడా రెండేళ్లపాటు ప్రభుత్వం ఎందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు.నీటి సంక్షోభం ముంచుకొస్తున్నా ప్రభుత్వానికి ముందుచూపు లేదునవంబర్ నుంచి జూన్, జూలై వరకు వర్షాలు లేకుండా ఉండే పరిస్థితుల్లో తెలంగాణలో తాగునీరు, సాగునీటి అవసరాలను ఎలా తీర్చాలనే దానిపై ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ నాయకత్వం గత ఆరు నెలలుగా హెచ్చరిస్తోందని తెలిపారు.ముఖ్యంగా పూర్వ కరీంనగర్ జిల్లాతో పాటు వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, నిజామాబాద్ జిల్లాల ప్రజలు, రైతులు నీటి కొరతను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీరు, సాగునీరు మాత్రమే కాకుండా ప్రజల నిత్యావసరాలకు కూడా నీటి కొరత ఏర్పడే పరిస్థితి రావచ్చని హెచ్చరించారు.కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద కాఫర్ డ్యామ్ నిర్మించాలి.కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద తక్షణమే కాఫర్ డ్యామ్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మట్టి లేదా ఇసుకతో తాత్కాలిక కట్ట నిర్మించడం ద్వారా వర్షాకాలంలో వచ్చే నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని, ఇందుకు సుమారు రూ.60--70 కోట్ల వ్యయం అవుతుందని ఇంజనీర్లు సూచించినట్లు తెలిపారు .అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పూర్తి స్థాయిలో నింపాల్సిన అవసరం లేకుండా, సాంకేతికంగా సురక్షితమైన స్థాయిలో నీటిని నిల్వ చేసి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు, అక్కడి నుంచి అన్నపూర్ణ, రంగనాయకసాగర్ ద్వారా హైదరాబాద్ నగరానికి తాగునీటిని అందించే అవకాశాలను కూడా ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యతపై గతంలోనే అభ్యంతరాలు తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యతపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే సెంట్రల్ వాటర్ కమిషన్ ప్రశ్నలు లేవనెత్తిందని వినోద్ కుమార్ గుర్తుచేశారు. తుమ్మిడిహెట్టి నుంచి కాళేశ్వరం వరకు సుమారు 116 కిలోమీటర్ల పరిధిలో ప్రాణహిత నదిలో అనేక ఉపనదులు, వాగులు కలుస్తాయని, ఈ ప్రాంతంలోని నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకునే మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు.తెలంగాణ భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు తప్పనిసరని, కాళేశ్వరం ప్రాజెక్టు ఆ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిందని పేర్కొన్నారు.గోదావరి నదిపై తెలంగాణలో ఆరు ప్రాజెక్టులు నిర్మించాం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో సుమారు 500 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ, ప్రధానంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మాత్రమే నిర్మించారని వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ, సమ్మక్క--సారక్క సీతారామ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిందని వివరించారు.దేవాదుల ప్రాజెక్టుకు సమ్మక్క--సారక్క బ్యారేజీ ద్వారా నీటిని ఎత్తిపోసుకునే అవకాశం కలిగిందని, గత ప్రభుత్వాలు గోదావరి జలాల వినియోగానికి అవసరమైన మౌలిక సదుపాయాలను తగిన స్థాయిలో అభివృద్ధి చేయలేదని విమర్శించారు.రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలి కాళేశ్వరం ప్రాజెక్టును గతంలో ‘కూలేశ్వరం’ అంటూ విమర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే ప్రాజెక్టు బ్యారేజీల మరమ్మతులను చేపట్టాల్సిన అవసరాన్ని అంగీకరించారని వినోద్ కుమార్ వ్యాఖ్యానించారు. రాజకీయ విమర్శలు, వ్యక్తిగత కక్షలకు అతీతంగా తెలంగాణ ప్రజల తాగునీరు, సాగునీటి ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులను వెంటనే ప్రారంభించి, కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద కాఫర్ డ్యామ్ నిర్మాణానికి ఆదేశాలు జారీ చేసి, రాబోయే వేసవిలో ప్రజలకు నీటి ఇబ్బందులు రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాళేశ్వరం కూలేశ్వరం కాదు.. తెలంగాణ నీటి అవసరాలకు అత్యంత కీలకమైన ప్రాజెక్టు కూలేశ్వరం కాదు కాళేశ్వరం అని ఆయన స్పష్టం చేశారు.విలేకరుల ఈ సమావేశంలో పాల్గొన్నవారు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జి.వి. రామకృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రమేష్, నాగి శేఖర్, పలువురు సర్పంచులు, పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య పిలుపు

బహిరంగ సభ జయప్రదంకై రామన్నపేటలో బైక్ ర్యాలీ

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 07 రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం రైతాంగ సమస్యల పరిష్కారం,వ్యవసాయ రంగ పరిరక్షణ,రైతుల హక్కుల సాధన కోసం అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 15న నల్లగొండలో నిర్వహించనున్న 36వ జాతీయ మహాసభల బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు.జాతీయ మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలనే లక్ష్యంతో శనివారం రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు.రైతులకు గిట్టుబాటు ధరలు, పంటలకు మద్దతు ధరల చట్టబద్ధత,సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు వ్యవసాయ కార్మికులకు ఉపాధి,కనీస వేతనాలు కల్పించాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేసే ఈ జాతీయ మహాసభలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని పేర్కొన్నారు.



రైతులు, కూలీలు, ప్రజాసంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నల్లగొండకు తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బోయిని ఆనంద్, గన్నేబోయిన విజయభాస్కర్, నాయకులు కందుల హనుమంతు,ప్రజాసంఘాల నాయకులు బావండ్లపల్లి బాలరాజు, తొలుపునూరి శ్రీనివాస్,నీల అయిలయ్య,గంటెపాక శివ కుమార్,మేడి ముకుంద,దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహ,అవనగంటి నగేష్,తాళ్లపల్లి జితేందర్,శానగొండ వెంకటేశ్వర్లు,మెట్టు శ్రవణ్,పుట్టల ఉదయ్ కుమార్,జోగుల శ్రీనివాస్,అవనగంటి శ్రీనివాస్,రైతులు, యువకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం నవంబర్ 8, 2026

పెళ్లి పత్రిక ఇచ్చేందుకు వచ్చి.. గాంధారిలో యువతి దారుణ హత్య!

ఇటీవలే నిశ్చితార్థం.. ఇంతలోనే విగతజీవిగా మృతి

అంగడి బజార్ సెల్ టవర్ వద్ద మృతదేహం లభ్యం

తీవ్ర శోకసంద్రంలో కుటుంబ సభ్యులు,



కామారెడ్డి జిల్లా, నవంబర్ 07 (గాంధారి మండలం); మీడియా టుడే



త్వరలో పెళ్లి పీటలు ఎక్కాల్సిన ఒక యువతి, అమ్మమ్మకు వివాహ పత్రిక ఇచ్చేందుకు సంతోషంగా వచ్చి దారుణ హత్యకు గురైన సంఘటన కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కొన్ని రోజుల క్రితం వరకు పెళ్లి సంబరాలతో కళకళలాడిన ఆ ఇంట్లో ఒక్కసారిగా శోకసంద్రం అలుముకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం:గాంధారి మండలంలోని అంగడి బజార్ సెల్ టవర్ వద్ద నివాసముండే సిక్కు మతానికి చెందిన ఆర్తి కౌర్ (19) అనే యువతి జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివసిస్తోంది. ఇటీవల ఆమెకు వివాహం నిశ్చయమైంది. ఈ క్రమంలో గాంధారిలోని అమ్మమ్మకు పెళ్లి పత్రిక ఇవ్వడానికి వచ్చి శుక్రవారం అర్ధరాత్రి ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి బయటకు వెళ్ళింది. శనివారం ఉదయం ఆమె ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన బంధువులు, స్థానికులు చుట్టుపక్కల గాలించారు. ఈ క్రమంలో సెల్ టవర్ సమీపంలో ఆర్తి కౌర్ దారుణ హత్యకు గురై విగతజీవిగా కనిపించింది. నూరేళ్ల జీవితాన్ని ప్రారంభించాల్సిన వయసులో యువతి దారుణ హత్యకు గురికావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు:ఘటనపై సమాచారం అందుకున్న ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, సదాశివనగర్ సీఐ వీరయ్య, సీఐ సంతోష్ కుమార్, ఎస్సై మహేందర్ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్ష (పోస్టుమార్టం) నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ వేగవంతం చేసినట్లు ఎస్సై మహేందర్

ఇప్పల నర్సింగాపూర్ వరిలో పొలంబడి కార్యక్రమం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7







హుజురాబాద్,నిజకవర్గంలోని ఇప్పల్ నర్సింగాపూర్ గ్రామంలోని రైతు గూడూరి స్వామి రెడ్డి(లోకసత్తా) వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ మరియు ఆత్మ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ.సునీత,మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం ఎదుర్కొంటున్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు పండించాలని అదేవిధంగా నేలల సంరక్షణ కొరకు వరి కొయ్యకాలు కాల్చకుండా పొలంలోనే కలియదున్ని పంటకు ఉపయోగపడే సూక్ష్మజీవులు మరియు సేంద్రియ కర్బనాన్ని నేలకు అందే విధంగా నేలను సంరక్షించాలని తెలుపుతూ ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను పండించాలని సూచించారు. కె.వి.కె శాస్త్రవేత్తవిజయ్,మాట్లాడుతూ కేవలం వరి పంటపై ఆధారపడుతున్న రైతులు ఇతర పంటలైన నూనె గింజలు,పప్పు ధాన్యాలు,కూరగాయలు మరియు ఆయిల్ ఫామ్ పంటలు పండించి ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చు అని తెలుపుతూ పంటలు పండించే విషయంలో ఎక్కువ పెట్టుబడి పెట్టకుండా ఖర్చు తగ్గించుకుని ఎక్కువ దిగుబడి పొందే మార్గాలను శాస్త్రవేత్తలు సూచించిన విధంగా ఎంచుకోవాలని తెలిపారు. హుజురాబాద్ ఏవో భూమి రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట పండిస్తున్న రైతులు అంతర పంటగా సరివి, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పంటలు కూడా పండించి ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. జమ్మికుంట ఏవో ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ భూసార పరీక్షల యొక్క ప్రాధాన్యాన్ని తెలుపుతూ వాటి ఫలితాల ఆధారంగా ఎరువులను వాడే విధానాన్ని రైతులకు తెలియజేయడంజరిగింది. అంతేకాకుండా గూడూరి స్వామిరెడ్డి(లోకసత్త)ని ఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో ఏఈఓ నిఖిల్ కుమార్,ఆత్మ ఎటిఎం స్రవంతి మరియు రైతులు గూడూరి రాంరెడ్డి మాజీ ఎంపీటీసీ, గూడూరి మల్లారెడ్డి, మార్కా మొగిలి, పల్లె వీరయ్య మాజీ సర్పంచ్, గూడూరి చైతన్య రెడ్డి, కాటి పెల్లి సంజీవరెడ్డి, దండ మల్లారెడ్డి, మెరుగు కనకయ్య, మార్క సమ్మయ్య, మునిరాజశీ, దండ సదాశివరెడ్డి, తోర్రి అయిలోన్ మల్లు, రాజయ్య, పుట్ట పాకా రమేష్, పుట్టపాక సదానందం, మార్క లక్ష్మణ్, యల్ల రాజిరెడ్డి,చింతి రెడ్డి సమ్మిరెడ్డి, అకినపెల్లి రమేష్, సమ్మయ్య, కంప కొమురయ్య, కంప సమ్మయ్య, మొదలగువారు పాల్గొన్నారు.

బొడ్డుచింతలపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి కె. కల్పన

ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితోనే జాతీయ గుర్తింపు సాధ్యం: సర్పంచ్ వనిత



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ జిల్లా పంచాయతీ అధికారి కె. కల్పన సూచించారు. శనివారం గీసుగొండ మండలంలోని బొడ్డుచింతలపల్లి గ్రామంలో ఆమె పర్యటించి గ్రామ పంచాయతీ రికార్డులు, పల్లె ప్రకృతి వనం, పారిశుధ్య నిర్వహణతో పాటు పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ చర్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నూరు శాతం ఇంటి పన్నుల వసూలు సాధించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతిరోజూ పారిశుధ్య పనులు చేపట్టాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి కంపోస్ట్ ఎరువుల తయారీని ప్రోత్సహించాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నివారించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జలసిరి కార్యక్రమం కింద నీటి సంరక్షణ పనులు చేపట్టి గ్రామంలోని నీటి వనరులను కాపాడుకోవాలని సూచించారు. వీధిదీపాలకు స్విచ్‌లు ఏర్పాటు చేసి అవసరమైనప్పుడు మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవడం ద్వారా విద్యుత్ ఆదా చేయాలన్నారు.

జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన బొడ్డు చింతలపల్లి

గ్రామ సర్పంచ్ పోగుల వనిత యుగేందర్ గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను జిల్లా పంచాయతీ అధికారికి వివరించారు. కేంద్ర ప్రభుత్వం,సర్పంచ్ సంవాద్,క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ పంచాయత్ పోటీల్లో బొడ్డుచింతలపల్లి గ్రామం జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించిందని తెలిపారు. గ్రామస్థులు,ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది,అధికారుల సమిష్టి కృషి వల్లే ఈ జాతీయ స్థాయి గుర్తింపు సాధ్యమైందని సర్పంచ్ వనిత పేర్కొన్నారు. గ్రామంలోని నర్సరీలో పెంచిన పూలు,పండ్లు, ఔషధ మొక్కలను ఉచితంగా గ్రామస్థులకు పంపిణీ చేసి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తున్నామని వివరించారు. సెగ్రిగేషన్ షెడ్ ద్వారా తయారు చేస్తున్న వర్మీ కంపోస్ట్ ఎరువును రైతులకు తక్కువ ధరకు అందిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు జూట్,క్లాత్ బ్యాగులను పంపిణీ చేసి ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహిస్తూ దోమల నివారణకు ఫాగింగ్,పారిశుధ్య పనులు చేపడుతున్నామని,డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు.

ఏలుకుర్తి గ్రామ పంచాయతీలోనూ తనిఖీలు

అనంతరం జిల్లా పంచాయతీ అధికారి కె. కల్పన ఏలుకుర్తి గ్రామ పంచాయతీని సందర్శించి పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో జలసిరి పనులను చేపట్టాలని, వివో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌కు సూచించారు. గ్రామాభివృద్ధి పనుల్లో వేగం పెంచి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ పర్యటనలో ఏలుకుర్తి గ్రామంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీధర్ గౌడ్, సర్పంచ్ దివ్యభారతి, పంచాయతీ కార్యదర్శి దేవేందర్,వార్డు సభ్యులు సిరిసే రాజేశ్వర్ రావు, రజనీకాంత్ పాల్గొన్నారు. బొడ్డు చింతలపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ నేరెళ్ల శైలజ,వార్డు సభ్యులు జిన్నారపు రాజేష్, ఐలయ్య,సునీత, వీరన్న, రమ్య, కృష్ణఫీల్డ్ అసిస్టెంట్ లత, గ్రామస్థులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ ప్రీమియర్ లీగ్ ఛాంపియన్‌షిప్ - హయత్ నగర్ వనస్థలిపురం జోన్ ??



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జే నరేందర్
మీడియా టూడే న్యూస్07-11-2026

వనస్థలిపురం జోన్ ఛాంపియన్‌గా నిలిచిన హయత్ నగర్ బ్రాంచ్ -- ఘన విజయం! నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన నారాయణ ప్రీమియర్ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీలలో హయత్ నగర్ బ్రాంచ్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి వనస్థలిపురం జోన్ ఛాంపియన్‌గా నిలవడం ఎంతో గర్వకారణం మరియు సంతోషకరం. కేవలం అకాడమిక్స్‌లోనే కాకుండా, క్రీడారంగంలో కూడా తమ అసాధారణ ప్రతిభను చాటుకుంటూ, చదువుతో పాటు ఆటల్లోనూ తాము ఎవరికి తీసిపోమని నిరూపించిన మన నారాయణ విద్యార్థులు నిజమైన విజేతలుగా నిలిచారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా కబడ్డీ, క్రికెట్, త్రోబాల్, డాడ్జ్‌బాల్, రన్నింగ్, చెస్ తదితర వివిధ క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించబడ్డాయి. ప్రతి క్రీడలోనూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో, క్రమశిక్షణతో, పట్టుదలతో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజయం సాధించాలనే సంకల్పం, జట్టు స్ఫూర్తి, సమయస్ఫూర్తి, కఠోర సాధన, క్రీడా నైపుణ్యం విద్యార్థులను విజయపథంలో నడిపించాయి. వ్యక్తిగత ప్రతిభతో పాటు జట్టుగా సమన్వయంతో ఆడటం ద్వారా హయత్ నగర్ బ్రాంచ్ విద్యార్థులు తమ సత్తాను నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని +వీ గోపాల్ రెడ్డి వనస్థలిపురం~ూ+వీ శ్రీ రవీంద్రబాబు గారు నిర్వహించి, వనస్థలిపురం జోన్ ఛాంపియన్‌గా నిలిచిన హయత్ నగర్ బ్రాంచ్‌కు ఛాంపియన్‌షిప్ ట్రోఫీని తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అద్భుతమైన ప్రతిభను అభినందిస్తూ, విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన అందించిన ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ ఘన విజయం విద్యార్థుల నిరంతర కృషికి, క్రీడా శిక్షకుల మార్గదర్శకత్వానికి, ఉపాధ్యాయుల ప్రోత్సాహానికి మరియు పాఠశాల యాజమాన్యం అందించిన సహకారానికి నిదర్శనం. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీతత్వం పెంపొందుతాయని ఈ విజయం మరోసారి నిరూపించింది. వనస్థలిపురం జోన్ ఛాంపియన్‌గా నిలిచిన హయత్ నగర్ బ్రాంచ్ విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు! ఈ విజయపరంపర ఇలాగే కొనసాగుతూ రాబోయే పోటీల్లో మరిన్ని విజయాలు సాధించి నారాయణ విద్యాసంస్థలకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం. విజయం మనదే... ఛాంపియన్‌షిప్ మనదే... హయత్ నగర్ బ్రాంచ్ సత్తా చాటింది! ??కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య రెడ్డి, మానస , హై స్కూల్ ఆర్ ఎం డి శివరంజని గారు, ఛీూ ఇంచార్జి రోహిణి ,ఈ ఛాన్స్ ఆర్ అండ్ డి మహేశ్వరి గారు, ఈ కిడ్స్ ఆర్ అండ్ డి మీనా గారు, స్పోర్ట్స్ ఆర్ పి సురేష్ గారు , సాఫ్ట్ స్కిల్స్ జాజి రెడ్డి ,మరియు హై స్కూల్ కోఆర్డినేటర్ సృజన్ , ఈ ఛాన్స్ కోఆర్డినేటర్ దివ్య గారు, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ ప్రియాంక గారు పాల్గొన్నారు. వీరితో పాటు ఏడి మంజుల, ఈ ఛాన్స్ విపి కవిత, ఈ కిడ్స్ వీ పి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

విస్డం హైస్కూల్ లో జ్ఞాపకశక్తి పెంపుపై అవగాహన కార్యక్రమం





రాయికల్: మీడియా టుడే:నవంబర్ 7:

విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా సామర్థ్యం మరియు అభ్యసన నైపుణ్యాలను పెంపొందించేందుకు విస్డం హైస్కూల్ ఆధ్వర్యంలో జ్ఞాపకశక్తిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రచయిత సైకాలజిస్ట్ మెమొరీ సీనియర్ కోచ్ డాక్టర్ వేణు కుమార్ విద్యార్థులకు జ్ఞాపకశక్తి ప్రాముఖ్యత, చదివిన విషయాలను ఎక్కువ కాలం గుర్తుంచుకునే పద్ధతులు, ఏకాగ్రతను పెంచుకునే మార్గాలు, సమయపాలన, క్రమబద్ధమైన అధ్యయనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, సృజనాత్మకంగా ఆలోచిస్తూ, తమలోని ప్రతిభను వెలికితీసుకోవాలని సూచించారు., వివిధ రకాల ఆక్టివిటీ లు , మెదడుకు పదును పెట్టే చిన్న చిన్న అభ్యాసాలు, ప్రశ్నోత్తరాల ద్వారా విద్యార్థుల్లో ఆసక్తిని పెంచారు. అనంతరం తాను రాసిన మెమొరీగైడ్, 24 గంటల్లో ఇంగ్లీష్ పుస్తకాలను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎ.ఎమ్ రాజురెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే తమ పాఠశాల ప్రధాన లక్ష్యమని, విద్యతో పాటు మానసిక వికాసం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ఆరేటి వెంకటేశ్వర్లు, అశోక్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

దీపావళి కానుకగా విలేకరులకు గారెల పంపిణీ

చిన్నంబావి మండల విలేకరులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు




చిన్నంబావి మీడియా టుడే :నవంబర్ 7

చిన్నంబావి: దీపావళి పండుగను పురస్కరించుకుని చిన్నంబావిమండలానికి చెందిన విలేకరులకు బీజేపీ నాయకులు గారెలను పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వేళ ఆప్యాయతను పంచుకుంటూ విలేకరులతో కొద్దిసేపుఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ బీజేపీ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్ రావు, చిన్నంబావి బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారెడ్డి, శ్రీధర్ రెడ్డి, సంపత్ కుమార్, గోపాల్ తదితరులు మండలవిలేకరులకు దీపావళి కానుకగా గారెలనుఅందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతిఒక్కరిజీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలనిఆకాంక్షించారు. సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోకితీసుకువస్తూ పజలకు,ప్రభుత్వానికిమధ్యవారధిగాపనిచేస్తున్న విలేకరులసేవలను భినందించారు. పండుగ సందర్భంగా తమనుగుర్తించిన ~ానుకలుఅందజేసినబీజేపీనాయకులకుమండలవిలేకరులు కృతజ్ఞతలు తెలిపారు.

10న నారాయణగూడలో సదర్ సంబరాలు

వి. హనుమంతరావుకు ఆహ్వాన పత్రిక అందజేత

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7



నారాయణగూడ,10వ తేదీన నారాయణగూడ దీపక్ టాకీస్ సమీపంలో నిర్వహించనున్న సదర్ సయ్యాట (సదర్ సంబరాలు) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని బిసి సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు, సీనియర్ నాయకులు శ్రీ వి. హనుమంతరావు గారిని నిర్వాహకులు కోరారు. కాంగ్రెస్ బర్కత్‌పురా డివిజన్ ప్రెసిడెంట్ కైరంకొండ శ్రీనివాస్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు అస్లేష్, కిషోర్ యాదవ్ లతో కూడిన ప్రతినిధి బృందం వి. హనుమంతరావు, లక్ష్మణ్ యాదవ్‌లను కలిసి సదర్ కార్యక్రమ ఆహ్వాన పత్రికను గౌరవపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సదర్ సయ్యాట వేడుకలను ఈ నెల 10న నారాయణగూడలోని దీపక్ టాకీస్ ప్రాంగణంలో ఎంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలకు ప్రజలు, యాదవ సోదరులు మరియు అభిమానులు విశేష సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రైతులకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి

నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకూడదు : ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

ఐనవోలు, నవంబర్ 7.మీడియా టుడే



ఐనవోలు మండలం గరిమలపల్లి గ్రామంలో ధర్మసాగర్ దేవాదుల డి-9 కెనాల్ ద్వారా వస్తున్న నీటి సరఫరా పరిస్థితిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రైతులతో సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కెనాల్ ద్వారా గ్రామానికి చేరుతున్న నీటి ప్రవాహం నీటి సరఫరా పరిస్థితి రైతులకు సాగునీరు అందుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న రైతులకు సాగునీరు ఎంతో కీలకమని సరైన సమయంలో నీరు అందితేనే పంటలు సమృద్ధిగా పండించి రైతులు ఆర్థికంగా లబ్ధి పొందుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కెనాల్ ద్వారా వచ్చే నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా నీటి సరఫరాను పర్యవేక్షించాలని, చివరి ఆయకట్టు వరకు రైతులకు నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నీటి పంపిణీలో ఎలాంటి అంతరాయం కలగకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, రైతుల నుంచి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కక్కిరాలపల్లి సర్పంచ్ వాణి ఉదతగూడెం సర్పంచ్ దేవిక రెడ్డి రాంనగర్ సర్పంచ్ ఆకులపల్లి స్వాతి లింగమరిగుడం సర్పంచ్ యాకయ్య నందనం సర్పంచ్ జట్టబోయిన రాజు గరిమలపల్లి సర్పంచ్ అశోక్ జెబిఎం చైర్మెన్ జన్నపురెడ్డి రుగ్వేద్ డిసిసి వైస్ ప్రెసిడెంట్ బుచ్చిరెడ్డి సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి రమేష్,డిసిసి సెక్రెటరీ రాయారపు సాంబయ్య ఎలీషా మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత దీపావళి... ఆరోగ్యకర సమాజానికి తొలి అడుగు!

బాణసంచా ప్రయోగాలు, శబ్ద కాలుష్యంపై ఆరోగ్య నిపుణుల హెచ్చరిక

చిన్నారుల భద్రత, ఆహార నియమాలపై ప్రత్యేక మార్గదర్శకాలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 7



హైదరాబాద్,వెలుగుల పండుగ దీపావళిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే క్రమంలో పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత ఆరోగ్యం మరియు పిల్లల భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆరోగ్య నిపుణులు, పర్యావరణ వేత్తలు పిలుపునిచ్చారు. దీపావళి పండుగ సందర్భంగా ముషీరాబాద్ లోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ... బాణసంచా వల్ల కలిగే తీవ్ర వాయు, శబ్ద కాలుష్యాలు ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న నేపథ్యంలో, సురక్షితమైన మరియు హరిత పద్ధతుల్లో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. 1. విషవాయువుల ముప్పు -- శ్వాసకోశ వ్యవస్థపై దెబ్బవిచ్చలవిడిగా బాణసంచా కాల్చడం వల్ల గాలిలో సూక్ష్మ ధూళికణాలు (ఞీబిట2.5ఈ, ఞీబిట10ఈ), సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు వంటి హానికర రసాయనాల తీవ్రత గణనీయంగా పెరుగుతుంది. ప్రభావిత వర్గాలు: ఆస్తమా, శ్వాసకోశ సమస్యలు (జ్యూాణ), గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు, చిన్నపిల్లలు, గర్భిణులు మరియు వృద్ధులు కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఎక్కువ. లక్షణాలు: గొంతులో మంట, విడవకుండా దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కళ్లలో మంట మరియు చర్మ అలర్జీలు తలెత్తుతాయి. ముందస్తు వ్యాధులు ఉన్నవారిలో ఈ సమస్యలు మరీ తీవ్రమయ్యే అవకాశం ఉంది. 2. చిన్నారుల భద్రత -- తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిపండుగ వేళ జరిగే ప్రమాదాల్లో అధికశాతం కాలిన గాయాలు, కంటి గాయాలు పిల్లలకే అవుతున్నాయి. తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు పాటించాలి. పర్యవేక్షణ: పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా బాణసంచా కాల్చనివ్వకూడదు. సురక్షిత ప్రాంతాలు: నివాస గృహాల లోపల, కిక్కిరిసిన వీధులలో రాకెట్లు, చిచ్చుబుడ్లు కాల్చడం నిషేధించాలి. అత్యవసర వసతులు: బాణసంచా కాల్చే ప్రదేశంలో నీటితో నింపిన బకెట్, ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచుకోవాలి. ప్రథమ చికిత్స సూచన:గాయాలు అయిన వెంటనే సదరు ప్రాంతాన్ని చల్లని ప్రవహించే నీటి కింద సుమారు 20 నిమిషాల పాటు ఉంచాలి. కాలిన గాయాలపై నూనెలు, టూత్‌పేస్ట్, పసుపు వంటి గృహ చిట్కాలు రుద్దకూడదు. తీవ్ర గాయాలు లేదా కంటి సంబంధిత సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలి. 3. శబ్ద కాలుష్యం -- నిశ్శబ్దంగా ముట్టడించే ప్రమాదంఅధిక శబ్దంతో పేలే బాణసంచా మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వినికిడి లోపం, తీవ్రమైన మానసిక ఒత్తిడి, నిద్రాభంగం మరియు గుండె వేగం పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. గృహసంబంధిత పెంపుడు జంతువులు, పక్షులు శబ్ద హోరుకు తీవ్ర భయాందోళనకు గురవుతాయి. ఆసుపత్రులు, పాఠశాలలు, వృద్ధాశ్రమాలు మరియు జనసమ్మర్ధ నివాస ప్రాంతాల సమీపంలో శబ్ద కాలుష్యాన్ని నివారించాలి. 4. పండుగ వెలుగుల్లో ఆహార నియమాలు మరవద్దుమధుమేహం (షుగర్), అధిక రక్తపోటు (బీపీ), ఊబకాయం ఉన్నవారు పండుగ పిండివంటలు, స్వీట్ల విషయంలో స్వయం నియంత్రణ పాటించాలి. అధిక చక్కెర, నూనె, ఉప్పు ఉన్న పదార్థాలను పరిమితంగా తీసుకోవాలి. తగినంత నీరు తాగుతూ సమతుల్య ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలి. పండుగ ఉత్సాహంలో క్రమం తప్పకుండా వాడే మందులను నిలిపివేయడం లేదా డోసేజ్ మార్చడం వంటివి చేయకూడదు. పర్యావరణ హిత దీపావళికి శ్రీకారం చుడదాం! మట్టి ప్రమిదల్లో ప్రమిదా దీపాలు వెలిగించడం, ఇళ్లను సహజమైన పూలతో అలంకరించుకోవడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడమే దీపావళికి నిజమైన అర్థం. బాణసంచా వ్యర్థాలను పర్యావరణానికి హాని కలగకుండా బాధ్యతాయుతంగా తొలగించాలి. ఒక్క క్షణం ఆనందం కోసం ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని ప్రమాదంలోకి నెట్టకుండా... ఈ దీపావళికి కాలుష్యరహిత పండుగను జరుపుకుందామని ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని నిపుణులు కోరుతున్నారు.

మేకల రవి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి

సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు రాజనాల శ్రీహరి విజ్ఞప్తి.


వరంగల్ నవంబర్ 7, మీడియా టుడే



సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల రవి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజనాల శ్రీహరి మాట్లాడుతూ.. శివనగర్‌కు చెందిన మేకల రవి విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎదిగారని తెలిపారు. ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని, మైక్రోఫైనాన్స్ సంస్థల వేధింపులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి బాధితులకు అండగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి పలుమార్లు జైలుకు సైతం వెళ్లారని గుర్తుచేశారు. మేకల రవి తల్లిదండ్రులు గతంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌గా పనిచేయడంతో పాటు ప్రతి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారని తెలిపారు. సీపీఐ పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్‌తో ఎన్నికల పొత్తులో భాగంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం మేకల రవి కూడా కీలకంగా పనిచేశారని పేర్కొన్నారు. అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న మేకల రవి కుటుంబం ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో ఉందని, ఆయనకు భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మేకల రవి కుటుంబానికి అండగా నిలవాలని రాజనాల శ్రీహరి విజ్ఞప్తి చేశారు.

బోయలగుడెం శివారులో గంజాయి మొక్కల గుర్తింపు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 07)



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బోయలగుడెం గ్రామ శివారులో గంజాయి సాగు కలకలం రేపింది. పొలంలో అక్రమంగా గంజాయి పెంచుతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా బోయలగుడెం శివారులోని రైతు గోవిందు (లింగపురం గ్రామం) పొలంలో సాగు చేస్తున్న నాలుగు గంజాయి మొక్కలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని అక్రమంగా సాగు చేస్తున్న సదరు రైతుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయమై గట్టు సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ... గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నామని, నిందితుడైన రైతును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. మండలంలో ఎవరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పశువుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 7:

దూడల్లో నట్టల సమస్యను నివారించి, పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. రాయికల్ మండలం రామారావు పల్లెలో శనివారం నల్ల జాతి దూడలకు, తెల్లజాతి దూడలకు నటల నిర్మూలన మందు తాగించారు. ఈ సందర్భంగా పశువుల పెంపకందారులకు నట్టల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటె రాజేందర్, సింగిల్ విండో చైర్మన్ మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గంగారెడ్డి, రైతులు అంజయ్య, మల్లేష్, సిబ్బంది మహమ్మద్ అజీమ్, శోభా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మధుమేహం...బీపీ పరీక్షలు



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 7:

రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 76మందికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వాసం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, షుగర్ మరియు బీపీ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, మ్యకల రమేష్, మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొయ్యడి మహిపాల్, సామల్ల సత్యనారాయణ, సంకోజి అశోక్, కుర్మ సుదర్శన్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, ఆర్ఎంపి కట్కం శ్రీనివాస్, వాసం గోవర్ధన్, కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, తురగ శ్రీధర్ రెడ్డి, గాజంగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు మామిడి తోటల పరిశీలన



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 7:

రాయికల్ మండలం ఆలూరు గ్రామంలోని పసుపు మామిడి తోటలను శనివారం పోలాస శాస్త్రవేత్తలు పరిశీలించారు. పసుపులో మార్రాకు తెగులు నివారణకు ప్రొపికోనాజోలు 1మిలి / లి...జింక్ లోపం నివారణకు జింక్ సల్ఫేట్ 2గ్రా /లి....దుంపకుళ్ళుకు నివారణకు మెటలాక్సిల్ 1.5గ్రా/లి...మామిడి పూత సమయం లో జాగ్రత్తలు, మామిడిలో మచ్చ తెగుళ్లకి కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా/లి పిచికారీ చేయాలని యాజమాన్య సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, రవి, రామకృష్ణ, సర్పంచ్ నల్లాల స్వామి, పిఎసిఎస్ చైర్మన్ రాజారెడ్డి, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, రాజు, శేఖర్, రాజకుమార్, లక్ష్మినారాయణ, సుధాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు దీపావళి వేడుకలు



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 7:

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి, విశ్వశాంతి పాఠశాలల్లో శనివారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దీపావళి పండుగ విశిష్టతను తెలియజేస్తూ ప్రసంగాలు చేశారు. విద్యార్థులు స్వస్తిక్, ఓం, దీపం ఆకారాల్లో కూర్చొని ఆకట్టుకున్నారు. దీపావళి పండుగ చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు, మచ్చ గంగాధర్, మచ్చ లలిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఖబరస్థాన్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలి

రాయికల్-మీడియా టుడే-నవంబర్ 7:

రాయికల్ పట్టణంలోని ముస్లిం మైనారిటీ ఖబరస్థాన్‌లో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు....ఖబరస్థాన్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్ అలీ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ను కోరారు. శనివారం కోఆప్షన్, కమిషనర్ ఖబరస్థాన్‌ను సందర్శించారు. అనంతరం సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎండి నయీమ్, మైనార్టీ నాయకులు తదితరులున్నారు.

దీపారాధననుంచిదీపావళివరకుభారతదేశంలోదీపాలపండుగలచరిత్ర



నేలకొండపల్లి నవంబర్ 7 మీడియా టుడే ప్రతినిధి

బుద్ధుడి కాలం నుంచి అశోకుడు, పాళీ త్రిపిటకాలు, మహాయాన, వజ్రయాన తంత్రాలు, పురాణాలు, దేవాలయ శాసనాల వరకు చారిత్రక ఆధారాలునేడు భారతదేశంలో దీపావళి పండుగను ప్రాంతాలను బట్టి వివిధ విధాలుగా జరుపుకుంటున్నారు. దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో నరకాసురుడి వధను ప్రధానంగా గుర్తుచేసుకుంటే, ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో రాముడు అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భాన్ని ప్రధానంగా చెబుతారు. బెంగాల్‌లో కాళీపూజకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. లక్ష్మీపూజ, బలిప్రతిపద, ధనత్రయోదశి వంటి ఆచారాలు కూడా ఈ పండుగలో భాగమయ్యాయి.అసలు ప్రశ్న ఏమిటంటే, భారతదేశంలో దీపాలు వెలిగించడం, బౌద్ధ స్థూపాలు, చైత్యాలు, పవిత్ర ప్రదేశాలను దీపాలతో అలంకరించడం, దీపాలను శుభప్రదమైన సమర్పణగా భావించడం, సామూహికంగా దీపాల పండుగలు నిర్వహించడం ఎప్పటి నుంచి కనిపిస్తున్నాయి?ఈ విషయాన్ని ప్రాచీన గ్రంథాలు, మహాయాన సాహిత్యం, వజ్రయాన తంత్రాలు, తరువాతి పురాణాలు, శాసనాల ఆధారంగా పరిశీలిద్దాం.బుద్ధుడి కాలానికి సంబంధించిన పాళీ సాహిత్య ఆధారాలుమజిఝిమ నికాయం, 53వ సుత్తం, శేఖ సుత్తంలో కపిలవస్తు శాక్యుల కొత్త సమావేశ మందిరం గురించి ఒక ఆసక్తికరమైన వివరణ ఉంది.బుద్ధుడు కపిలవస్తులో ఉన్నప్పుడు శాక్యులు ఒక కొత్త సమావేశ మందిరాన్ని నిర్మించారు. దానిని మొదట బుద్ధుడు ఉపయోగించాలని ఆహ్వానించారు. బుద్ధుడిని ఆహ్వానించే ముందు సమావేశ మందిరాన్ని అలంకరించి, ఆసనాలు ఏర్పాటు చేసి, నీటి పాత్రలను ఉంచి, ఒక నూనె దీపాన్ని వెలిగించారు. బుద్ధుడు భిక్షుసంఘంతో అక్కడికి వెళ్లి రాత్రి వరకు ధమ్మాన్ని బోధించాడు.ఈ కథనం బౌద్ధ సాహిత్యంలో దీపం వెలిగించే ఆచారం బుద్ధుడి కాలానికి ఆపాదించబడిన సందర్భంలో ఉన్నట్లు తెలియజేస్తుంది. విమానవత్తు -- పౌర్ణమి రోజున బుద్ధుడి చైత్యం చుట్టూ దీపాల వరుసలుఖుద్దక నికాయంలోని విమానవత్తులో గుత్తిల విమానం అనే కథనంలో 1128 నుంచి 1130 గాథల వరకు దీపాల సమర్పణకు సంబంధించిన విశేషమైన వివరణ ఉంది.వారాణసిలో పౌర్ణమి ఉత్సవం సందర్భంగా ఒక మహిళ సువాసనగల నూనెతో బుద్ధుడి చైత్యం చుట్టూ అనేక దీపాలను వరుసగా వెలిగించినట్లు తన పూర్వజన్మ పుణ్యకార్యాన్ని వివరిస్తుంది.ఇక్కడ పౌర్ణమి ఉత్సవం, నూనె దీపాలు, దీపాల వరుసలు, బౌద్ధ చైత్యం, పుణ్యసమర్పణ అనే ఐదు అంశాలు ఒకే కథనంలోకనిపిస్తున్నాయి.అశోకుడి కాలం రాజ్యవ్యాప్తంగా దీపాలంకరణతో బౌద్ధ ఉత్సవంసాధారణ శక పూర్వం మూడవ శతాబ్దానికి చెందిన అశోకుడి గురించి సాధారణ శకం ఐదవ శతాబ్దంలో రచించబడిన మహావంశం అనే పాళీ చారిత్రక గ్రంథం ఒక ముఖ్యమైన వృత్తాంతాన్ని అందిస్తుంది.మహావంశం ఐదవ అధ్యాయంలో అశోకుడి తమ్ముడు తిస్సుడు బౌద్ధ సంఘంలో ప్రవేశించి ఉన్నత దీక్ష పొందినట్లు వివరిస్తుంది. అశోకుడు వివిధ ప్రాంతాల్లో ఎనభై నాలుగు వేల విహారాలు నిర్మించాలని ఆదేశించినట్లు, అవి పూర్తయిన తరువాత రాజ్యవ్యాప్తంగా ఒక మహోత్సవం నిర్వహించాలని ప్రకటించినట్లు గ్రంథం చెబుతుంది.అన్ని ప్రాంతాల్లో ఏకకాలంలో ఉత్సవం నిర్వహించాలని, గ్రామాలు, వీధులు, విహారాలను అలంకరించాలని, బౌద్ధ సంఘానికి దానాలు చేయాలని, దీపాల వరుసలు, పూలమాలలు ఏర్పాటు చేయాలని, సంగీత వాయిద్యాలు వినిపించాలని, ప్రజలు ఉపోసథ నియమాలు పాటిస్తూ ధమ్మ బోధనలు వినాలని అశోకుడు ఆదేశించినట్లు మహావంశం వివరిస్తుంది.ఇది రాజు ఆదేశంతో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన, దీపాలంకరణతో కూడిన బౌద్ధ సామూహిక ఉత్సవానికి సంబంధించిన ముఖ్యమైన సాహిత్య ఆధారం.అశోకుడి ఐదేళ్ల ఉత్సవం గురించి ఉన్న వాదనఅశోకుడి ఐదేళ్ల సంప్రదాయానికి సంబంధించి వ్యావదానం, అశోకావదానం వంటి బౌద్ధ సాహిత్యంలో పంచవార్షిక మహోత్సవం అనే సంప్రదాయం కనిపిస్తుంది. ఇందులో బౌద్ధ సంఘానికి భారీ స్థాయిలో దానాలు సమర్పించడం, బోధివృక్షానికి గౌరవం చేయడం వంటి అంశాలు ఉన్నాయి.సాధారణ శకం ఏడవ శతాబ్దం హర్షవర్ధనుడి నాగానంద నాటకకనౌజ్ రాజు హర్షవర్ధనుడి కాలం సాధారణ శకం 606 నుంచి 648 వరకు.ఆయనకు ఆపాదించబడిన నాగానంద నాటకంలోని నాలుగవ అంకంలో దీపాలంకరణతో కూడిన మహోత్సవాన్ని సూచించే వర్ణన ఉంది.ఈ వర్ణనను పరిశీలించిన సంపాదకులు కార్తిక మాసంలో జరుపుకునే దీపావళి తరహా ఉత్సవంగా గుర్తించార మహాయాన, మంత్రయాన, వజ్రయాన సంప్రదాయాల్లో దీపారాధనమహాయాన బౌద్ధ సాహిత్యంలో దీపదానం, బుద్ధులకు దీపాలు సమర్పించడం, బోధిసత్వులకు దీపారాధన చేయడం వంటి ఆచారాలు అభివృద్ధి చెందాయి.మంజుశ్రీ మూలకల్పం అనే మహాయాన, మంత్రయాన సంప్రదాయ గ్రంథం ప్రస్తుత రూపంలో సాధారణ శకం ఎనిమిదవ శతాబ్దంలో అభివృద్ధి చెందుతూ తరువాతి కాలాల్లో కూడా విస్తరించింది.

ఈ గ్రంథంలోని రెండవ భాగంలో పూలు. ధూపం, సువాసనలు, దీపాలు, ఆహార పదార్థాలను సమర్పించే మండల కర్మల వివరణ ఉంది. వెన్నతో చేసిన దీపాలను వెలిగించి బుద్ధులకు, బోధిసత్వులకు సమర్పించే ఆచారాలు కనిపిస్తాయి.ఇక్కడ దీపం ఒక పవిత్ర సమర్పణగా, తాంత్రిక కర్మలో భాగంగా ఉపయోగించబడింది.సాధారణ శకం 726 -- సుసిద్ధికర సూత్రంలో దీపారాధనవజ్రయాన క్రియాతంత్ర సంప్రదాయానికి చెందిన సుసిద్ధికర సూత్రం ఈ పరిశోధనలో ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన గ్రంథం.ఈ గ్రంథాన్ని శుభకరసింహుడు సాధారణ శకం 726లో చైనీస్ భాషలోకి అనువదించాడు.దీనిలో పదకొండవ అధ్యాయం దీపాలను వెలిగించే విధానాలకు సంబంధించినది.బంగారం, వెండి, రాగి, ఇనుము, మట్టితో దీపపాత్రలు తయారుచేయడం, వత్తుల తయారీ, నూనెల ఎంపిక, దీపాల సమర్పణ, అద్దంకులను తొలగించే వెలుగుగా దీపాన్ని భావించడం వంటి విషయాలను వివరిస్తుంది.అంటే సాధారణ శకం ఎనిమిదవ శతాబ్దం నాటికి బౌద్ధ తాంత్రిక సంప్రదాయంలో దీపారాధనకు ప్రత్యేక నియమాలు గ్రంథరూపంలో ఉన్నాయని తెలుస్తోంది.సాధారణ శకం ఎనిమిదవ శతాబ్దం -- సర్వతథాగత తత్త్వసంగ్రహంయోగతంత్ర సంప్రదాయానికి చెందిన సర్వతథాగత తత్త్వసంగ్రహంలో వజ్రలోకా అనే దీప సమర్పణకు సంబంధించిన దేవత కనిపిస్తుంది.ఈమె బౌద్ధ తాంత్రిక మండలంలో వెలుగును సమర్పించే దేవతగా ప్రతిపాదించబడింది.దీని ద్వారా వజ్రయానంలో దీపం కేవలం ఒక వస్తువు మాత్రమే కాకుండా, ప్రత్యేక దేవతా సమర్పణకు సంబంధించిన చిహ్నంగా కూడా అభివృద్ధి చెందినట్లు తెలుస్తోంది.సాధారణ శకం తొమ్మిదవ నుంచి పదవ శతాబ్దాలు -- హేవజ్ర తంత్రంవజ్రయాన యోగినీ తంత్ర సంప్రదాయానికి చెందిన హేవజ్ర తంత్రంలో పంచోపచార సమర్పణలో దీపానికి ప్రత్యేక స్థానం ఉంది.పూలు, ధూపం, దీపం, గంధం, నైవేద్యం వంటి ఐదు సమర్పణలను మంత్రాలతో సమర్పించే విధానాన్ని వివరిస్తుంది.ఇందులో వజ్రదీపానికి సంబంధించిన మంత్రం కూడా కనిపిస్తుంది.దీపాన్ని వెలిగించడం, మండల ప్రతిష్ఠ, దేవతా ఆహ్వానం, పూజా కర్మల్లో భాగంగా ఉపయోగించడం వంటి ఆచారాలు ఈ గ్రంథంలో ఉన్నాయి.ఇవి వజ్రయాన బౌద్ధంలో దీపారాధన ఎంత వ్యవస్థీకృతంగా అభివృద్ధి చెందిందో తెలియజేస్తాయి.సాధారణ శకం పదకొండవ శతాబ్దం నుంచి టిబెటన్ వజ్రయాన సంప్రదాయంతరువాతి టిబెటన్ బౌద్ధ సంప్రదాయంలో వెన్న దీపాలను పెద్ద సంఖ్యలో వెలిగించి బుద్ధులకు, బోధిసత్వులకు సమర్పించే ఆచారాలు విస్తరించాయి.స్థూపాల వద్ద, బుద్ధ ప్రతిమల ముందు, విహారాల్లో అనేక దీపాలను వెలిగించడం, ప్రత్యేక దీప సమర్పణ కర్మలు నిర్వహించడం వంటి సంప్రదాయాలు కనిపిస్తాయి. దీపాన్ని జ్ఞానానికి చిహ్నంగా, అజ్ఞానాంధకారాన్ని తొలగించే వెలుగుగా భావించే తాత్విక వివరణ కూడా బౌద్ధ సంప్రదాయంలో ఉంది.తరువాతి భారతీయ సంస్కృత సాహిత్యంలో దీపమాలిక, దీపావళిఇప్పటివరకు మనం బౌద్ధ సాహిత్యంలో దీపాల సమర్పణ, పౌర్ణమి ఉత్సవాలు, స్థూపాల అలంకరణ, తాంత్రిక దీపారాధన వంటి అంశాలను పరిశీలించాం.తరువాతి భారతీయ సంస్కృత సాహిత్యంలో దీపమాలిక, దీపావళి అనే పదాలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి.తరువాతి శతాబ్దాల్లో పద్మ పురాణం, స్కంద పురాణం, భవిష్యోత్తర పురాణం వంటి గ్రంథాల్లో దీపాలు వెలిగించే ఆచారాలకు నిర్దిష్టమైన తిథులు, దేవతా సంబంధిత వివరణలు, పుణ్యఫలాలు జతచేయబడ్డాయి పద్మ పురాణంలోని 124వ అధ్యాయం, నాలుగవ శ్లోకం కార్తిక త్రయోదశి సందర్భంగా దీపాల ఆచారాన్ని వివరిస్తుంది.స్కంద పురాణంలో యముడి కోసం దీపాలు వెలిగించే ఆచారం కనిపిస్తుంది. భవిష్యోత్తర పురాణంలో కృష్ణపక్ష చతుర్దశి, అమావాస్య సందర్భంగా నూనె స్నానం, యమపూజ, లక్ష్మీ సంబంధిత ఆచారాలు, ఇళ్లలో దీపాల వరుసలు వెలిగించడం వంటి వివరణలు ఉన్నాయి.ఈ పురాణాలన్నింటిలో ఒకే కథనం లేదా ఒకే తేదీ కనిపించదు. ప్రాంతీయ కాలగణన, సంప్రదాయాలు, పండుగల కథనాలను బట్టి తేడాలు ఉన్నాయి.సాధారణ శకం 1030 -- అల్‌బీరూనీ భారతదేశంలో దీపావళి పదకొండవ శతాబ్దానికి చెందిన పర్షియన్ పండితుడు అల్‌బీరూనీ తన భారతదేశంపై రచనలో దీపావళిని దిబాలి అనే పేరుతో వివరించాడు.సాధారణ శకం 1030 నాటి ఆయన రచనలో కార్తిక అమావాస్య సందర్భంగా ప్రజలు స్నానాలు చేయడం, కొత్త దుస్తులు ధరించడం, బహుమతులు ఇచ్చుకోవడం, దేవాలయాలకు వెళ్లి దానాలు చేయడం, రాత్రివేళ అనేక దీపాలను వెలిగించడం వంటి వివరాలు కనిపిస్తాయి.ఇది దీపావళి అనే పేరుతో, రాత్రివేళ అనేక దీపాలు వెలిగించే పండుగగా పదకొండవ శతాబ్దంలో ఉన్నట్లు తెలియజేసే విదేశీ రచయిత వర్ణన.సాధారణ శకం పదకొండవ నుంచి పన్నెండవ శతాబ్దాలు -- శాసనాల్లో దీపావళి, దీపార్చనశాసన ఆధారాలు ఈ పరిశోధనలో అత్యంత ముఖ్యమైనవి.సాధారణ శకం 1119 నాటి పశ్చిమ చాళుక్యుల కాలానికి చెందిన కన్నడ శాసనాన్ని పి.కె. గోడ్ తన దీపావళి చరిత్ర పరిశోధనలో ప్రస్తావించారు. అందులో కార్తిక అమావాస్య సందర్భంగా దీపార్చన సేవకు దానం చేసినట్లు ఆయన గుర్తించారు.తరువాతి శాసనాల్లో దేవాలయాల్లో నిత్యదీపాలు వెలిగించడానికి నూనె, భూమి, ధనం దానం చేసిన వివరాలు కనిపిస్తాయి.అయితే నిత్యదీప సేవకు సంబంధించిన దానాన్ని, సంవత్సరానికి ఒకసారి జరిగే దీపావళి ఉత్సవానికి సంబంధించిన దానాన్ని ఒకటిగా పరిగణించకూడదు. శాసనంలోని పదప్రయోగం, తిథి, సందర్భం విడిగా పరిశీలించాలి.దేవాలయ వ్యవస్థలో దీపారాధన విస్తరణమధ్యయుగ భారతదేశంలో దేవాలయాల నిర్మాణం, వాటికి సంబంధించిన దానధర్మాలు, ఉత్సవ వ్యవస్థలు విస్తరించాయి.దీపస్తంభాలు, అఖండ దీపాలు, నందాదీపాలు, కార్తిక దీపాలు, దీపమాలికలు వంటి ఆచారాలు వివిధ ప్రాంతాల్లో కనిపిస్తాయి.దేవాలయాల్లో దీపాలు వెలిగించడానికి భూములు, నూనె, పశువులు, ధనం దానం చేసినట్లు అనేక శాసనాలు తెలియజేస్తున్నాయి.ఈ కాలంలో దీపారాధన ఒక సాధారణ పుణ్యకార్యం మాత్రమే కాకుండా, దేవాలయ నిర్వహణలో భాగమైన వ్యవస్థీకృత ఆచారంగా కూడా అభివృద్ధి చెందింది.నేటి దీపావళి కథనాలు ఎలా ఏర్పడ్డాయి?తరువాతి పురాణ సాహిత్యంలో దీపాల పండుగకు వివిధ దేవతలు, పురాణ సంఘటనలు అనుసంధానమయ్యాయి.భవిష్యోత్తర పురాణంలో నరకచతుర్దశి, కృష్ణుడికి సంబంధించిన నరకాసుర వధ కథనం ప్రాచుర్యంలోకి వచ్చింది. విష్ణు పురాణం, భాగవత పురాణంలో నరకాసురుడి కథ కనిపిస్తుంది.అయోధ్యకు రాముడు తిరిగి వచ్చిన సందర్భాన్ని దీపాలతో అనుసంధానించే సంప్రదాయం కూడా ఉత్తర భారతదేశంలో ప్రాచుర్యం పొందింది. లక్ష్మీపూజ, బలిప్రతిపద, యమదీపం వంటి ఇతర ఆచారాలు కూడా దీపావళి పండుగలో భాగమయ్యాయి.అందువల్ల నేటి దీపావళి ఒకే కథ ఆధారంగా ఏర్పడిన పండుగ కాదు. ప్రాంతీయ సంప్రదాయాలు, పురాణ కథనాలు, దేవతా ఆరాధనలు, సామాజిక ఆచారాలు కాలక్రమంలో కలిసిన పండుగగా కనిపిస్తుంది.చారిత్రక ముగింపుఈ పరిశోధనలో మనకు కనిపిస్తున్న ముఖ్యమైన విషయం ఏమిటంటే, భారతదేశంలో దీపాలు వెలిగించడం, వాటిని పవిత్ర సమర్పణగా భావించడం, స్థూపాలు, చైత్యాలు, బోధివృక్షాలు, విహారాలను దీపాలతో అలంకరించడం, పౌర్ణమి ఉత్సవాల్లో దీపాల వరుసలు వెలిగించడం వంటి సంప్రదాయాలకు ప్రాచీన బౌద్ధ సాహిత్యంలో ఆధారాలు ఉన్నాయి.అశోకుడి గురించి ఐదవ శతాబ్దంలో రచించబడిన మహావంశం రాజ్యవ్యాప్తంగా దీపాలంకరణతో నిర్వహించిన బౌద్ధ ఉత్సవాన్ని వివరిస్తుంది.ఆ తరువాత మహాయాన, మంత్రయాన, వజ్రయాన తంత్ర సాహిత్యంలో దీపదానం, దీపారాధన, దీప సమర్పణకు ప్రత్యేకమైన నియమాలు కనిపిస్తాయి.తరువాతి పురాణాల్లో ఈ ఆచారాలకు యముడు, లక్ష్మీదేవి, కృష్ణుడు, నరకాసురుడు, బలి వంటి పురాణ పాత్రలతో సంబంధం కల్పించబడింది. మధ్యయుగ శాసనాల్లో దీపారాధన, దీపావళి ఉత్సవాలకు సంబంధించిన దానధర్మాలు కనిపిస్తాయి.అయితే బౌద్ధ దీపోత్సవాలే నేటి దీపావళిగా మారాయని నిరూపించే నిరంతర చారిత్రక ఆధారం ఇప్పటివరకు లభించలేదు. అదే విధంగా అన్ని దీపాల ఆచారాలకు ఒకే మతపరమైన మూలం ఉందని కూడా చెప్పలేం.చరిత్ర మనకు చెప్పేది ఏమిటంటే, దీపం వెలిగించే సంప్రదాయం భారతదేశంలో అనేక శతాబ్దాలుగా వివిధ మతాలు, ప్రాంతాలు, సామాజిక సంప్రదాయాల్లో కొనసాగింది. కాలక్రమంలో వాటికి వేర్వేరు పేర్లు, పండుగలు, పురాణ కథనాలు, ఆచారాలు జతచేయబడ్డాయి.దీపాల చరిత్రను తెలుసుకోవాలంటే నేటి పండుగ పేరును మాత్రమే కాకుండా, ప్రాచీన గ్రంథాల్లోని దీపదానం, దీపమాలిక, దీపోత్సవం, దీపారాధన వంటి పదాలను కూడా పరిశీలించాలి.చరిత్రను నిర్ణయించేది మన నమ్మకం కాదు. శాసనాలు, పురావస్తువులు, మూలగ్రంథాలు,వాటి కాలనిర్ణయాలు.ఆధారాలు మాట్లాడాలి. చరిత్ర వెలుగులోకి రావాలి.

సౌదీ నుంచి స్వగ్రామానికి చేరుకున్న గల్ఫ్ కార్మికుడు

-వలస కార్మికుడికి అండగా..సాటా రియాద్, సీఎం ప్రవాసీ ప్రజావాణి

జగిత్యాల-మీడియా టుడే-నవంబర్ 7:

నిజామాబాద్ జిల్లా నందిపేట మండల కేంద్రానికి చెందిన ఎలిగేటి రంజిత్ కుమార్ సౌదీ అరేబియా నుంచి సురక్షితంగా స్వగ్రామానికి చేరుకున్నారు. సీఎం ప్రవాసీ ప్రజావాణి, జీఏడీ ఎన్నార్టై విభాగం, సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా), రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం సమన్వయంతో ఆయన స్వదేశీ పునరాగమనం సాధ్యమైంది. రంజిత్ కుమార్ 2024 మార్చి 16న వర్క్ వీసాపై సౌదీ అరేబియాలోని రియాద్‌కు వెళ్లి ఒక కంపెనీలో క్లీనర్‌గా ఉద్యోగంలో చేరారు. రెండున్నర సంవత్సరాలకు పైగా పని చేసినప్పటికీ, ఉద్యోగ ఒప్పందం ప్రకారం తనకు రావాల్సిన వేతనంతో కూడిన సెలవులను కంపెనీ మంజూరు చేయలేదు. అంతేకాకుండా వీసా, ఇఖామా (నివాస గుర్తింపు కార్డు) రెన్యువల్ చేయకుండా ఇబ్బందులకు గురిచేయడంతో ఆయన అక్కడే చిక్కుకుపోయారు. రియాద్ లో వున్నా సాటా రియాద్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ ను సంప్రదించారు. భారతదేశములోని తన సోదరునితో మాట్లాడి రంజిత్ కుమార్ ను స్వదేశానికి రప్పించేందుకు తెలంగాణా ప్రజావాణిని కోరాలని రియాద్ అధ్యక్షులు తెలియజేశారు. సహాయం చేయాలని కోరుతూ అతని తమ్ముడు రోహిత్ ఆగస్టు 11న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి సీఎం ప్రవాసీ ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన సీఎం ప్రవాసీ ప్రజావాణి బృందం, జీఏడీ ఎన్నార్టై విభాగం, సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) రియాద్ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ రియాద్‌లోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సమన్వయం చేస్తూ రంజిత్‌ను స్వదేశానికి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఫలితంగా సెప్టెంబర్ 20న రంజిత్ కుమార్ సురక్షితంగా మాతృభూమికి చేరుకున్నారు.



దీపావళికి దేశ ప్రజలకు రూ. 8000 అంటూ వస్తున్న

ఫేక్ మెసేజ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సబ్‌ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ . ఉపేంద్ర చారి

రాజన్న సిరిసిల్ల స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ,నవంబర్ 07 :

దీపావళి సందర్భంగా దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం రూ. 8,000 అందిస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరుతో సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం జరుగుతోందని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరించింది. సైబర్ నేరగాళ్లు ఇలాంటి మెసేజ్ లు పంపుతున్నారని, వాటిని ఓపెన్ చేయవద్దని, ఫార్వర్డ్ చేయవద్దని సూచించింది.ఈ నేపథ్యంలో ప్రజలు లింక్ లపై క్లిక్ చేసే ముందు సైబర్ భద్రతా నియమాన్ని పాటించాలని కోరుతున్నాము. ఎవరైనా డబ్బులు వస్తాయని చెప్పి ఓటిపి బ్యాంక్ వివరాలు, ఆధార్ వివరాలు అడిగితే చెప్పవద్దు అని . ఇల్లంతకుంట సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉపేంద్ర చారి అన్నారు దీపావళి పండుగను పురస్కరించుకుని సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ఇలాంటి ఫేక్ మెసేజ్ లు వస్తే వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉపేంద్ర చారి మండల ప్రజలకు సూచించారు

